సమావేశము - II
వాల్యూము - IV
నెం. 5

వెల : రూ. 14-00
26 నవంబర్, 2014
బుధవారము,
(శక సం. 1936,
అగ్రహాయణ - 5)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | ... | 1 |
| 2. | నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాత పూర్వక సమాధానములు | ... | 10 |
| 3. | సభా కార్యక్రమము<br>వాయిదా తీర్మానాల అనుమతి గురించి | ... | 14 |
| 4. | జీరో అవర్ | ... | 15 |
| 5. | సభా కార్యక్రమము | ... | 17 |
| 6. | అత్యవసర ప్రజా ప్రాముఖ్యం గల విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చుట( రూల్ 74)<br>వరంగల్లు జిల్లా, ధర్మసాగర్ మండలం, రాంపూరు గ్రామంలో<br>అసైన్డ్ భూముల దురాక్రమణ ను గూర్చి | ... | 18 |
| 7. | ప్రభుత్వ తీర్మానము | ... | 32 |
| 8. | ప్రభుత్వ తీర్మానము (సవరణలతో) | ... | 33 |
| 9. | 2014-2015 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)<br>గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై చర్చ | ... | 34 |
| 10. | ప్రకటన :<br>27.11.2014నాడు తీసుకోబోయే ప్రభుత్వ బిల్లుల గురించి | ... | 58 |


J.No.80

# తెలంగాణ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూధనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | డా.వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి టి. సుశీల |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి ఎ. చంద్రభాగ |
| | | శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## (రెండవ సమావేశము - పదహారవ రోజు)

## బుధవారం, నవంబరు 26, 2014

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

### నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

MR.SPEAKER: Please resume your seats. Question No. 123( 24 -C) Minister for Legislative Affairs Minister.

### సి.జి.ఎఫ్. సొమ్ము మంజూరు

ప్రశ్న నెం. 123(24 –సి)

శ్రీ గడ్డిగారి విఠల్‌రెడ్డి (ముథోల్) – గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ ) గత సమైఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సిజిఎఫ్ మొత్తాలను ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు మంజూరు చేయడానికి ప్రాధాన్యత ఇచ్చిన విషయం వాస్తవమేనా?

ఆ ) తెలంగాణ జిల్లాకు సంబంధించి 80శాతం సిజిఎఫ్ మొత్తం మంజూరు కోసం ప్రభుత్వం వద్ద 50 ఫైళ్లు పెండింగులో ఉన్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, ఎప్పటిలోగా ఈ ఫైళ్లను పరిష్కరించడమవుతుంది?

శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ టి. హరీశ్‌రావు ) :

**అ**) సమాచారం సిద్ధంగా లేదు

ఆ ) లేదండీ

ఇ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ గడ్డిగారి విఠల్‌రెడ్డి: అధ్యక్షా, తెలంగాణలోని గ్రామాలలో శిథిలావస్థలో ఉన్న దేవాలయాలను పునర్‌నిర్మాణం చేయడానికి గ్రామస్థులు ముందుకొస్తున్నారు. వీటికి సంబంధించి 20శాతం గ్రామస్థులు నిధులు సమకూర్చుకుంటే ప్రభుత్వం సిజిఎఫ్ కింద 80శాతం నిధులను సమకూస్తుంది. గతంలో అప్పటి ప్రభుత్వాలు ఉన్న నిధులలో 80% ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు తరలించేవారు. ఇప్పుడు మనకు ప్రత్యేక రాష్ట్రం వచ్చింది కాబట్టి తెలంగాణలోని ప్రతి గ్రామంలో దేవాలయాల పునర్‌నిర్మాణ కార్యక్రమాలు చేయబోతున్నారు కాబట్టి వాటికి 80శాతం నిధులు ప్రభుత్వం మంజూరు చేస్తే బాగుంటుంది. ప్రస్తుతం ఎండోమెంట్స్ ఆఫీసులో మన తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లా నుంచి అయిదు ఫైళ్లు, మిగిలిన జిల్లాలకు సంబంధించి యాభై ఫైళ్లు పెండింగు ఉన్నాయి, కాబట్టి వాటికి వెంటనే నిధులు మంజూరు చేయాలి. గౌరవ ముఖ్యమంత్రి గారు అన్ని శాఖలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాల గురించి నిధులు కేటాయించారు. దేవాదాయ శాఖకు కూడా నిధులు మంజూరు చేస్తే బాగుంటుందని మీద్వారా మనవి చేస్తున్నాను. తెలంగాణలోని దేవాలయాల నిధులకు సంబంధించి చాలా అన్యాయం జరిగింది కాబట్టి ఇప్పుడైనా కొత్తగా ఏర్పడిన తెలంగాణలోని ప్రతి గ్రామంలో ఉన్న దేవాలయాల పునర్‌నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తే బాగుంటుంది.

డా.కె. లక్ష్మణ్ (ముషీరాబాద్): అధ్యక్షా, సభ్యులు ప్రస్తావించినట్లుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గతంలో రూ.25 లక్షలకు పైగా ఆదాయం ఉన్న దేవాలయాల నుంచి 3శాతం కామన్ గుడ్ ఫండ్ కింద సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు 1996లో తీర్పు వస్తే 2003 నుంచి అర్చకసంక్షేమ నిధిలో సుమారు రూ.75 కోట్ల నిధులు మనకు రావాలి. తెలంగాణలో ఎక్కువగా ఆదాయం ఉండే దేవాలయాల పరిస్థితి గురించి మనకు బాగా తెలుసు. తెలంగాణలోని పది జిల్లాలలో 13,397 దేవాలయాలున్నాయి. ఒక్క నల్లగొండ జిల్లాలోనే 200 దేవాలయాలున్నాయి. రాష్ట్ర విభజన జరిగిన తరువాత దాదాపు 25 లక్షల రూపాయల ఆదాయం ఉన్న

దేవాలయాలు చాలా అరుదుగా ఉన్నాయి. అటువంటి పరిస్థితులలో దేవాలయాల ధార్మికపరిరక్షణ, పరిస్థితి మనకున్న నిధులు ఏ మాత్రం సరిపోవు. మంత్రిగారు చెప్పినట్లుగా తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి మనకు రావలసిన నిధులను రాబట్టే ప్రయత్నం చేయాలి. రెండవది కామన్ గుడ్‌ఫండ్ కోసం ప్రత్యేకంగా పభుత్వం కన్‌సాలిడేటెడ్ ఫండ్ నుంచి కేటాయింపులు జరగకపోతే తెలంగాణలో ఉన్న దేవాలయాలలో ధూపదీప నైవేధ్యాలు కూడా కొనసాగే పరిస్థితి లేదు. అర్చకుల సంక్షేమ నిధి కింద దాదాపు రూ.130 కోట్లు ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి అర్చకులకు వేతనాలు చెల్లించడం లేదు. ఒక్క నల్లగొండ జిల్లాలో ఉన్న అర్చకులకే సుమారు రూ.25 లక్షల వేతనాలు చెల్లించాల్సి ఉన్నది. అందువల్ల ప్రభుత్వం ఆలోచించి తెలంగాణలో ఉన్న దేవాలయాలను, అందులో పని చేస్తున్న అర్చకులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉన్నది కాబట్టి ఆ దిశలో ప్రభుత్వం చేపట్టిన చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా కామన్ గుడ్ ఫండ్ కోసం ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా కన్‌సాలిడేటెడ్ ఫండ్ క్రియేట్ చేసుకుంటే బాగుంటుంది. ఆ విషయంలో ప్రభుత్వం ముందుకొస్తే బాగుంటుందని సూచిస్తున్నాను.

10.15 ఉ. శ్రీమతి జి. సునీత (ఆలేరు): అధ్యక్షా, నమస్కారం. ముఖ్యమంత్రి కేసీఆర్ గారు యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రానికి రూ.100 కోట్లు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఆలయ అభివృద్ధికి కేసీఆర్ గారు పట్టుదలతో ఉన్నారు. తెలంగాణాలోనే పేరుగాంచిన పుణ్యక్షేత్రాన్ని దివ్య పుణ్యక్షేత్రంగా, గొప్ప క్షేత్రంగా మార్చాలని రూ.100 కోట్లు కేటాయించారు. వారికి సభాముఖంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. దేవాదాయశాఖకు గతంలో ఎన్నడూ రూపాయి కూడా కేటాయించ లేదు. గత అరవై ఏళ్ల చరిత్ర చూస్తే మీకు తెలుస్తుంది. మొట్టమొదటిసారిగా ప్రభుత్వం ఒక గొప్ప నిర్ణయం తీసుకొని యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రాన్ని బాగా అభివృద్ధి చేసి భక్తులకు అనుకూలమైన సౌకర్యాలు కల్పించడానికి చర్య తీసుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉంది. రూ. 241 కోట్లు ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించి టిటిడి నుండి రావలసి ఉందని హరీష్‌రావు గారు ఇప్పుడే చెప్పారు. మనం ఈ విషయమై తీర్మానం చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ నుండి రావలసిన రూ. 241 కోట్లను మనం తెప్పించుకొని మన ప్రాంతంలో ఉన్న దేవాలయాలను అభివృద్ధి చేసుకొనే విధంగా నేను ప్రతిపాదిస్తున్నాను. ఏకగ్రీవంగా తీర్మానాన్ని పాస్ చేస్తారని సభ్యులను కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు లక్ష్మణ్ గారు, గొంగిడి సునీత గారు చెప్పినట్లు ఈ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధి విషయంలో చిత్తశుద్ధితో ఉంది. యాదగిరి గుట్ట దేవాలయానికి రూ. 100 కోట్లు కేటాయించడంతోనే ప్రభుత్వ చిత్తశుద్ధి, సిన్సియారిటీ ఏ విధంగా ఉందనే విషయం అర్థం అవుతుంది. వాస్తవానికి డబ్బులు లేవని గత ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. ధూపదీప నైవేద్యాలను మా ప్రభుత్వం ఏమీ రద్దు చేయలేదు. ముఖ్యమంత్రి గారు గత అయిదు నెలల నుండి రావలసిన బకాయిలను చెల్లించాలని ఆదేశించారు. ఇంకా అవసరమైతే తప్పకుండా రెగ్యులర్ బడ్జెట్ నుండి నిధులు కేటాయిస్తామని, దేవాలయాల అభివృద్ధికి, పునరుద్ధరణకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియజేస్తున్నాను.

## తెలంగాణ అమర వీరుల కుటుంబాలకు ప్రయోజనాలు

ప్రశ్న నెం.26 (37)

Sri E. Dayakar Rao (Palakurthi), Sandra venkata veeraiah (Sathupalle), Challa Dharma Reddy (Parkal), D.S. Redya Naik (Dornakal) and Rasamai Balakishan (Manakondur) - Will the Deputy Chief Minister (Revenue) be pleased to state:

a) Whether there is any proposal to treat the Telangana Martyrs as Freedom Fighters;

b) If so, the details; and

c) The benefits to be provided to the families of Telangana Martyrs in the State?

Deputy Chief Minister (Minister for Revenue) (Md. Mahmood Ali): a) No sir

b) Does not arise

c) Yes sir.

శ్రీ ఇ. దయాకర్ రావు : స్పీకర్ సార్, అమరవీరుల బలిదానంతో మనం తెలంగాణా రాష్ట్రాన్ని సాధించుకున్నాం. రాష్ట్రాన్ని సాధించుకున్న తరువాత మీకు అధికారం వచ్చింది. తెలంగాణా ప్రజలు మీకు పట్టం కట్టారు. నేను మిమ్మల్ని ఒకటే కోరుతున్నాను.

(ఈ ప్రశ్నకు జవాబు చదవలేదని కాంగ్రెస్ సభ్యులు ఈ సందర్భంగా అభ్యంతరం వ్యక్తం చేశారు)

శ్రీ మహ్మద్ మహమూద్ అలీ : మీరు మాట్లాడిన తరువాత డీటెయిల్స్ చెబుతాను.

جناب محمد محمود علی (Janab Mohd.Mahmood Ali): اسپیکر صاحب! سب سے زیادہ ہم کو اس کا احساس ہے، کیونکہ ہم نے تلنگانہ کے لئے چودہ سال movement چلایا۔ شہداء تلنگانہ کے افراد خاندان کو سرکاری ملازمتیں دینے کا وعدہ کیا گیا، اور جو زراعت سے تعلق رکھتے ہیں، انہیں زراعت کرنے کے لئے زمین دی جائے گی صاحب، اور ان کے افراد خاندان کے لئے مفت علاج و معالجہ کا انتظام کیا جائے گا، اور ساتھ ہی ساتھ انہیں دس لاکھ روپے ex-gratia بھی دیا جائے گا۔ ہاؤزنگ کے سلسلہ میں اگر ان کو رہنے کے لئے مکان نہیں ہے تو مکان بھی فراہم کیا جائے گا۔

శ్రీ ఇ. దయాకర్ రావు : అధ్యక్షా, ఎంతో మంది త్యాగాలతో మనం తెలంగాణా రాష్ట్రాన్ని సాధించుకున్నామని మీరు పదే పదే చెప్పడం జరిగింది. అప్పుడు మీరు చాలా మందికి చాలా హామీలిచ్చారు. 1969 లో ఉద్యమం స్టార్ట్ అయ్యింది. అనేక మంది ఎదురు నిలబడి ప్రాణాలర్పించారు. పోలీసు కాల్పులకు చాలా మంది విద్యార్థులు బలయ్యారు. ఆరోజు చనిపోయిన కుటుంబాలకు మీరు ఏవిధమైన సహాయం చేయగలుగుతారనే విషయమై క్లారిటీ ఇవ్వాలి. ఉద్యమంలో గద్దర్ గారు, విమలక్క, కొండా లక్ష్మణ్ బాపూజీ, కృష్ణ మాదిగ వంటి వారు పాల్గొన్నారు. కళాకారులు, విద్యార్థులు, కోదండరామ్ గారు, కేసీఆర్ గారు అందరూ పాల్గొన్నారు. చంద్రబాబు నాయుడు, కాంగ్రెస్ పార్టీ నాయకురాలైన సోనియా గాంధీ గారి పాత్ర కూడా ఉంది. విద్యార్థులు తెలంగాణా కోసం ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి గారు కొద్ది మందే చనిపోయారని అంటే 1200 మంది చనిపోయారని మనం అసెంబ్లీలో చెప్పడం జరిగింది. మనం బుక్‌లెట్‌ని కూడా పంచాము. వారికి పది లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా అదే విధంగా తెలంగాణ కోసం వారు త్యాగం చేశారు కాబట్టి స్వాతంత్ర్య సమరయోధులకు ఏ విధంగా అయితే శాశ్వతంగా గుర్తింపు వచ్చే విధంగా ప్రయోజనాలు కల్పిస్తున్నామో ఆ విధంగా వీళ్లకు కూడా కల్పించాలని తెలియజేస్తున్నాను. అప్పటి నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరులకు, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు పెన్షన్స్ ఇస్తున్నారు. వారికి గుర్తింపును ఇస్తున్నాం. ఆగష్టు 15న, జనవరి 26న జిల్లాలలో, గ్రామాలలో వారికి సన్మానాలు చేస్తున్నాం. అమరవీరుల కుటుంబాలను ఆదుకునే ప్రయత్నం చెయ్యాలి. అమరవీరుల స్మృతిచిహ్నాలను పెద్దఎత్తున నిర్మిస్తామని ఆరోజు హామీ ఇచ్చారు. 1969లో చనిపోయిన వారిని, అమరవీరుల స్థూపం దగ్గరకు వెళ్లి అక్కడ వారిని గుర్తుచేసుకుంటున్నాము. 1200-1500 మంది చనిపోయారు. వారికి సహాయం చేయాలి. హుస్సేన్‌సాగర్ చుట్టూ వంద అంతస్తుల బిల్డింగ్స్ కడతామన్నారు. బుద్ధ విగ్రహం దగ్గర ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా స్థూపాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అక్కడ స్థూపాన్ని ఏర్పాటు చేయాలని మేము రిక్వెస్ట్ చేస్తున్నాము. ఆ సంఘటనలో కాళ్లు, చేతులు కోల్పోయిన వారున్నారు. వారు ఇప్పటికీ హాస్పిటల్స్ చుట్టూ తిరుగుతున్నారు. కొన్ని సంఘటనలను హరీష్‌రావు గారు చూసారు. వారు ఇప్పటికీ కోలుకోలేదు. ఆ సంఘటనలలో గాయపడి కోలుకోలేని గిరిజనులు 10 మంది ఉన్నారు. వారు ఆసుపత్రిలో ఉన్నప్పుడు మీరు వెళ్లారు, మేము వెళ్లాము, మీరు సహాయం చేశారు, మేము సహాయం చేసాము. మీరు ఎంత మందిని ఈ విధంగా గుర్తించారు? వారికి ఏవిధమైన సహాయం చేయబోతున్నారో తెలియజేయాలి. అదే విధంగా యాకూబ్‌రెడ్డి గారున్నారు. రాజకీయంగా మీరు ఏమైనా వారికి సహాయం చేయదలచుకున్నారా? వారికి ఎంఎల్‌సి, రాజ్యసభ సీటును ఇవ్వదలచుకున్నారా? మనమే పీఠం మీద కూర్చున్నాం. ఉద్యమాలకు వ్యతిరేకంగా పనిచేసిన వాళ్లు చాలా మంది ఇక్కడ కూర్చున్నారు. ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులకు రాజకీయంగా అవకాశం కల్పించలేదని ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. ఒక పేద కుటుంబంలో జన్మించిన శ్రీకాంతాచారి తల్లికి మీరు టికెట్ ఇచ్చారు, అది ఎక్కడ ఇచ్చారన్నది మేము చెప్పము. అది ఓడిపోయే సీటా గెలిచే సీటా అన్న జోలికి వెళ్లలేదు.

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, ఆ విధంగా చెప్పాలంటే నేను చాలా చెప్పవలసి వస్తుంది. సబ్జెక్ట్‌కి సంబంధించి ప్రశ్న అడిగితే మంత్రి గారు క్లారిఫికేషన్ ఇస్తారు. This is Question Hour. వారికి అంత ప్రేమ ఉంటే, షార్ట్ డిస్కషన్‌లో చర్చకు తీసుకరమ్మనండి, రెండు గంటలు మాట్లాడదాము. ఎవరి చరిత్ర ఏమిటో తెలుసు. ఈ సభ వారిని గౌరవించుకోవాలి. వారిని అడ్డం పెట్టుకొని మాట్లాడితే చరిత్ర మనల్ని క్షమించదు. వారిపై ప్రేమ, గౌరవం ఉంటే వారి కోసం ఏం చెయ్యాలో అడగండి, ఏం కావాలో అడగండి, ఏం చేయదలచుకుందో ప్రభుత్వం చెబుతుంది. సబ్జెక్ట్‌ని డీవియేట్ చెయ్యాలనుకుంటే అది అమరవీరులను అవమానపరచుకున్నట్లు అవుతుంది. ఇది ప్రశ్నోత్తరాల సమయం, దయచేసి ప్రశ్నలకు కన్‌ఫైన్ అవ్వండి. ప్రశ్నలు స్ట్రెయిట్‌గా అడిగితే ప్రభుత్వం ఆన్సర్ చెబుతుంది.

**10.30 ఉ.**

శ్రీ ఇ. దయాకర్ రావుః నేను ఎవరినీ విమర్శించదల్చుకోలేదు. వారు కావాలని రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః నేను సభకు అప్పీల్ చేస్తున్నాను. క్వశ్చన్ అవర్‌ను క్వశ్చన్ అవర్‌గా నడుపుకుందాం. దయాకర్ రావు గారూ మీరు అడగదలిచిన ప్రశ్నను సూటిగా అడగండి.

శ్రీ ఇ. దయాకర్ రావుః నేను రాజకీయాలకు గౌరవం పెరిగే విధంగా అమరవీరుల కుటుంబాలకు నామినేటెడ్ పోస్టులను ఇచ్చి వారిని ఆదుకునే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తున్నదా? అటువంటి ప్రయత్నం చేస్తే మేం సహకరించడానికి సిద్ధంగా ఉన్నాం. మీ ప్రభుత్వం ఏం చేస్తుందనేది చెప్పిన తరువాత నేను మళ్లీ మాట్లాడతాను.

మిస్టర్ స్పీకర్: వెంకట వీరయ్య గారూ ఒక సభ్యుడు చెప్పిన కంటెంటులోకి వెళ్లకుండా మీరు కొత్తదేమైనా చెప్పదల్చుకుంటే చెప్పండి.

శ్రీ ఎస్. వెంకట వీరయ్య (సత్తుపల్లి): అధ్యక్షా, ఇది మనం గౌరవంగా మాట్లాడుకోవలసిన అంశం కాబట్టి మనమెవరమూ సబ్జెక్టు నుండి డీవియేట్ కావలసిన అవసరం లేదు. ప్రభుత్వం ఇప్పటికే అధికారిక తీర్మానం చేసి జర్నల్స్‌లో కూడా ప్రచురించింది. మొదటిదశ తెలంగాణ ఉద్యమంలో 369 మంది, మలి దశ ఉద్యమంలో 1200 మంది విద్యార్థులు చనిపోయారని ప్రభుత్వమే తీర్మానంచేసి ఈ సభలో పెట్టింది. ప్రభుత్వమే ఒక సంఖ్య కమిట్‌మెంట్ అయి, గౌరవ ముఖ్యమంత్రి గారు తీర్మానాన్ని ప్రవేశపెట్టి సభ్యులందరం సంతాపం తెలిపిన తరువాత మళ్లీ ఆ సంఖ్యను ఏ విధంగా తగ్గించారనే విషయమై స్పష్టతనివ్వాలని మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ రసమయి బాలకిషన్ (మానుకొండూరు): అధ్యక్షా, విత్తనం చనిపోతూ పంటకు వాగ్దానం చేసింది. అమరత్వం రమణీయమైంది. అది కాలాన్ని కౌగలించుకొని తెలంగాణకు వాగ్దానం చేసిందని ఒక ప్రజాకవి చెప్పినట్లుగా నా స్వప్నం, నా ధ్యేయం తెలంగాణ రాష్ట్రమని చెప్పి తన ప్రాణాన్ని సైతం పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి త్యాగాల పునాదుల మీద నవ నిర్మాణ తెలంగాణను సాధిస్తామని ప్రమాణం చేసిన ముఖ్యమంత్రి గారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తూ, ఒక రకంగా చెప్పాలంటే గుండెనిండా కన్నీళ్లు ఉప్పొంగుతున్నాయి. ఆశయాల సాధనకోసం వేలాది మంది బిడ్డలు ప్రాణాలు కోల్పోతే వారి శవాలను మోస్తూ పాటలు పాడినవాడిని కాబట్టి ఒక ప్రమాణం చేసి వచ్చినవాడిని. ఎప్పుడైనా నీ అమరత్వం మీద అసెంబ్లీలో పాట పాడుతానని ప్రమాణం చేశాను కాబట్టి నాకొక చిన్న అవకాశం.

"నిప్పుల్ని నీళ్లలా తాగినోళ్లు, మంటపెట్టి అలుముకున్నవాళ్లు
నూనూగు మీసాల పోరగాళ్లు తెలంగాణకై ఒరిగినోళ్లూ
ఒక్కరా, ఇద్దరా విద్యార్థి వీరులూ,
నేడు తెలంగాణ పోరులో నేల రాలినా తారలూ..... "

ఆ పాటల అమరత్వాన్ని గౌరవించాలని ఇవ్వాళ ఆ సందర్భాన్ని గుర్తు చేసుకోవలసిన అవసరమొచ్చింది కాబట్టి ఆ ప్రస్తావనను తీసుకొస్తున్నాను. తెలంగాణ ఆవిర్భావం జరిగిన తరువాత మేం ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో అమరుల కుటుంబాలను గౌరవించాలనే ఉద్దేశంతో ఒక "ధూంధాం" కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా గౌరవ మంత్రి హరీశన్న గారు హాజరయ్యారు. కార్యక్రమానికి చాలా మంది అమరుల తల్లిదండ్రులు వచ్చారు. మేం తెలంగాణ గురించి పాటలు పాడుతుంటే వారి పిల్లలను తలుచుకొని ఏడ్చేవారు కాని ధూంధాం కార్యక్రమంలో అమరుల తల్లిదండ్రులు స్టేజిమీదికొచ్చి నాతో కలిసి కోరస్ పాడుతుంటే నేనొక మాట అన్నాను. అమ్మా తెలంగాణ రాష్ట్రం వచ్చింది కాబట్టి తెలంగాణ పండుగ చేసుకుంటున్నాం, ఈ పండుగలో మీ పిల్లలు ఉంటే ఎంత బాగుంటుందని మీకు అనిపించడం లేదా అని నేనొక అమరుడి తల్లిని అడిగితే ఆ అమ్మ ఒక మాట అన్నది. బిడ్డా ఇవ్వాళనా బిడ్డ లేకపోవచ్చు కానీ వచ్చిన తెలంగాణలో నా బిడ్డలను చూసుకుంటానని చెప్పేంత భరోసా ఇచ్చిన ఈ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని గుర్తు చేసుకోకుండా మాట మాట్లాడలేకపోతున్నాను. ఇవ్వాళ రాష్ట్రప్రభుత్వం ముందు కూడా ఒక మాటను పెట్టదల్చుకున్నాను. ఎందుకంటే ఏ అమరుడు కూడా చనిపోతూ ఏ మరణ వాంగ్మూలంలో కూడా నా తెలంగాణ నాకు కావాలని రాశాడు తప్ప నాకు కొలువు కావాలి లేదంటే నా అన్నకు ఫలానా కావాలి అని రాయలేదు. ఏ తెలంగాణ రాష్ట్ర సాధన కోసమైతే వారి ప్రాణాలను పణంగా పెట్టారో వాళ్ల ఆశయాలు సాధించినప్పుడు వాళ్ల కుటుంబాలను గౌరవించుకున్నట్లుగా మేం భావించుకుంటున్నామని తెలియజేస్తున్నాను.

మలి విడత ఉద్యమంలో కొంత మంది అమరులను మనం తల్చుకున్నాం. అలాగే తొలి ఉద్యమ పోరాట వీరులను కూడా ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది, ప్రభుత్వం ఆలోచన కూడా చేస్తున్నది. ఎందుకంటే 1969లో నీటి వనరులు తరలించి మొట్టమొదటిసారిగా సీమాంధ్ర ప్రభుత్వాల కోసం అనేక మంది వారి ప్రాణాలను పణంగా పెట్టారనేది ఈ సందర్భంగా మనం గుర్తు చేసుకోవాలి.

"నీళ్ల వనరులు తరలించి, నిధులన్నీ మళ్లించి
తెలంగాణ బతుకుల్లో తెగ మట్టీ కొట్టిన
ఆంధ్ర సర్కారుపైన అసమాన పోరు చేసి
ప్రత్యేక రాష్ట్రానికి ప్రాణమిచ్చిన అమరులు........"

కాబట్టి వారి కుటుంబాలను కూడా ఆదుకోవలసిన అవసరమున్నది. తెలంగాణ రాష్ట్రాన్ని ఏ ఆశయాల సాధన మేరకు సాధించుకున్నామో అటువంటి తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చుకోవాలనే సంకల్పంతో ఉన్నాం కాబట్టి నేను రాజకీయాలు మాట్లాడను కానీ ఒక విషయాన్ని మీద్వారా గుర్తు చేస్తున్నాను. అనేక మంది అమరుల కుటుంబాలలోని బిడ్డలను కోల్పోయిన తల్లిదండ్రులను గౌరవించుకోవాలి. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రమే వారి త్యాగాలకు కట్టుబడి ఉన్నది. ఢిల్లీలోని ఏ.పి. భవన్ ఎదురుగా యాదిరెడ్డి శవాన్ని బంధించినప్పుడు తలుపులు బద్దలు కొట్టి

విక్రమార్కుడి మాదిరిగా శవాన్ని బుజాల మీద మోసుకొచ్చిన వాళ్లం మేము కాబట్టి అమరుల కుటుంబాలను ఆదుకోవాలని చెప్పాల్సిన అవసరం కూడా మాకు లేదు. వారు మా కుటుంబంలో ఒక భాగం కాబట్టి తప్పకుండా నాకు ఇదొక గొప్ప అవకాశంగా నేను భావించుకుంటున్నాను. ఒకపాటగానిగా నేను ఈ అసెంబ్లీకివచ్చాను కాబట్టి కష్టాల మీద, కన్నీళ్ల మీద పాటలు పాడుకున్నవాడిని కాబట్టి అమరులను స్మరించుకునే ఇంత గొప్ప అవకాశం నాకు రావడం నేను సంతోషిస్తూ, ఒకసారి మనందరం అమరులను తలుచుకోవలసిన అవసరమున్నది.

"కనుచూపూ దారుల్లో కన్నీటి పాటల్లో

వెన్నేల్లా దీపాలా వెలుగులై నోళ్లకూ

ఏటి పాయల మీది ఊటలా జోహారు

గట్ల మీద గడ్డి చిలుకలా జోహారు

చిలుకలా జోహారు, వరి మొలకలా జోహారు

జోహారు, జోహారు, అమరులకూ జోహారు, వీరులకూ జోహారు,

అమరులకూ జోహారు, వీరులకూ జోహారు"

జోహార్ తెలంగాణ అమరవీరులకు జోహారు.

శ్రీ చల్లా ధర్మారెడ్డి (పరకాల): అధ్యక్షా, ముందుగా గౌరవ ముఖ్యమంత్రి గారికి అభినందనలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే తెలంగాణ సభలో ఈరోజు తెలంగాణ గురించి మనందరం మాట్లాడుకుంటున్నామంటే ఈ గౌరవం మన ముఖ్యమంత్రి గారికే దక్కుతుంది. తెలంగాణ ఉద్యమం స్థాపించి, సుధీర్ఘ పోరాటం చేసి చివరకు "కేసీఆర్ చచ్చుడో, తెలంగాణ వచ్చుడో" అనే నినాదంతో ప్రాణానికైనా తెగించి ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలంగాణను సాధించారు. తెలంగాణ అభివృద్ధి చెందాలంటే కేసీఆర్ గారికే సాధ్యమవుతుందని తెలంగాణ ప్రజలు భావించి వారికే పట్టం గట్టారు. అంతే కాకుండా తెలంగాణ కోసం అగ్నికి ఆహుతైన శ్రీకాంతాచారి, యాదయ్యల వంటి ఎందరో ఆత్మబలిదానాలు చేసుకోవడం మూలంగా తెలంగాణ రాష్ట్రం వచ్చింది. వందలాది మంది తెలంగాణ బిడ్డలు అమరులయ్యారు. వారికి నా జోహారులు తెలియజేయడంతోబాటు వారిని కన్న వారి తల్లిదండ్రులకు కూడా ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతున్నాను. ఇందాక మిత్రులు రసమయి బాలకిషన్ గారు చెప్పినట్లుగా తెలంగాణ వచ్చిన తరువాత తెలంగాణలోని బిడ్డలను వారి బిడ్డలుగా చూసుకుంటున్నామని చెప్పిన వారి తల్లిదండ్రులు మనోధైర్యంగా ఉండాలని తెలియజేస్తున్నాను. తెలంగాణ ఏర్పడక ముందు కేసీఆర్ గారు చెప్పిన వాగ్దానాలకు కట్టుబడి ఉన్నారు. అమరుల కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశంతో రూ.100 కోట్లు నిధులను ఏర్పాటు చేసి ప్రతి అమరుని కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తామని చెప్పినందుకు వారికి నా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. తెలంగాణ అమరవీరులను స్వాతంత్ర్య సమరయోధులుగా పరిగణించాలనే ప్రతిపాదన ఉన్నదా లేదా అనేది చెప్పాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఉద్యమం పేరుతో దాదాపు 1200 మంది బిడ్డలు అమరులయ్యారు. మొదటి విడతగా 456 కుటుంబాలను మాత్రమే ఆర్థికంగా ఆదుకోవడం జరిగింది. మిగతా కుటుంబలను కూడా త్వరగా గుర్తించి ఆదుకోవాలని కోరుతున్నాను.

అమరుల కుటుంబాలను ఫ్రీడమ్ ఫైటర్లుగా గుర్తించాలని కోరుతున్నాను. నిజానికి ఫ్రీడమ్ ఫైటర్లకు అప్పుడు కేంద్రంలో నిధులు అత్యధికంగా ఉన్నందున అప్పుడు మిగులు నిధులుండేవి. అటువంటి మిగులు నిధులను తెలంగాణ సాధన కోసం అమరులైన కుటుంభాలకు ఉపయోగించే విధంగా ఈ ప్రభుత్వం ఒక ప్రతిపాదన పెడితే బాగుంటుంది. ఉద్యమ సమయంలో విద్యార్థులపైన పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరుతున్నాను. అలాగే అమరులైన 1200 మంది విద్యార్థుల తమ్ముళ్లు, చెల్లెల్లు మొదలైన వారు ఎవరైనా ఉంటే వారికి ఉచిత విద్యను అందించే విధంగా ప్రతిపాదన చేస్తే బాగుంటుంది. నిజానికి ప్రతి అమరుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. అలాగే అన్ని వర్గాల వారికి సంక్షేమ శాఖలు ఉన్నాయి. అదే విధంగా అమరుల కుటుంబాల సంక్షేమం కోసం కూడా ఒక సంక్షేమ శాఖను ఏర్పాటు చేయాలి. తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన ప్రొఫెసర్ జయశంకర్ గారు నా నియోజకవర్గంలోని అక్కంపేట గ్రామంలో జన్మించారు కాబట్టి ఆ గ్రామాన్ని ప్రభుత్వం దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తే బాగుంటుంది.

(కాంగ్రెస్ సభ్యులు శ్రీ సంపత్ కుమార్ నుంచి అంతరాయం)

1200 మంది విద్యార్థులు బలిదానం చేసుకోవడానికి కాంగ్రెస్ పార్టీ కారణం. ఈరోజు రైతులు పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మొసలి కన్నీళ్లు కారుస్తున్నారు. ఆరోజు 1200 మంది విద్యార్థులు చనిపోవడానికి కారణం కాంగ్రెస్ పార్టీ కాదా అని అడుగుతున్నాను. ఇప్పుడు రైతులు ఆత్మహత్యలు చేసుకోవడానికి కారణం కూడా కాంగ్రెస్ పార్టీనే అని చెబుతున్నాను.

(అంతరాయం)

MR.SPEAKER: Please silence.

శ్రీ ఎస్.ఎ. సంపత్ కుమార్ (అలంపూర్): అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

MR.SPEAKER: What is your Point Of Order. There is no Point of Order in Question Hour. There is no scope for Point Of Order in Question Hour. Yes, Dharma Reddy Garu.

శ్రీ చల్లా ధర్మారెడ్డి: అధ్యక్షా, దయాకర్ రావు గారు మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున ఏం చేశారని అడిగారు.

(అంతరాయం)

MR.SPEAKER: Please silence. Yes, Minister Garu.

جناب محمد محمود علی (Janab Mohd.Mahmood Ali): اسپیکر صاحب! ہمارے پاس جو جو applications آئے ہیں، ہم دیکھ رہے ہیں، یہ serious matter ہے، 59 سے زیادہ کا تو final ہو چکا ہے، اس کے علاوہ بھی ابھی کچھ pending ہے صاحب۔ میں ہمارے تمام ایم ایل ایز سے کہنا چاہتا ہوں کہ اگر آپ کی constituency یا آپ کے ضلع میں کوئی ہے تو آپ ضرور کلکٹر صاحب کو درخواست دیجئے، اس میں کوئی limit قائم نہیں کی گئی کہ صرف اتنے ہی لوگوں کو دیں گے۔ اس کے لئے برابر خاص طور سے ہمارے دیا کر راؤ صاحب اور رسمئی بالاکشن صاحب نے 1969 کے شہداء کے بارے میں سوال کیا تھا۔ آج ہی جی او جاری کر دیا گیا ہے، 1969 میں بھی جن لوگوں نے اپنی جان قربان کی تھی، انہیں بھی ضرور دیا جائے گا۔ صاحب! ان لوگوں نے تلنگانہ کے لئے اپنی جانوں کی قربانی دی ہے۔ جب ہم تلنگانہ کے عوام کے development کی بات کرتے ہیں، تو جن لوگوں نے قربانیاں دی ہیں، شہید ہوئے ہیں، ان کے لئے بھی ہر قسم سے ہم سوچ رہے ہیں اور already اعلان بھی کر چکے ہیں۔ تعلیم کے بارے میں بول رہے ہیں، ضرور ان کے افراد خاندان کو مفت تعلیم دی جائے گی، روزگار دیا جائے گا، agriculture والوں کو زمین دی جائے گی، دس لاکھ روپے ex-gratia دیا جائے گا، اور ان لوگوں کا نام ہمیشہ تاریخ میں ضرور باقی رہے گا، ایسا نہیں کہ ان لوگوں کو قربانی دینے کے بعد بھلا دیا جائے گا۔ یقیناً ان قربانیوں کی وجہ سے ہی آج تلنگانہ کی عوام میں ایک تبدیلی آئی اور آج ہمارا تلنگانہ ہمیں ملا ہے، اس کے لئے جن جن لوگوں نے سوال کیا ہے، ضرور ٹکٹ کے بارے میں ہم نے حضور نگر سے تنگر ما کو دیا ہے ہری کانت چاری صاحب کی والدہ کو دیا، اور رسمئی بالاکشن صاحب بھی ٹکٹ پر منتخب ہوئے، ایسی کوئی بات نہیں ہے، جہاں پر بھی جو لوگ adjust ہو سکتے ہیں، ضرور ان کو adjust کیا جائے گا۔

10.45 ఉ.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ప్రశ్న నెం. 124(126)

(అంతరాయం)

శ్రీ టి. హరీశ్‌రావు:- కాంగ్రెసు సభ్యులు, మీరు సిగ్నేటరీస్ కాదు . ప్రశ్న వేసిన వారందరికి అనుమతి ఇచ్చారు . పది ప్రశ్నలున్నాయి. రెండు ప్రశ్నలు మాత్రమే అయ్యాయి. మిగతా ప్రశ్నలు వద్దా? చర్చించాలంటె, ఇంకో ఫామ్‌లో రండి, ప్రభుత్వం సిద్ధంగా వుంది . You come in another form. Government is ready to discuss.

మిస్టర్ స్పీకర్:- వేరే ఫామ్‌లో రండిల ఇప్పటికే సమయం గం. 10-45 అయింది . I do not allow any body except Jeevan Reddy …….

శ్రీ టి . జీవన్‌రెడ్డి (జగిత్యాల):- తెలంగాణా రాష్ట్రంలో త్యాగాలు చేసిన అమర వీరులకు సంబంధించిన అంశం. ఆనాడు దేశ స్వాతంత్ర్యంతో పోలిస్తేగాని, హైదరాబాదు విముక్తితో పోలిస్తేగాని, తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు ఉద్యమం ఏవిధంగా తక్కువ కాదు . ఎన్నో దశల్లో ఉద్యమం ఎంత తీవ్రస్థాయిలో కొనసాగిందో మీకు తెలియంది కాదు. రెండు అంశాలున్నాయి. తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు ఉద్యమంలో అమరవీరుల త్యాగాలు, బలిదానాలు చూసినా, అమరవీరుల కుటుంబాలు, స్వాతంత్ర్య సమరయోధులు కాబట్టి, ఏ విధంగా దేశస్థాయిలో గుర్తించారో, వారిని తెలంగాణా సమర యోధులుగా గుర్తించాలి. ఈ తెలంగాణా ఏర్పాటు ఉద్యమంలో ఆనాడు దేశ స్వాతంత్ర్య ఉద్యమం గాని, హైదరాబాదు విముక్తి ఉద్యమం కాని అమర వీరులతోపాటు, ఉద్యమకారులు వివిధ కేసుల్లో నలిగిపోయి, జైలు పాలు అయినవారు గానీ, కేసులు నమోదు కాబడి వున్నారో, వారందరిని కూడా ఆనాటి విధంగా, వారిని స్వాతంత్ర్య యోధులుగా గుర్తించాలి. ఒక వైపు అమరుల కుటుంబాలను తెలంగాణా సమర యోధులుగా గుర్తించి, ఆదుకోవాలి. తెలంగాణా ఉద్యమ నేపథ్యంలో వివిధ కేసులలో ఇరుక్కుని, జైలు పాలు అయినవారు, అట్లాగే కేసులు నమోదు కాబడి, వారిపై అరెస్టు వారెంట్లు పెండింగులో వున్నాయి. వారిని కూడా తెలంగాణ సమరయోధులుగా గుర్తించాలి. ఉద్యమంలో పాల్గొన్న, ఉపాధ్యాయుల సంఘాలు, ప్రభుత్వ ఉద్యోగస్థులకు, ప్రభుత్వ రంగ సంస్థలకు అందరికి కూడా ఇంక్రిమెంటు ఇచ్చారు. చాలా సంతోషం వారితోపాటు ఉద్యమంలో పాల్గొన్నటువంటి ఉద్యమకారులు కేసుల్లో నలిగి పోయారు. కవులు, కళాకారులు, విద్యార్థులు, యువతులు వీరందరిని కూడా తెలంగాణా సమర యోధులుగా గుర్తించాల్సిన అవశ్యకత వుంది అని కాంగ్రెసు పార్టీ అభిప్రాయ పడుతుంది. రాష్ట్రం రావడానికి ఆత్మ బలిదానాలు, బలోపేతమైన అంశం అయితే, వారితోపాటు –ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి వారి జీవితాలు, పణంగా పెట్టి, వారి భవిష్యత్తును పణంగా పెట్టి, జైళ్ల పాలు అయిన విద్యార్థులు , యువకులు ఉన్నారు. వారు కేసులలో నలిగిపోయిన వారు. సకల జనుల సమ్మెలో అందరు పాల్గొన్నారు. కేసుల్లో నలిగి పోయిన వారున్నారు. జైళ్ల పాలు అయిన వారు వున్నారు. కేసిఆర్

ముఖ్యమంత్రి అయ్యారు. అందుకు ఈ ఉద్యమకారులే కారణం. శ్రీకాంతాచారిగారు ఏవిధంగా ఆత్మబలిదానం చేశారు? నల్లగొండ జిల్లాలో కొత్తగా ఏర్పడబోయె జిల్లాకు శ్రీ కాంతాచారి పేరు పెట్టాలి. ఇవాళ ఉద్యమకారులను మనం గౌరవించు కోవలసిన బాధ్యత మనపై వుంది . వారికి ఇచ్చే గౌరవం తెలంగాణకు ఇచ్చే గౌరవంగా భావించాలి. బేషజాలకు పోవలసిన అవసరం లేదు. దయచేసి, ఉద్యమకారుల కుటుంబాలుగాని, ఉద్యోగులు జైళ్ల పాలు అయిన వారు వున్నారు . కేసులు నమోదు కాబడి వారెంట్సు పెండింగు లో వున్నాయి. ఉపాధిని కోల్పోయిన వారిని కూడా తెలంగాణా సమరయోధులుగా గుర్తించి వలసిన అవసరం వుంది. వారి ఉద్యమ ఫలితమే ఇవాళ ఫలితాలను మనం అనుభవిస్తున్నాము . తెలంగాణా రాష్ట్రం ఏర్పడింది. కొత్త ప్రభుత్వం ఏర్పడింది. కేసిఆర్ ముఖ్యమంత్రి అయ్యారు.

**11.00 ఉ.** శ్రీ టి. హరీష్‌రావుః వ్రాసి పంపండి, సజెషన్స్ తీసుకుంటాము. ఇప్పటికే ఈ ప్రశ్నపై 45 నిముషాలు అయింది.Let me answer. Answer చేయనీయండి? వినండి, విన్న తరువాత ఇంకా doubts వుంటె మాట్లాడండి? ఇది చాలా ముఖ్యమైంది. ఎవరికైనా అడగాలంటె, వేరే పద్ధతిలో రండి? ప్రతి పార్టీకి షార్టు నోటీసు కింద అవకాశాలున్నాయి. Please come in another form. చాలా క్వశ్చన్స్ వున్నాయి. Please co-operate.

(అంతరాయం)

ఈ అమర వీరుల కుటుంబాలకు ఆదుకోవడానికి ప్రభుత్వం రూ.100 కోట్లను బడ్జెట్‌లో పెట్టింది. అయితే, ప్రభుత్వం మొదటి దశలో జిల్లా కలక్టరును , ఈ కుటుంబాలను గుర్తించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని కోరడం జరిగింది. 459 పేర్లను జిల్లాకలక్టర్ల నుంచి వచ్చాయి. ఆ తరువాత సంఖ్య తక్కువగా వుందని, మీరు రెవ్యూ చేసి మొత్తం అమరులను గురిత్తించాలని చెప్పడం జరిగింది. ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.100 కోట్లను పెట్టింది. ఒక్కొక్కరికి 10 లక్షల రూపాయల చొప్పున 1000 కుటుంబాలకు పెట్టుకోవడం జరిగింది. గౌరవ కాంగ్రెసు సభ్యులు గుర్తుంచుకోవాలి. మొత్తం జిల్లాలో కూడా రెవ్యూ మిటింగు పెట్టడం జరిగింది, గౌరవనీయులు శ్రీ కిష్టారెడ్డిగారు కూడా పాల్గొన్నారు . జిల్లా కలక్టర్లు, అందరు MLAలు అందరు కూర్చుని పేర్లు ఎందుకు మిస్ అయ్యాయి, మిగతా పేర్లను పంపించమని కోరడం జరిగింది. మొత్తం 452 కరెక్టు కాదు. అమరవీరుల కుటుంబాలను రెవ్యూ చేసే పరిస్థితి వుంది. శ్రీ కిష్టారెడ్డిగారు కూడా పాల్గొన్నారు. ఈ పరిస్థితులను గుర్తించి అమర వీరుల కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో వుంది. సంఖ్య తక్కువగా వుందని ప్రభుత్వం అమర వీరులను గుర్తించాలని నిర్ణయించింది. 369 కి సంబంధించి అమరుల కుటుంబాలకు ఇవ్వాలని జీవో పై చర్చ కౌన్సిల్‌లో జరిగింది. డిప్యూటీ సి.ఎం . గారు చెప్పిన సందర్భంలో , ముఖ్యమంత్రిగారు ఆమోదించిన దాని మీద ఈరోజు 369 ఇంత వరకు కుటుంబసభ్యులకు కూడా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంట్లో సంఖ్య restriction లేదు . దీనికి ఒక లిమిటేషన్ లేదు . ప్రతి అమరవీరుల కుటుంటాలకు ఖచ్చితంగా ప్రభుత్వం సహాయం చేయడానికి కట్టుబడి వుందని మనవి చేస్తున్నాను . ప్రభుత్వం, రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమరుల, త్యాగాలు గుర్తించుకునే విధంగా పర్మనెంటుగా ప్రతి జూన్ 2 వ తేదీన జిల్లా కేంద్రంలో స్థూపాన్ని నిర్మించి, జిల్లా కలక్టరు, ఎస్‌పి. గారు అమరులకు సాల్యూట్ చేయాలి. రాష్ట్రఅవతరణ దినోత్సవం జరిపే విధంగా, ప్రభుత్వం నిర్ణయించింది. వీరికి ఎంత చేసినా కూడా తక్కువే. ఇది అంతా, ఇంతా వెలకట్టలేము. వెలకట్టె ప్రయత్నం చేస్తే అమరుల త్యాగాలను అవమానపరచినట్లు అవుతుంది. అధ్యక్షా, శ్రీ జీవన్‌రెడ్డిగారు చెప్పినట్లు, కళాకారుల విషయంలో , సాంస్కృతికంగా ఒక కార్యక్రమాన్ని ఎవరు అయితే తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు కోసం త్యాగాలు, చేశారో వారికి ఒక కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. అశువులు బాసిన వారి కుటుంబాలలోని 500 మందికి ఉద్యోగాలు ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. భవిష్యత్తు తెలంగాణాలో పునః నిర్మాణంలో భాగస్వాములను చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కేసులు పెట్టిన వారి మీద హోం మంత్రి, శ్రీ నాయిని నర్సింహారెడ్డిగారు రెగ్యులర్‌గా మానిటరింగు చేస్తూ, దఫశల వారీగా కేసులను ఎత్తి వేసే కార్యక్రమం చేస్తున్నారు. ఇప్పటికే 1000 కేసులను ఎత్తివేశారు అని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. ఇంకా కొద్దో గొప్పో వుంటె, ప్రత్యేకంగా ఒక మానిటరింగు సెల్ పెట్టి డె టు డె జిల్లాల నుంచి వివరాలు తెప్పించి పూర్తిస్థాయిలో కేసులు మాఫీ చేయడానికి కృషి చేస్తున్నాము. రై ల్వే కేసుల విషయం రాష్ట్ర పరిధిలో లేదు . కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరుగుతుంది. కేంద్రం ద్వారా రైల్వే కేసులను ఎత్తి వేసే విధంగా కేంద్రం దృష్టికి తీసుకురావడం జరుగుతుంది. జైల్లో పెట్టిన విషయాలు శ్రీ జీవన్‌రెడ్డిగారు చెప్పారు. ఆరోజు రాష్ట్రప్రభుత్వం విద్యార్థులను, ఇతర ఉద్యమకారులను జైళ్లలో పెడితే, లక్షలాది రూపాయలు TRS పెట్టి, జైళ్ల నుంచి బెయిల్ ఇప్పించి విడిపించడం జరిగిందని గుర్తు చేస్తున్నాను . వారు స్థూపం గురించి మాట్లాడారు . ఇషాంత్ రెడ్డిగారు చనిపోయినప్పుడు, వారు సూసైడ్ నోటు వ్రాశారు . నా యెక్క బాడీని అమర వీరుల స్థూపం

దగ్గరికి తీసుకుపోవాలని చెప్పారు . ఆనాడు వెళితే, మా మీద ఫైరింగు జరిపి, అరెస్టు చేశారు. స్థూపం దగ్గరికి బాడీని తీసుకురానీయలేదు. ఆ రోజు కేసిఆర్ గారు కళ్ల నీల్లు పెట్టుకున్నారు. ఇంకా చెప్పాలంటే , చాలా విషయాలున్నాయి. ఇది సందర్భం కాదు . ఈ సందర్భం అమర వీరుల త్యాగాలను గుర్తించుకోవలసిన సందర్భం. అమరుల త్యాగాలు స్మరించుకోవలసిన సందర్భం. దయచేసి, రాజకీయాలు వద్దు. ఇది రాజకీయాలకు అమరుల త్యాగాలను వాడుకోవద్దు. కాబట్టి, ప్రతిపక్షాలకు మనవి చేస్తున్నాము . చాలా విషయాలు వున్నాయి. అమర వీరులకు న్యాయం చేయాలని వుంది. జిల్లాలో రెవ్యూ చేయడం జరుగుతున్నది. ఇంకా ఎవరు అయినా మిగిలి వుంటే మా దృష్టికి తీసుకు రండి. తప్పకుండా అమరుల కుటుంబాలను ఆదుకుంటామని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

126-Q.- Sri Vemula Prashanth Reddy:- Will the Chief Minister be pleased to state:

(a) whether the Government is contemplating to organise Godavari Pushkaralu in most prestigious manner in the year 2015;

(b) if so, the places identified and the funds proposed to be allocated; and

(c) whether there is any proposal to construct Bathing Ghats at Pochampad, Thadpakal, Sarel, Gumerial, Domachand in Nizamabad District for performing the said Pushkaralu?

126-A- Sri K. Chandrashekar Rao (Chief Minister):- (a) Yes, Sir

(b) It is under examination.

(c) There are two existing Ghats at Pochampad and Thadpakal. New Ghats are proposed at Sarel and Gumerial. Ghat at Domachand is under examination.

383-Q.- SarvasriAkbaruddin Owaisi, Mumtaz Ahmed Khan, Mohd. Moazam Khan, Jaffar Hussin, Syed Ahmed Pasha Quadri, Ahmad Bin Abudullah Balala and Kausar Moinuddin:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that Government is contemplating to implement three language formula with Urdu as Second Official Language in Telangana State;

(b) whether it is also a fact that Government is contemplating to set up Second Official Language Commission for and three language Formula Monitoring Body; and

(c) the districts - wise details of the Staff for implementation of Urdu as second officical language and the steps taken for the appointment of Urdu Typists and Translators to attend the said work?

383-A- Sri K. Chandrashekar Rao (Chief Minister):- (a) Yes, Sir

(b) No Sir,

(c) In 9 Districts in Telangana State viz., Hyderabad, Nizamabad, Ranga Reddy, Medak, Adilabad, Mahboobnagar, Warngal, Karimnagar and Nalgonda Urdu has been declared as Second Official Language and it is being implemented. Further order were issued vide G.O.Ms.No. 545, GA (OL) Dept., dt: 21-12-1999 and G.O.Ms.No. 835 GA (OL), Dept., Dt: 07-11-2007 authorizing District Collectors to convert one post of Typist as Urdu Typist and one post of Senior Assistant as Jounior Translator, following recruitment fules.

486-Q.- Sarvasri Divakar Rao Nadipelli, Marri Janardhan Reddy, Vodithela Satish Kumar, Aroori Ramesh, Smt. Ajmeera Rekaha and Sri Guvvala Balaraju:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is fact that the previous Government have give reliefs in VAT in respects of commercial establishments and individual businessmen in the state; and

(b) if so, the district wise details of the beneficiaries and total amount incurred?

486-A- Sri K. Chandrashekar Rao (Chief Minister):- (a) Yes, Sir

(b) the Detials are as follows:

| Sl. No. | District | Beneficiary | Amount (Rs. in Lakhs) |
|---|---|---|---|
| (i) | (2) | (3) | (4) |
| 1. | Hyderabad | 1) Hyderabad International Airport & Contractors Executed work for Airport. | 10951.68 |
| | | 2) Kingfisher Air Lines | 318.48 |
| | | 3) Gangavaram Port Ltd. & Contractors Executed work with the port. | 2875.41 |

| (i) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| | | 4) Dealers of Taxi Cabs & Buses (Leased) | 1144.95 |
| | | 5) Dealers of Transport Vehicles (Leased) | 148.99 |
| | | 6) Dealers of Textiles | 1072.21 |
| | | 7) Producers on leasing of feature films | 1634.92 |
| | | 8) Builders of Residential Apartment | 143.78 |
| | | **Total** | **18290.42** |
| 2. | Ranga Reddy | 1) Dealers of Taxi Cabs & Buses (Leased) | 91.62 |
| | | 2) Dealers of Transport Vehicles (Leased) | 1.32 |
| | | 3) Dealers of Textiles | 175.76 |
| | | 4) Producers on leasing of feature films | 20.11 |
| | | 5) Dealers of empty bottles | 810.00 |
| | | 6) Builders of Residential Apartments | 164.00 |
| | | **Total** | **1261.81** |
| 3. | Warangal | 1) Dealers of Taxi Cabs & Buses (Leased) | 293.09 |
| | | 2) Dealers of Transport Vehicles (Leased) | 395.18 |
| | | 3) Builders of Residential Apartments | 49.41 |
| | | **Total** | **737.68** |
| 3. | Nalgonda | 1) Dealers of Transport Vehicles (Leased) | 6.09 |
| | | 2) Builders of Residential Apartments | 33.84 |
| | | **Total** | **39.93** |

42-Q.- Sri Manganti Gopinath:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that has orders were issued in G.O.Ms.No. 101 relaxing the age limit for availing the Welfare Schemes by the weaker sections;

(b) if so, whether there is any proposal to relax the same from 40 to 50 years; and

(c) if so, the detals there?

42-A- Sri K. Chandrashekar Rao (Chief Minister):- (a) No, Sir

(b) No, Sir

(c) Does not arise.

3.C-Q.- Sri Challa Vamshichand Reddy:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that as per G.O.Ms.No. 15, dated 10-02-2009 Mudiraj (Muttharasi and Tenugu) community has been changed from Sl. No. 19 in BC-D group to Sl.No. 1 in BC-A group;

(b) whether the said G.O. is in implementation at present;

(c) if no, the reasons therefor;

(d) the measures taken by the Government for implementation of the said G.O.?

3-C-A- Sri K. Chandrashekar Rao (Chief Minister):- (a) Yes, Sir

(b) No, Sir.

(c) and (d) The above G.O. was challenged in the Andhra Pradesh High Court. the above g.O. was quashed by the High Court of Andhra Pradesh in its Judgment Dt. 03-11-2009. The matter was carried to the Supreme Court of India by the Andhra Pradesh Mudiraj Mahasabha, etc., through a Special Leave Petition and the Supreme Court in its iterim orders Dt. 28-10-2010 directed the BC Commission to give opportunities to all the affected parties and a supplementary report to be submitted before the Supreme Court within a period of three months from today. Subsequently, the tenure of the above BC Commission was over on 24.-09-2011. The above Commission has not been re-constituted since 24-09-2011 to till date. The matter is sub-judice as on date.

29-C-Q.- Sri Machireddy Kishan Reddy:- Will the Minister for Home be pleased to state:

(a) whether it is a fact that several accidents are being occutrred from six months on O.R.R. Road;

(b) if so, the action to be taken to avoid accidents on the said road?

29-C-A- Sri Naini Narasimha Reddy ( Minister for Home):- (a) Yes, Sir. 37 accidents occurred on Outer Ring Road from last six months.

(b) A joint initiative of HMDA & Cyberabad Traffic Police launched on 18-01-2014 wherein (5) vehicles were provided by HMDA and staff was provided by Cyberabad & Medak Police. These vehicles are patrolling the stretch between Gachibowli and Pedda Amberpet. In addition to;

i) More vehicles and staff need to be added to existing patrolling to improve enforcement.

ii) More signage's giving information about speed limits, lane driving, direction, etc. to make the users aware.

iii) Cameras to capture violations on Outer Ring Road need to be installed.

iv) Deployment of Traffic Police Men on Outer Ring Road to be increased.

v) sign boards are erected with instructions to go slow.

MR.SPEAKER:- Question hour is over. All the remaining Questions are deemed to have been answered.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాత పూర్వక సమాధానములు

### GATTU PODICHINA KALUVA WORKS IN NIZAMABAD DISTRICT

36--

**129-Q.-** Sri Vemula Prashanth Reddy:- Will the Minister for Irrigation be pleased to state:

(a) whether it is a fact that the civil works in respect of the Gattu Podichina Kaluva intending to supply water for irrigation purpose to six villages in Kammarpally Mandal of Balkonda Constituency, Nizamabad District have been stopped;

(b) if so, the time by which the said work will be commenced and completed?

36--

**129-A.-** (a) Due to contractual issue the work was stopped.

(b) The works are expected to commence soon and is expected to be completed by June, 2016.

### DRINKING WATER PROBLEM IN RAJENDRANAGAR CONSTITUENCY

37--

**46-Q.-** Sarvasri T. Prakash Goud, Arekapudi Gandhi and S. Rajender Reddy:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that there is a severe scarcity of drinking water in Rajendranagar Constituency even though pipelines from Himayath Sagar, Osman Sagar and Manjeera Dam are passing through it;

(b) whether it s also a fact that the works have not yet commenced till now, even though foundation stone was laid to solve drinking water scarcity in Shamshabad and Rajendranagar Mandals during 2007;

(c) if so, the steps being taken in this regard?

37--

**46-A.-** (a) No Sir.

(b) No Sir. Works for which foundation stones were laid down have already been commenced and are at different stages.

(c) Does not arise.

### BASIC AMENITIES IN SCHOOLS IN MIRYALAGUDA CONSTITUENCY

38--

**113-Q.-** Sri Nallamothu Bhaskar Rao:- Will the Minister for Education be pleased to state:

(a) whether it has been brought to the notice that several Primary Schools and Zilla Parishad Schools lack of sufficient classrooms and basic amenities in Miryalaguda Constituency;

(b) if so, number of such schools identified; and

(c) the measures being taken to construct additional rooms and to improve basic amenities in those schools together with the quantum of funds to be allocated therefor?

38--

**113-A.-** (a) No Sir. Very few Schools in Miryalaguda Constituency require classrooms, toilet and drinking water facility.

(b) (i) 18 Government Schools require one Additional Classroom each.

(ii) 8 Primary Schools require toilet facility.

(iii) 6 Primary Schools require drinking water facility.

(c) **(i) Additional Classrooms:**

(a) One school has been sanctioned one additional classroom during this year 2014-15 under SSA with the total amount of Rs. 6.50 lakhs.

(b) Additional Classrooms one each to the balance 17 Schools will be proposed in the SSA Annual Work Plan & Budget for the year 2015-16.

ANNEXURE

Additional classrooms required schools in Miryalaguda Constituency

| Sl No. | Name of the Constituency | Name of the Mandal | Name of the School | No. of additional Classrooms required |
|---|---|---|---|---|
| 1. | Miryalguda | Damaracherla | 2350012-MPPS, Indiranagar | 1 |
| 2. | Miryalguda | Damaracherla | 2350033-MPPS, Ramoji Thanda | 1 |
| 3. | Miryalguda | Damaracherla | 2350058-MPPS, Kallepally | 1 |
| 4. | Miryalguda | Damaracherla | 2350605-ZPHS, Vadapally | 1 |
| 5. | Miryalguda | Miryalguda | 2342007-MPPS, Dheeravatha Thanda | 1 |
| 6. | Miryalguda | Miryalguda | 2342027-MPPS, Vootlapally | 1 |
| 7. | Miryalguda | Miryalguda | 2342035-MPPS, Avanthipuram | 1 |
| 8. | Miryalguda | Miryalguda | 2342054-MPPS, Jatuvath Thanda | 1 |
| 9. | Miryalguda | Miryalguda | 2342060-Govt. PS Bhallunaik Thanda | 1 |
| 10. | Miryalguda | Miryalguda | 2342315-MPUPS, Laxmipuram | 1 |
| 11. | Miryalguda | Miryalguda | 2342316-MPUPS, Kothaguda | 1 |
| 12. | Miryalguda | Miryalguda | 2342606-ZPHS, Alagadapa | 1 |
| 13. | Miryalguda | Miryalguda | 2342607-ZPHS, Yadgarpally | 1 |
| 14. | Miryalguda | Vemulapalle | 2332002-MPPS, Agamothkur | 1 |
| 15. | Miryalguda | Vemulapalle | 2332055-MPPS, Thopucherla | 1 |
| 16. | Miryalguda | Vemulapalle | 2332301-MPUPS, Chierumarthy | 1 |
| 17. | Miryalguda | Vemulapalle | 2332606-ZPHS, Ravulapenta | 1 |
| | | | TOTAL : | 17 |

**(ii) Toilet facility:**

Construction work of toilets in the required 8 schools is being taken up under Sarva Shiksha Abhiyan with the total amount of Rs. 5.60 lakhs and the works are in completion stage.

**(iii) Drinking Water facility:**

Providing drinking water facility to the required 6 Schools is being taken up by RWS Department with the total amount of Rs. 3.10 lakhs.

## LIFT IRRIGATION SCHEME ON RIVER GODAVARI, PUSURU VILLAGE, BHADRACHALAM

**39--**

**226-Q.-** Sri Sunnam Rajaiah:- Will the Minister for Irrigation be pleased to state:

(a) whether lift irrigation scheme initiated on River Godavari at Pusuru Village in Vazedu Mandal of Bhadrachalam Constituency, is in operation at present;

(b) if not, the reasons therefor;

(c) the measures being taken to initiate repair works to it; and

(d) the time by which it will be completed?

**39--**

**226-A.-** (a) No Sir.

(b) Due to major repairs to Vertical turbines pump sets and major leakages in pressure main.

(c) Estimate prepared with an amount of Rs. 175 crores for Administrative approval under TSP for approval of Nodal agency for TSP.

(d) After finalization of Administrative approval procedure, schemes will be revived in a period of six months.

## HANUMAN TEMPLE LAND AT ASIF NAGAR

**40--**

**366-Q.-** Dr. K. Laxman, Sarvasri G. Kishan Reddy, N.V.S.S. Prabhakar, Chintala Rama Chandra Reddy and T. Raja Singh:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the land belongs to Hanuman Temple situated in Sy. No. 32, Saber Nagar, Asif Nagar is grabbed by anti-social elements;

(b) if so, the action taken in this regard?

**40--**

**366-A.-** (a) Yes Sir.

(b) (1) The Greater Hyderabad Municipal Corporation Authorities have been requested to demolish the illegel construction.

(2) The Deputy Commissioner of Police, West Zone, Hyderabad has been requested to stop the illegal construction.

(3) The Tahsildar, Asifnagar Mandal, has been requested to furnish T.S.L.R., R.O.M., Records.

After obtaining the T.S.L.R., and R.O.M., Records along with boundaries with attested copies from the Tahsildar, Asifnagar (Mandal) action will be initiated U/s. 83 of the Endowments Act, 30/87 for eviction of encroachers.

### INCOME DERIVED BY H.M.D.A. IN RANGA REDDY DISTRICT

**41--**

**54-Q.-** Sri Manchireddy Kishan Reddy:- Will the Chief Minister be pleased to state:

(a) the details of income derived by Hyderabad Metropolitan Development Authority (H.M.D.A.) from the date of its establishment;

(b) if so, the income of H.M.D.A. in Ranga Reddy District area?

**41--**

**54-A.-** (a) Sir, the details of income derived by Hyderabad Metropolitan Development Authority (HMDA) from the date of its establishment are, 2008-09 -- Rs. 384,28,41,091.15; 2009-10 -- Rs.349, 03, 26, 824.87; 2010-11 -- Rs. 497,92, 48, 011.84; 2011-12 -- Rs. 486,12,77; 239.72; 2012-13- Rs. 450,67, 82, 393.84; 2013-14 -- Rs. 343,68,07,011.62.

(b) Sir, District wise accounts were not maintained.

### DEVELOPMENT OF TOURISM IN MIRYALAGUDA

**42--**

**119-Q.-** Sri Nallamothu Bhaskar Rao:- Will the Chief Minister be pleased to state:

(a) whether there are any proposals to formulate special policies and incentives to develop tourism sector in newly formed Telangana State;

(b) if so, the details thereof;

(c) whether there is any proposal to develop Yaadgarpalli Cheruvu area in Miryalaguda Town and the areas near Agastheshwara Swamy Temple in Vadapalli Village, Damacherla Mandal as tourist places;

(d) if so, the steps proposed to be taken in the matter?

**42--**

**119-A.-** (a) & (b) Yes Sir.

The new Tourism Policy for Telangana State is under formulation.

(c) Yes Sir.

(d) At Yaadgarpalli cheruvu of Miryalaguda, a boating unit, snack bar and landscaped graden were already started by the Telangana Tourism Development Corporation. A proposal to develop tourism facilities at Meenakshi Agastheswara Temple at Vadapalli has been received from the District Collector, Nalgonda with an outlay of Rs. 55.00 Lakhs, which is under consideration of the Government.

### REPAIR TO LIFTS ON GODAVARI RIVER

**43--**

**228-Q.-** Sri Sunnam Rajaiah:- Will the Minister for Irrigation be pleased to state:

(a) the number of lifts constructed on River Godavari;

(b) whether the said lifts are in working condition;

(c) if not, the reasons therefor; and

(d) the steps being taken to repair the said lifts expeditiously?

**43--**

**228-A.-** (a) 17 lifts are constructed by IDC and 4 lifts are constructed by I & CAD Department.

(b) 7 lifts of IDC are in working condition and all lifts of I & CAD Department are in working condition.

(c) Due to the floods during August 2013 the lifts of IDC are not in working condition.

(d) Efforts are being made to ensure that all the non working lifts are repaired expeditiously.

**PULUSUBONTHA PROJECT, KHAMMAM DISTRICT**

**44--**

**493-Q.-** Sri Payam Venkateswarlu:- Will the Minister for Irrigation be pleased to state:

(a) the decision of the Government on the constuction of Pulusubontha Project in Pinapaka Mandal, Khammam District;

(b) whether it is a fact that Rs. 21.10 crores have been released for the land acquisition in the past;

(c) if so, the status of the said funds stands at present; and

(d) the time from which the land acquisition survey of field canals will be started?

**44--**

**493-A.-** (a) & (b) The Government have accorded administrative approval for an amount of Rs. 20.10 Crores for Stage - I of Pulusubontha Project in Khammam District for land acquisition.

(c) The funds will be released after the process of land acquisition and forest clearance is completed.

(d) The detailed land acquisition surveys will be taken up from December, 2014 as it was held up due to standing crops.

**ENCROACHMENT OF LANDS IN DHARMAPURI VILLAGE OF KARIMNAGAR DISTRICT**

**45--**

**466-Q.-** Dr. K. Laxman :- Will the Deputy Chief Minister (Revenue) be pleased to state:

(a) whether it is a fact that in Dharmapuri Village of Karimnagar District, the lands belonging to temple, wakf and Government have been encroached by tampering the revenue records;

(b) if so, the action taken to protect the said land ?

**45--**

**466-A-**(a) No sir.

(b) Does not arise.

**ENCROACHMENT OF GOVERNMENT LAND IN NARAYANPET TOWN**

**46--**

**141-Q.**-Sri S. Rajender Reddy :- Will the Deputy Chief Minister (Revenue) be pleased to state:

(a) whether it is a fact that the Government land in survey No. 478 has been encroached in Narayanpet Town;

(b) if so, the steps taken to survey and to take over the said land ?

**46--**

**141-A-**(a) No sir, land in Survey No. 478 is patta land.

(b) Does not arise.

**SUPPLY OF DRINKING WATER UNDER C.P.W.S. KALWAKURTHY SCHEME**

**47--**

**179-Q.-** Sri Challa Vamshichand Reddy:- Will the Minister for Panchayat Raj be pleased to state :

(a) whether it is a fact that Rs. 100 crores have been sanctioned for providing drinking water to various villages under C.P.W.S. Kalwakurthy Scheme;

(b) whether it is also a fact that tenders have not been called for, so far ;

(c) if so, when the tender process and the works will be completed ; and

(d) the details of the number of villages to be covered under the said scheme ?

**47--**

**179-A-**(a) Yes sir. The scheme was sanctioned under N.R.D.W.P. grant vide G.O.Rt. No. 331, P.R. & R.D. (RWS-II) Dept, dated 28-02-2013 for coverage of 194 habitations in Kalwakurthy, Talakondapally and Veldanda Mandals of Kalwakurthy Constituency.

(b) Yes sir.

(c) As detailed estimates and requisite permission have not yet been furnished, the tender process is likely to be delayed.

(d) The scheme will cover 194 villages as per G.O.

## LAYING OF ROADS IN GIRIJANA THANDAS

**48--**

**202-Q.-** Sri D.S. Redya Naik:- Will the Minister for Panchayat Raj be pleased to state :

(a) whether it is a fact that there are no roads to all villages and residential areas in Telangana State;

(b) if so, the number of Girijana thandas, gudems therein ; and

(c) the measures being taken in this regard ?

**48--**

**202-A-**(a) Yes sir.

(b) 1487 Nos.

(c) Proposals are under examination covering Girijana thandas and gudems under SC/ST Sub-Plan of 2014-15 in P.M.G.S.Y., I.A.P. & N.A.B.A.R.D.

## ROAD WIDENING IN NARAYANPET MUNICIPALITY

**49--**

**142-Q.-** Sri S. Rajender Reddy:- Will the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that road widening programme has not been taken up in Narayanpet Municipality even though it was taken up in many other municipalities in the State ; and

(b) if so, the action to be taken in the matter?

**49--**

**142-A-**(a) & (b) Yes sir, major roads in the Municipality was transferred to Roads and Building Department for maintenance and improvement. Roads and Buildings Department has to take up road widening programme in the Municipality.

## ELEPHANTIASIS DISEASE IN PALAIR CONSTITUENCY

**50--**

**415-Q.-** Sri Ramreddy Venkata Reddy:- Will the Deputy Chief Minister (Medical and Health) be pleased to state:

(a) whether it is a fact that elephantiasis is widely spread in Khammam District, particularly in Kusmanchi and Tirumalayapalem Mandals of Palair Constituency ;

(b) if so, number of cases have been traced out ;

(c) measures taken in this regard; and

(d) whether there is any proposal to treat the said patients as physically challenged for grant of pensions ?

**50--**

**415 -A-**(a) No sir.

(b) 1422 cases only .

(c) (I) Mass Drug Administration (MDA) given.

(II) Anti Larval Measures taken. The drugs kept in all PHCs and sub-centres for treating the Filarial Elephantiasis cases.

(d) No sir.

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి

MR.SPEAKER:- Now Adjournment motions.

1. శ్రీ దయాకర్‌రావు గారు, మరియు ఇతర సభ్యులు రాష్ట్రంలో ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, సంక్షోభవ్యవసాయరంగానికి పరిష్కారం కనుగోవాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమయింది.

2. శ్రీ డా. కె. లక్ష్మణ్ గారి వాయిదా ప్రతిపాదన సర్వ శిక్ష అభియాన్ (R.V.M) నందు కాంట్రాక్టు పద్ధతిపై పనిచేస్తున్న ఉద్యోగుల క్రమబద్ధీకరణ విషయంపై చర్చను కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమయింది.

3. శ్రీ తాటి వెంకటేశ్వర్లు గారు మరియు శ్రీ పాయం

వెంకటేశ్వర్లు గారు ఇచ్చిన వాయిదా ప్రతిపాదన ఐ.కె.పి. అంగన్‌వాడి వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమయింది.

4. శ్రీ సున్నం రాజయ్య గారి వాయిదా ప్రతిపాదన సిర్పూర్ కాగజ్ నగర్ పేపర్ మిల్లు మరియు వరంగల్ బిల్ట్ పరిశ్రమల మూసివేతను విరమించుకోవాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమయింది.

5. శ్రీ తాటి వెంకటేశ్వర్లు గారు మరియు శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారు ఇచ్చిన వాయిదా ప్రతిపాదన ఐ.కె.పి. అంగన్‌వాడి వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమయింది.

11.00 ఉ.

శ్రీ మల్లు బట్టి విక్రమార్క (మధిర):- కాంగ్రెస్ శాసన సభ పక్షం తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ నల్లాల ఓదేలు (చెన్నూరు):- అధ్యక్షా, నిజామాబాదు పట్టణంలో, ఆసుపత్రి యావత్ జిల్లాకు సంబంధించింది..

శ్రీ మల్లు బట్టి విక్రమార్క:- సార్, ఇది అందరికి సంబంధించిన విషయం.

(అంతరాయం)

.....మాట్లాడకూడదా? అమర వీరుల గురించి మాట్లాడవద్దని అంటె, కూర్చుంటాను – చెప్పండి? జీరో అవర్‌లో అదే అంశం గురించి మాట్లాడుతున్నాను. ఈ రాష్ట్ర ప్రజలకు సంబంధించిన అంశం. ఈ రాష్ట్రం అనేక సంవత్సరాలు తెలంగాణా పోరాటాన్ని చూస్తే, ఆ పోరాటంలో కాంగ్రెస్ పార్టీ వారు పెద్దెత్తున భాగస్వాములు అయ్యారు. భాగస్వాములు కాలేదని చెప్పమనండి? తెలంగాణ రాష్ట్రం ఏర్పడి...

(అంతరాయం)

ఈ విధానం ఏ ప్రభుత్వంలో కుడా చేయలేదు . ఇది ఎక్కడి న్యాయం? ఈ సభలో జరిగిన చర్చలో అనేక మంది అమర వీరుల గురించి మాట్లాడారు . ఇది అన్ని కాన్‌స్టిట్యుయెన్సిలకు సంబంధించిన అంశం . నేను చెప్పే సమస్య యావత్ తెలంగాణా ప్రజానీకానికి, అందరికి సంబంధించిన సమస్య.

మిస్టర్ స్పీకర్:- డిబేట్ అయిపోయింది .

## జీరో అవర్

శ్రీ మల్లు బట్టి విక్రమార్క - తెలంగాణ కొరకు పోరాటం చేసినవారు, ఆత్మ త్యాగాలు , బలిదానాలు చేసిన వారికి, దానికోసం జైలుకు వెళ్లిన వారికి న్యాయం చేయాలని మీ ద్వారా కోరుచున్నాను. రాష్ట్ర ప్రభుత్వాన్ని తీసుకుని వస్తే, ఆ విషయం కూడా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ కాంగ్రెసు పార్టీ తెలంగాణ ఇచ్చిన దాంట్లో ప్రత్యేకమైన పాత్ర పోషించి, పెద్ద ఎత్తున పార్టీని పణంగా పెట్టి తెలంగాణను ఇచ్చింది. ఇచ్చినటువంటి కాంగ్రెసు పార్టీ ఈ రాష్ట్రంలో అమరవీరులు మరణించడానికి కారణం అని ఒక సభ్యుడు మాట్లాడితే, దానిని రికార్డు నుంచి తొలగించాలని కోరాము. ఇది ఏ రకంగా తప్పో మిమ్మల్ని, ప్రభుత్వాన్ని అడుగుచున్నాను. ఇందులో తప్పు వుందా? స్పష్టంగా సభా వ్యవహారాల మంత్రిగారిని చెప్పనీయండి? ఒక వేళ తప్పు వుందని భావించకపోతే .....

Mr. Speaker :- I will verify the records I will go according to the rules ….

శ్రీ టి. హరీష్‌రావు:- వారు చెప్పింది నోటు చేసుకున్నాము అధ్యక్షా.

శ్రీ ఏ. గాంధి (శేరిలింగంపల్లి):- శేరిలింగంపల్లి కాన్స్టిట్యుయెన్సీ మునిసిపాలిటికి సంబధించిన అంశం . శేరిలింగంపల్లి constituency December, 2 వ తేదీవరకు ఆరునెలలు అవుతోంది . ప్రభుత్వం వచ్చింది, ఇంతవరకు చూస్తే, జోనల్ కమిషనర్ లేని పరిస్థితి వుంది . ఈ పరిస్థితిలో ఎక్కువ పాపులేషన్ వున్న కాన్‌స్టిట్యుయెన్సి ఇక్కడ వుంది . 50 వెలు, 75 వేలు మామూలు ఇళ్లు ఎపార్టుమెంట్సు వున్నాయి. 15 సంవత్సరాలు, 20 సంవత్సరాలు కట్టుకుని నివాసం వున్న ప్రాంతాల్లో 75 వేలు ఇళ్లు వున్నాయి. కనీసం ఇంటి నెంబర్లు లేవు, ట్యాక్సు లేదు . దీని మీద అధికారులు లేని పరిస్థితిలో వసులు లేని పరిస్థితిలో 75 వేలు కుటుంబాలు గడుస్తున్నాయి. అంటె, అర్థం చేసుకోవాలి. మంత్రిగారు వున్నారు . మంత్రిగారు ఇమ్మిడియేట్‌గా చర్యలు తీసుకోవాలని కోరుచున్నాను. ఒక ఇంటినెంబరు లేదు. ట్యాక్సు లేదు. 75 వేల ఇళ్లు వున్నాయి. ఎంతో ఆదాయం ట్యాక్సు ద్వారా వస్తుంది. ప్రభుత్వం కూడా తెలుసుకోవలసిన అవసరం వుంది . ఇప్పుడు వున్న పరిస్థితుల్లో highest ఆదాయం వున్న constituency. 75 వేల ఇళ్లు ట్యాక్సు లేని పరిస్థితిలో, వసతులు లేని పరిస్థితిలో వున్నాయి. చర్య తీసుకోవాల్సిందిగా కోరుచున్నాను.

శ్రీ పి . మహేందర్ రెడ్డి (రవాణా శాఖ మంత్రి):- నోటు చేసుకున్నాను, పరిశీలిస్తాము అధ్యక్షా.....

11.15 ఉ. శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట): అమరవీరుల గురించి మాట్లాడడానికి మాకు అవకాశం ఇవ్వడం లేదు. మీరే సాయంత్రం వరకు మాట్లాడుకోండి, మేము ఇక్కడే నిలబడి ఉంటాం. మీరే సభను నడుపుకోండి.

మిస్టర్ ఛైర్మన్: కిషన్‌రెడ్డిగారూ, జీరో అవర్‌లో మీకు అవకాశం ఇస్తాను, దయచేసి అప్పుడు మాట్లాడండి.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: ఇప్పుడు అమరవీరుల మీద మాట్లాడమంటేనే మాట్లాడుతా .

శ్రీ నల్లాల ఓదెలు: అధ్యక్షా, సింగరేణి కాలరీస్ సంస్థ నాలుగు జిల్లాలలో వ్యాపించివుంది. సింగరేణి కాలరీస్ కార్మికుని కొడుకుగా వాళ్ల ఎదుర్కొంటున్న సమస్యలను ఈసభ ద్వారా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకరావడానికి నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. 120 సంవత్సరాల చరిత్ర గల సంస్థ సింగరేణి కాలరీస్. ఒకనాడు లక్షలాది ఉద్యోగాలు ఇచ్చింది ఈ సింగరేణి తల్లి . కానీ సమైక్యాంధ్ర పాలనలో ఉద్యోగాలు లేని పరిస్థితి, ఉద్యోగాలు కోల్పోయిన పరిస్థితి, డిస్‌మిస్ అయి ఇంట్లో ఉంటున్న పరిస్థితి, ఆకలిచావులకు గురవుతున్న పరిస్థితులు రావడం దురదృష్టకరం . అందులో భాగంగా ఒకవైపు డిస్‌మిస్ అయిన కార్మికులు, మరొకవైపు ప్రైవేటు, కాంట్రాక్ట్ కార్మికులు, ఇంకొకవైపు 14 సంవత్సరాల క్రితం విఆర్‌యస్ తీసుకుని ఇంట్లో ఉంటూ ఇబ్బంది పడుతున్నారు. వీళ్లకి విఆర్‌యస్ ఇచ్చిన పాపం నాటి యాజమాన్యం మరియు చంద్రబాబు నాయుడు గారిదే. 14 సంవత్సరాల నుంచి వారు పోరాటం చేస్తూనే ఉన్నారు . దాదాపు మూడు నెలల నుంచి నాలుగు జిల్లాలలో ఉన్న 11 డివిజన్లలో నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఇది ప్రధాన సమస్య. వాళ్ల సమస్యని ముఖ్యమంత్రిగారు పెద్ద మనసుతో అర్థం చేసుకుని పరిష్కారం చేస్తారని ఆశిస్తున్నాం . విఆర్‌యస్ తీసుకున్న వాళ్లు సుమారుగా 1700 మంది ఉన్నారు.

(ఈదశలో సభ్యులు శ్రీ జి. కిషన్‌రెడ్డితోబాటు మిగతా బిజెపి సభ్యులు వెల్‌లోకి వచ్చి బైఠాయించారు)

మిస్టర్ ఛైర్మన్: దయచేసి సభ్యులు వెళ్లి తమ సీట్లలో కూర్చోవాలని కోరుతున్నాను. మీకు అవకాశం ఇస్తాను.

శ్రీ నల్లాల ఓదెలు: 24 నెలల ముందుగా విఆర్‌యస్ తీసుకుంటే వారికి సంబంధించిన వ్యక్తులకు ఉద్యోగాలు ఇస్తామని ఆనాడు యాజమాన్యం, ప్రభుత్వాలు చెప్పడంతో ఆవిధంగా విఆర్‌యస్ తీసుకున్నారు. ఇప్పటివరకు 14ఏళ్లు గడచినా ఉద్యోగాలు ఇవ్వకపోవడంతో వాళ్లంతా రిక్షా కార్మికులుగా, కూలీలుగా బతుకుతూ దీన పరిస్థితుల్లో ఉన్నారు. తప్పనిసరిగా ఈ విషయాన్ని మానవీయ కోణంలో చూసి, తెలంగాణాని బంగారు తెలంగాణాగా మారుస్తామని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు కాబట్టి, 1700మంది నిరుద్యోగులకి ఉద్యోగాలు ఇవ్వాలని, ప్రైవేటు /కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేసి వాళ్లందరికీ న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావు: (వెల్‌లో కూర్చున్న బిజెపి సభ్యులను ఉద్దేశించి) మీకు మాట్లాడడానికి ప్రభుత్వం, స్పీకర్‌గారు అవకాశం ఇస్తారు, మీ మీ స్థానాలకు వెళ్లి మాట్లాడండి. ప్రశ్నలు వేసిన సభ్యులకు మొదట అవకాశం ఇవ్వడం ప్రభుత్వ విధానం . మీకు నిజంగా ఈ అంశం మీద చర్చించాలని ఉంటే కాలింగ్ అటెన్షన్ లేదంటే మరొక ఫార్మ్‌లో రండి, సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. We are not against it. ఈ సభలో బిజెపి కి అవకాశం ఇవ్వడానికి గౌరవ సభాపతి గారు ఎప్పుడూ ఎక్కడా వెనక్కి పోవడం లేదు. వాస్తవానికి మీరు ఎక్కువ సమయమే వినియోగించుకున్నారు. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చినంత మాత్రాన మీకు కూడా అదే విధంగా ఇవ్వాలని కోరడం భావ్యం కాదు. You have got enough opportunities in the House. బిజెపి కి అనేక అవకాశాలు ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం ఎక్కడా వెనక్కి పోవడం లేదు.

(ఈ సందర్భంలో టిడిపి మరియు కాంగ్రెస్ పార్టీల సభ్యులు కూడా లేచి తమ తమ సీట్లలో నిలబడ్డారు.)

కిషన్‌రెడ్డిగారూ, మీ సలహాలను రైటింగులో ఇవ్వండి, ప్రభుత్వం తీసుకుంటుంది. మీరు జీరో అవర్‌లో చెప్పదలుచుకున్న అంశం మీద మాట్లాడండి. స్పీకర్‌గారు మీకు అవకాశం ఇస్తున్నారు. You have enough opportunities to talk. స్పీకర్‌గారు మీకు అవకాశం ఇచ్చారు, దయచేసి సీటుకు వెళ్లి మాట్లాడవలసిందిగా కోరుతున్నాం. ఈ రకంగా ప్రతి సభ్యుడూ పట్టుబడితే స్పీకర్‌గారికి సభను నడుపుకోవడం కష్టమవుతుంది. స్పీకర్‌గారు సభని నడపాలంటే అందరూ సహకరించాలి. క్వశ్చన్స్ వేసిన సభ్యులు బాధపడుతున్నారు, పది ప్రశ్నలకు గాను రెండు ప్రశ్నలే వస్తే ఎలా అని బాధపడుతున్నారు. కనీసం ఐదారు ప్రశ్నలైనా టేకప్ చేయాలి కదా అని అడుగుతున్నారు. మా నియోజకవర్గ ప్రజలు ఎదురుచూస్తున్నారు, మాప్రాంత సమస్యలను మా ప్రతినిధులు ప్రశ్నల రూపంలో సభలో ప్రస్తావిస్తారని ఆశిస్తున్నారని అంటున్నారు. చర్చ జరగాలని కోరుకుంటున్నారు. ప్రశ్నలన్నీ రావాలంటే ఏమి చేయాలి, స్పీకర్‌గారు వాటిని త్వరత్వరగా పూర్తి చేయాల్సి ఉంటుంది. దయచేసి సహకరించాలని కోరుతున్నాను. సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. వెళ్లి కూర్చోండి, సభ

సజావుగా జరగడానికి సహకరించాల్సిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : కిషన్‌రెడ్డి గారూ, జీరో అవర్‌లో మీరు చెప్పదలుచుకున్న అంశాన్ని ప్రస్తావించవచ్చు. దయచేసి వెళ్లి మాట్లాడండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి: జీరో అవర్‌లో మాట్లాడం, కావాలంటే మమ్మలను సస్పెండ్ చేసి సభని నడుపుకోండి.

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా,మేము కూడా ఈ సభలో గత 15ఏళ్ల నుం౦ ఉంటున్నాం . ప్రతిపక్షాలకు గానీ, వేరే పార్టీలకు గానీ ఈవిధంగా అవకాశం ఇవ్వడం ఎప్పుడూ చూడలేదు. గత పది సంవత్సరాలలో సభ ఎన్ని రోజులు జరిగింది, ఏవిధంగా జరిగిందో చూడండి, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత సభ ఎన్ని గంటలు జరుగుతోందో రికార్డులు చూడండి. గౌరవ సభ్యులు ఈవిధంగా పట్టుపడుతూ అడగడం మంచి పద్ధతి కాదు. దయచేసి వెళ్లి కూర్చోమని విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: కిషన్ రెడ్డిగారూ, మీకు అవకాశం ఇస్తున్నాం, జీరో అవర్‌లో మీరు చెప్పదలుచుకున్న అంశాన్ని ప్రస్తావించండి. దయచేసి వెళ్లండి. .

(అంతరాయం)

(The BJP Members were still in the Well)

MR. SPEAKER: Now,Tea Break for ten minutes.

(The House, then adjourned at 11.23a.m. for tea )

**11.45 ఉ.** ( తేనీటి విరామానంతరం తిరిగి సభ గం.11.55ని. లకు సమావేశం అయినది. )

( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

## సభా కార్యక్రమము

మిస్టర్ స్పీకర్: మీకు అవకాశం ఇస్తాం, Please take your seats.

శ్రీ కె.చంద్రశేఖర రావు (ముఖ్యమంత్రి): అధ్యక్షా, భారతీయ జనతా పార్టీకి సంబంధించిన గౌరవ శాసన సభ్యులు అమరవీరులకు సంబంధించిన చర్చలో మాట్లాడేందుకు అవకాశం ఇవ్వలేదని కొంచెం మనస్తాపం చెందినట్లున్నారు. నేను ఒకటే మాట మనవి చేస్తున్నాను. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో భారతీయ జనతా పార్టీ పాత్ర కూడా చాలా అమోఘమైన పాత్ర. జాతీయ స్థాయిలో వాస్తవానికి చాలా అనుమానాలున్న సమయంలో ప్రస్తుతం కేంద్ర హోంశాఖా మాత్యులు మరియు అప్పుడు భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా ఉన్నటువంటి రాజ్‌నాథ్ సింగ్ గారిని నేను ప్రత్యేకంగా వెళ్లి కలిసినప్పుడు వారే దయతోని మొత్తం పార్టీని ఒప్పించి, మెప్పించి జాతీయ కార్యవర్గంలో తీర్మానం పాస్ చేయించి చాలా పెద్ద సహకారం అందించారు.

రాజ్యసభలో ఫైనల్‌గా బిల్ పాస్ అయ్యే సమయంలో కూడా శ్రీ అరుణ్‌జైట్లీ గారిని నేను ప్రత్యేకంగా వెళ్లి రెక్వెస్టు చేస్తే, కొన్ని సమస్యలున్నా వారు కూడా సహకరించారు. అక్కడ ఢిల్లీలోనే కాదు, అందరి సహకారం ఉంటేనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైంది. ఏ ఒక్కరితోనే రాలేదు. ఉద్యమకారులు ఉద్యమం చేసినా, జాతీయ స్థాయి రాజకీయాలు దానిని డెలివరి చేయాలి కాబట్టి అందులో భారతీయ జనతా పార్టీ పాత్ర కూడా చాలా అమోఘమైన పాత్ర, అది చరిత్రలో ఉంటుంది, దానిని ఎవరు కాదనలేరు.

ఇక్కడ స్థానికంగా జరిగినటువంటి అనేక ఉద్యమాలలో గౌరవనీయులు కేంద్ర మంత్రి వర్యులు శ్రీ బండారు దత్తాత్రేయ గారు కావచ్చు, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు శ్రీ జి. కిషన్ రెడ్డి గారు కావచ్చు. అనేక మంది మిత్రులు జేఏసిలో మాతోపాటు చాలా యాక్టీవ్ రోల్ తీసుకున్నారు. అమరవీరులకు సంబంధించినటువంటి విషయంలో డెఫినెట్‌గా వారు కావాలని కోరితే మళ్లీ ఒకసారి పదిహేను, ఇరవై నిమిషాలు రేపు పెట్టుకుందాం, చర్చ చేద్దాం. సంపూర్ణమైన న్యాయం వారికి జరగాలి. I go with that, I support that. దయచేసి నా రెక్వెస్ట్ గౌరవ సభ్యులు శ్రీ జి. కిషన్ రెడ్డి మరియు ఇతర బిజెపి మిత్రులకు మీరు మనస్తాపం చెందినట్లున్నారు. నేను పర్సనల్‌గా రెక్వెస్టు చేస్తున్నాను దయచేసి మీరు లేవండి మీ, మీ స్థానాలను అలంకరించండి. కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోదాం. అమరవీరులకు సంబంధించినటువంటిది ఏదైతే ఉందో దానిమీద తప్పకుండా చర్చ చేద్దాం మీరు కూడా అవకాశం తీసుకోండి. మీరు లేవండి దయచేసి, దానిని సంపూర్ణంగా చర్చిద్దాం. అధ్యక్షా, ధన్యవాదాలు.

(గౌరవ ముఖ్యమంత్రి గారి సలహామేరకు వెల్‌లో ఉన్న బిజెపి శాసనసభ్యులు శ్రీ జి. కిషన్ రెడ్డి మరియు ఇతరులు తమ స్థానాలకు వెళ్లి ఆశీనులయ్యారు. )

## అత్యవసర ప్రజా ప్రాముఖ్యం గల విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చుట( రూల్ 74)

## వరంగల్లు జిల్లా, ధర్మసాగర్ మండలం, రాంపూరు గ్రామంలో అసైన్డ్ భూముల దురాక్రమణ ను గూర్చి

MR. SPEAKER : Now let us take up matter under Rule 74.

12.00 మ.

جناب محمد محمود علی (Janab Mohd.Mahmood Ali): اسپیکر صاحب! ضلع ورنگل میں دھرم ساگر منڈل میں رام پور گاؤں ہے۔ اس رام پور گاؤں میں 423.23 ایکڑ سرکاری اراضی تھی جس میں سے 1971ء میں 106.01 ایکڑ اراضی سروے نمبر 144, 355, 339, 337 & 467 ان سروے نمبرس کی یہ زمین غریب لوگوں کو خاص طور سے ایس سی، ایس ٹی، بی سی، دلتوں کو الاٹ کی گئی تھی۔ اس میں سے 1992ء میں پھر سے industries کے لئے 94 ایکڑ 12 گنٹہ زمین سروے نمبر 134, 337 & 331 میں industries کے قیام کے لئے واپس لی گئی تھی۔ مگر اس وقت جب 94 ایکڑ زمین واپس لی گئی تو 84 ایکڑ زمین واپس لی، اور اس میں سے آٹھ ایکڑ، 39 گنٹہ جو دلتوں کی زمین تھی اس پر سری پونالا لکشمیا صاحب اور سری پونالا رام موہن صاحب کے قبضہ میں تھی۔ صاحب! یہ ایک violation ہے کہ جو زمین دلتوں کو دی جاتی ہے وہ نہ خریدی جا سکتی ہے اور نہ بیچی جا سکتی ہے۔ مگر سری پونالا لکشمیا صاحب اور پونالا رام موہن صاحب نے 8 ایکڑ 39 گنٹہ دلتوں کی زمین پر اس طریقے سے قابض تھے۔ انہوں نے اپنے بیان میں کہا کہ میں نے یہ زمین خریدی ہے، جبکہ یہ violation of Act ہے، کیونکہ دلتوں کی زمین کوئی نہیں لے سکتا۔ اس وقت ایم آر او صاحب نے پونالا لکشمیا صاحب کے نام پر نوٹس بھی جاری کی تھی کہ وہ سرکاری زمین ہے۔ Transfer of assignment of Sri Ponnala Lakshmaiah, Proprietor, Tirumala Hatcheries کے نام سے، انہوں نے وہاں پر Hatcheries اور پولٹری فارم قائم کیا تھا۔ جو زمین ایک بار دلتوں کو دی جاتی ہے اس کو خریدنا بہت بڑا جرم ہے، اس میں کسی کو بھی ہو سکتا ہے، چھ مہینے کی سزا بھی ہو سکتی ہے۔ اس کے باوجود 1987 میں نوٹس دی گئی تھی۔ ان لوگوں نے Tirumala Hatcheries کے نام سے ہائی کورٹ میں 1987 میں Writ Petition داخل کی، یہ W.P.No.15988 ہے، اور 1994 میں بھی کوئی فیصلہ نہیں ہوا۔ 1994 میں آخر کار ہائی کورٹ سے withdraw ہو گئے۔ withdraw ہونے کے بعد انہوں نے APIIC سے فوری طور پر اس زمین کو لینے کے لئے درخواست دی، اور ان کو APIIC کی جانب سے نوٹس دی گئی کہ ایک ہفتہ میں زمین خالی کی جائے، ورنہ آپ کا جو پولٹری شیڈ ہے، وہ منہدم کر دیا جائے گا۔ Tirumala Hatcheries والوں نے 1997ء میں ہائی کورٹ میں دوبارہ petition داخل کیا، لیکن اس کا بھی کوئی فیصلہ نہیں ہوا، مگر 19.10.2000 کو ہائی کورٹ نے پھر مسترد کر دیا۔ 03.07.2002 کو بھی کورٹ میں پھر petition داخل کیا، Petition No.1085/2002 - 2001 and 2002 میں بھی اسے مسترد کیا گیا۔ مگر 29.09.2004 کو جبکہ کانگریس پاور میں آ چکی تھی، کمشنر لینڈ ایڈمنسٹریشن نے ریاستی حکومت کو سفارشات کیں کہ 81 ایکڑ زمین جو APIIC کو دی گئی ہے وہ گورنمنٹ میں register کی جائے، جس کے اندر 81 میں سے 8 ایکڑ 39 گنٹہ Tirumala Hatcheries کی تھی اور باقی کی جو زمین تھی وہ باقی زمین APIIC کے حوالے کی جائے۔ حکومت نے یہ جی او جاری کیا تھا، اور اس کے ذریعہ 72 ایکڑ زمین APIIC کے حوالے کی گئی اور 8 ایکڑ 29 گنٹہ Tirumala Hatcheries کے نام پر registration کی گئی جو سراسر غلط تھا۔ وہ زمین اپنے political pressure کے طریقے سے حاصل کی گئی تھی۔ اس کے خلاف Tirumala Hatcheries والوں نے بھی اس زمین کو industries کے لئے استعمال کرنے کا وعدہ کر کے لیا تھا، انہوں نے اس زمین پر کوئی industry نہیں بنائی، کسی کو روزگار نہیں دیا۔ APIIC والوں نے پھر 2009, 2012 اور 2013 میں بھی Tirumala Hatcheries کو نوٹس جاری کی۔ انتظامیہ industry قائم کرنے میں ہمیشہ ناکام رہا۔ 16.07.2013 کو بھی APIIC کے ہدایت دینے کے بعد Tirumala Hatcheries کو RC منسوخ کرنے کے لئے حکومت کی جانب سے نوٹس دی گئی۔ پھر 2014ء میں بھی دوبارہ نوٹس دی گئی۔ اس زمین پر ناجائز قبضہ، دلتوں سے زمین خریدنا، یہ سراسر Act کے خلاف ہے، اس کی ہم سخت مذمت کرتے ہیں۔

శ్రీ ఎ. ఇంద్రకరణ్‌రెడ్డి (నిర్మల్): అధ్యక్షా, మంత్రిగారు ఉర్దూలో సమాధానం చెప్పారు. మాకు సరిగ్గా అర్థం కాలేదు. మాకు ఈ భూముల విషయంలో అనేక సందేహాలు, అనుమానాలు ఉన్నాయి. దయచేసి తెలుగులో చెపితే బావుండేదని కోరుతున్నాము. వరంగల్ జిల్లా ధర్మసాగర్ మండలం రాంపూర్ గ్రామం సర్వే నెం. 337, 339 లలో ప్రభుత్వ భూమిని దళితులకు అసైన్డ్ చేసిన విషయం వాస్తవమేనా? పూర్తి వివరాలు తెలుపగలరని కోరుతున్నాము. హైకోర్టు ఆదేశాలకు భిన్నంగా ఏపిఐఐసిని ఈ భూమిని పొన్నాల లక్ష్మయ్యకు ఇవ్వవద్దని చెప్పినా, అప్పటి ప్రభుత్వం ఆయనకే ఇస్తూ ఆదేశాలు ఇచ్చిన మాట వాస్తమేనా? కలెక్టరు, ఆర్డీవో ప్రతిపాదించిన ధర కన్నా చాలా తక్కువ ధరకు పొన్నాలకు భూమిని అప్పగించిన విషయం వాస్తవమేనా? ఆ భూమిని పొన్నాలకు కేటాయించడం వల్ల దాని వెనుక ఉన్న భూమికి దారిలేకుండా పోయిందా? ఫలితంగా ఆ భూమిని ఎవరికీ కేటాయించలేకపోతున్న మాట నిజమేనా? మంత్రిగారు చెప్పిన సమాధానంలో రాంపూర్ భూములు ప్రభుత్వానివేనని, అసైన్డ్ అని చెప్పారు. కానీ, అదే భూమి పొన్నాల కబ్జాలో ఉన్నట్లు కూడా చెప్పారు. అట్టి ఆ భూమిని పొన్నాల కబ్జా చేశారా? అసైన్డ్ భూముల చట్టాలను ఉల్లంఘించారా? చట్టాలను ఉల్లంఘించినప్పుడు ఆంధ్రప్రదేశ్ అసైన్డ్ లాండ్ పిఓటి యాక్ట్ 1971 ఏం చెపుతున్నది. ఈ యాక్టుకు విరుద్ధంగా ప్రభుత్వం ఇచ్చిన జీవో నెం.221, తేది.19-02-2005 చట్టబద్ధమేనా? ఇంకా ధర్మసాగర్ మండలంలో అసైన్డ్ భూములు ప్రభుత్వ ఏపిఐఐసి భూముల విషయంలో అనేక అవకతవకలు జరిగాయని తెలుస్తోంది. దీనిపై నిజానిజాలు తేల్చడానికి సభాసంఘం వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతోంది.

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, గౌరవసభ్యులు దీనిని పూర్తిస్థాయిలో అర్థం చేసుకోలేదన్నారు కనుక మీరు అనుమతిస్తే నేను దీనిని తెలుగు భాషలో చెప్పడానికి ప్రయత్నం చేస్తాను. గౌరవసభ్యులు శ్రీ ఇంద్రకరణ్‌రెడ్డిగారు అడిగినటువంటి ప్రశ్నకు సమాధానం "అవునండీ." ఇది రాంపూర్ గ్రామంలో ధర్మసాగర్

మండలంలో 106.01 ఎకరాల భూమిని భూమి లేనటువంటి 128 మంది దళిత బలహీన వర్గాలకు ఈ భూమిని అసైన్ చేయడం జరిగింది. అయితే, ఎవరెవరికి ఎంత భూమిని ఇచ్చారనే వివరాలను తెలుపమని అన్నారు. ఈ వివరాలు చాలా పెద్దగా ఉన్నాయి. ఇవన్నీ కూడా 1971వ సంవత్సరంలో అప్పటి మండల రెవెన్యూ అధికారి గ్రామంలోని నిరుపేద దళితులకు అసైన్ చేసిన వివరాలు. మీద్వారా వీటిని గౌరవసభ్యుడికి పంపిస్తాను.

వారు అడిగిన దానిలో రెండవ ప్రశ్న, దీనిపై హైకోర్టుకు వెళ్లిన మాట వాస్తవమేనా, ఏమి జరిగిందని వారు అడిగారు. 1987వ సంవత్సరంలో శ్రీ పొన్నాల లక్ష్మయ్యగారు, శ్రీ పొన్నాల రామ్మోహన్‌లు హైకోర్టులో రిట్ పిటిషన్ నెం. 15988/1987 ద్వారా ఒక case వేయడం జరిగింది. ఇది ఆ రిట్ పిటిషన్ కాపీ. ఆ తరువాత ఇదే రిట్ పిటిషన్‌ను వారు విత్‌డ్రా చేసుకున్నారు. The order reads: The Petitioner is permitted to withdraw the Writ Petition and the "Stay" already granted is extended for a further period of six weeks. There shall be no order as to cost.

అంటే, వారే హైకోర్టులో పిటిషన్ వేశారు. తరువాత, వారు విత్‌డ్రా చేసుకోవడం జరిగింది. అయితే, 1987వ సంవత్సరంలో పిటిషన్ వేసి 1994వ సంవత్సరంలో ఈ పిటిషన్‌ను హైకోర్టులో ఉపసంహరించుకున్నారు. తరువాత, 1997వ సంవత్సరం, అక్టోబర్ 25వ తేదీన ఏ.పి.ఐ.ఐ.సి. సంస్థ శ్రీ పొన్నాల లక్ష్మయ్యగారికి, వారి భూములను వారం రోజులలోపు ఖాళీ చేయాలని, లేనట్లయితే కూల్చివేతలు చేపడతామని నోటీసులు జారీచేయడం జరిగింది. ఈ నోటీసులకు వ్యతిరేకంగా తిరిగి శ్రీ పొన్నాల లక్ష్మయ్యగారు హైకోర్టులో రిట్ పిటిషన్ నెం. 29319/1997 దాఖలు చేయడం జరిగింది. ఇది ఆ రిట్ పిటిషన్. ఈ రిట్ పిటిషన్‌ను హైకోర్టు తేది. 19.10.2001న కొట్టివేయడం జరిగింది. The provision of transfer of assigned lands — ఈ విషయంలో, హైకోర్టు చాలా స్పష్టంగా ఏమి చెప్పిందంటే, "No landless poor shall transfer any assigned land and no person shall acquire the assigned land either by purchase or by gift or by lease or by mortgage or by exchange or otherwise." అని చెబుతూ హైకోర్టు ఏమందంటే, "The manifest intention of the Legislature is to save the landless poor persons from the clutches of rich and the resourceful, who deprived them of the precious title to the small plots of land assigned to them by the Government, which alone provided them occupation and the source of livelihood. The presence of the expression and shall be deemed never to have been transferred in sub section (1) of Section 3 is the unmistakable indication that the Legislature intended to invalidation of transfer of the land respectively also.

Finally, the Writ Petition is accordingly dismissed. No Order as to cost".

శ్రీ పొన్నాల లక్ష్మయ్యగారు ఈ భూమిని నాకే ఉంచాలని హైకోర్టుకు పోతే, దళితుల భూమిని, అసైన్ చేసినటువంటి భూమిని తీసుకోవడానికి వీలులేదు, చట్టం అనుమతించదు, లెజిస్లేచర్‌లో వచ్చిన చట్టానికి ఇది పూర్తి వ్యతిరేకమని చెప్పి హైకోర్టు ఉత్తర్వును ఇచ్చింది. దీనిపై మళ్లీ హైకోర్టులో అప్పీలుకు వెళ్లారు. రిట్ అప్పీల్ నెం.1085/2002 ద్వారా తిరిగి శ్రీ పొన్నాల లక్ష్మయ్యగారు కోర్టులో అప్పీలు చేశారు. ఈ అప్పీలును కూడా తేది. 03.07.2002న హైకోర్టు కొట్టివేయడం జరిగింది. ఈ రిట్ అప్పీలును హైకోర్టు కొట్టివేయడమేగాక, శ్రీ పొన్నాల గారిని మరియు వారి న్యాయవాదిని చివాట్లు కూడా పెట్టింది. వాస్తవాలను దాచి మీరు పక్కదారి పట్టించి తిరిగి హైకోర్టు యొక్క సమయాన్ని వృథాచేశారని చెప్పి హైకోర్టు చివాట్లు పెడుతూ, ఈ భూమిని మీకు ఇవ్వడం జరగదని స్పష్టంగా రిట్ అప్పీలును కూడా హైకోర్టు తిరస్కరించడం జరిగింది. దీనిలో చాలా వివరంగా ఉంది, మీరు చదవమంటే కూడా నేను చదువుతాను. "The grounds now argued by the Learned Counsel for the Appellant are hit by Doctrine of Res judi cata**.** The present Writ Petition is not maintainable in law. On that short ground the Writ Petition is liable to be dismissed. In that view of the matter the writ Appeal is also liable to be dismissed. And we hold that the Writ Petition is not maintainable and is liable to be dismissed for suppression of material facts as opined by the Learned Single Judge. In the Affidavit filed in support of the present Writ Petition No.20319/97, the Appellant for the reasons best known to him did not disclose the dismissal of Writ Petition No.8089/88 and the eviction notice issued by the Mandal Revenue Officer, Dharmasagar Mandal. Accordingly, the writ Appeal is dismissed with no order as to costs."

రిట్ అప్పీలును కూడా హైకోర్టులో తిరస్కరించినటువంటి విషయం. ఆ తరువాత, ఇది 2002వ సంవత్సరంలో తిరస్కరించబడింది. ఆ తరువాత 2004వ సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందనే విషయం మనందరికీ తెలుసు. శ్రీ వై.యస్.రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రి అయ్యారు. శ్రీ పొన్నాల లక్ష్మయ్యగారు ఆ మంత్రివర్గంలో భారీనీటిపారుదల శాఖామంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. తేది. 29.9.2004 నాడు సి.సి.ఎల్.ఏ. గారు మొత్తం 81.13 ఎకరాల భూమిని ఏ.పి.ఐ.ఐ.సి. సంస్థకు అప్పగిస్తూ దానిలో శ్రీ పొన్నాల గారికి చెందిన తిరుమల హ్యాచరీస్ సంస్థకు 8.39 ఎకరాల భూమిని అప్పగించాలని ప్రతిపాదించారు. దానిమీద ప్రభుత్వం జీవో నెం.221, తేదీ. 19-02-2005 నాడు జీవో విడుదల చేయడం జరిగింది. ఈ జీవోలో 72.14 ఎకరాల భూమిని ఏపిఐఐసికి, అదేవిధంగా సర్వే నెం.337, 339లో 8.39 ఎకరాల భూమిని ఏపిఐఐసి ద్వారా తిరుమల హేచరీస్‌కు కేటాయించమని ఆ జీవోలో పేర్కొనడం జరిగింది. ఈ జీవో ప్రకారంగా ఏపిఐఐసి 2005, జూలై 7వ తేదీన తిరుమల హేచరీస్‌కు భూమిని అప్పగించడం జరిగింది. భూమిని కేటాయించే సందర్భంలో కుదుర్చుకున్నటువంటి ఒప్పందంలోని షరతులను పాటించనందుకు, ఏపిఐఐసి 2007, జూలై 7న నోటీసులు జారీ చేసింది. అయినా, తిరుమల హేచరీస్ యాజమాన్యం పట్టించుకోలేదు. 2009, 2012, 2013లో ఏపిఐఐసి నోటీసులు ఇస్తూ వచ్చింది కానీ, తిరుమల హేచరీస్ పట్టించుకోలేదు. వారికి కేటాయించిన భూమిలో పరిశ్రమలను స్థాపించలేదు. దీంతో తిరుమల హేచరీస్‌కు కేటాయించినటువంటి భూ కేటాయింపులను రద్దు చేయాలని ఏపిఐఐసిని ఆదేశిస్తూ, అప్పటి ప్రభుత్వం 2013, జూలై 16వ తేదీన ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన తరువాత ఏపిఐఐసి వరంగల్‌లో ఉన్నటువంటి జోనల్ మేనేజర్‌గారికి నోటీసులు ఇచ్చినప్పటికీ, వారు ఆ రోజు ప్రభుత్వంలో మంత్రిగా ఉండడం వల్ల అది అమలుకాలేకపోయింది. ఇప్పటికీ, ఆ నోటీసులు అదేరకంగా వరంగల్ జోనల్ మేనేజర్ దగ్గర ఆ భూమిని స్వాధీనం చేసుకోవడానికి పెండింగులో ఉన్నాయి. ఇక గౌరవ సభ్యులు మూడవ ప్రశ్న వేశారు. అందులో చాలా తక్కువకు నీటి ధరలను నిర్ణయించారని, ఇందులో చాలా పక్షపాత వైఖరి చూపించారని గౌరవ సభ్యులు అడగడం జరిగింది. అదును అధ్యక్షా. ఈ ధర విషయంలో కూడా పొన్నాల లక్ష్మయ్యగారి పట్ల అప్పటి ప్రభుత్వం ఎంతో ఉదారంగా వ్యవహరించింది.

12.15 మ.

ఈ విషయంలో పొన్నాల లక్ష్మయ్యగారి పట్ల అప్పటి ప్రభుత్వం చాలా ఉదారతతో వ్యవహరించింది. ఆ ల్యాండ్ గురించి వరంగల్‌లో ఉండే వారికి ఐడియా ఉంటుంది. ఆ భూమి వరంగల్ - హైదరాబాద్ జాతీయ రహదారిని ఆనుకొని ఉంటుంది. దాని మార్కెట్ విలువ కోట్ల రూపాయలు ఉంటుంది. పొన్నాల లక్ష్మయ్యగారికి 2005లో ఈ భూమి అప్పగించినప్పుడు మార్కెట్ ధర ఎకరానికి రూ.7 లక్షల నుండి రూ.10 లక్షలు ఉండేది. కాని వారికి ఆ రోజున ఎకరానికి రూ.25,500లకే కేటాయించడం జరిగింది. ఆ భూమిని ఎకరానికి ఆర్‌డిఓగారు రూ.50,000లు నిర్ణయించగా, కలెక్టరుగారు లక్ష రూపాయలకు ఇవ్వాలని నిర్ణయించారు. దాని మీద ఎమ్ఆర్ఓగారు కూడా ఎకరానికి లక్ష రూపాయల చొప్పున తీసుకోవాలని ప్రభుత్వానికి సిఫారసు చేశారు. ఎవరు ఎన్ని రకాలుగా చెప్పినప్పటికీ, ఫైల్ సెక్రటేరియట్‌కు వచ్చిన తరువాత పొన్నాల లక్ష్మయ్యగారు మంత్రి అయిన తరువాత అన్నీ మారిపోయి, ఎకరానికి రూ.25,500ల చొప్పున సుమారు 9ఎకరాల కేటాయిస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఏపిఐఐసికి ఇచ్చిన భూమికి 12 శాతం వడ్డీతో సహా కట్టమన్నారు. ఏపిఐఐసి దగ్గర నుండి 12 శాతం వడ్డీ ముక్కు పిండి వసూలు చేశారు. కాని పొన్నాల లక్ష్మయ్యగారికి వడ్డీ లేకుండా తక్కువ ధరకు కేటాయించారు. ప్రభుత్వంలో ఉన్న మంత్రిగారు - పొన్నాల లక్ష్మయ్యగారి మీద ఎందుకంత ఉదారత? వారి మీద ప్రభుత్వానికి అంత ప్రేమ ఎందుకు?

గౌరవ సభ్యులు ఈ కేటాయింపులు అడ్డదిడ్డంగా జరిగినట్లు ఉన్నాయన్నారు. పొన్నాల లక్ష్మయ్యగారికి ఇచ్చిన భూమి వెనుక ఏపిఐఐసికి చెందిన భూమి నాలుగైదు ఎకరాలు ఉంది. దానికి దారి లేకపోవడం వల్ల అది నిరుపయోగంగా తయారైంది. ఇంద్రకరణ్ రెడ్డిగారు మాట్లాడుతూ మంత్రిగారికి ఆ భూమి కేటాయించడం వల్ల నాలుగైదు ఎకరాలకు దారి లేకుండా పోయిందన్నారు. ఇదంతా ఆదరాబాదరగా చట్టాలను ఉల్లంఘించి, ముందు వెనుక ఆలోచించకుండా కబ్జా చేసిన భూమికి ఆనాటి ప్రభుత్వం చట్ట బద్ధత కల్పించింది. చట్టాలను ఉల్లంఘించి ఏపిఐఐసి భూమికి దారి లేకుండా పొన్నాల లక్ష్మయ్యకు భూమి కేటాయించిన మాట వాస్తవం . ఆ విధంగా ఆయన ఎంత కబ్జా చేశారో అంత భూమికి చట్టబద్ధత కల్పించారు. ఆ భూమికి దారి లేకపోవడం వల్ల ఏపిఐఐసి వారు వెనుక ఉన్న భూమిని ఎవరికీ కేటాయించలేకపోతున్నారు. కబ్జా చేసిన భూమి సుమారు 9 ఎకరాలైతే , నాలుగైదు ఎకరాల భూమిని ప్రభుత్వం నష్టపోయింది.

ఈ భూమి విషయంలో అసైన్డ్ ల్యాండ్ యాక్ట్‌ను ఉల్లంఘించారా, చట్టపరంగా వారు ఏ శిక్షకు అర్హులు, ప్రభుత్వం ఏరకమైన చర్యలు తీసుకుంటుందని గౌరవసభ్యులు అడిగారు. పొన్నాల లక్ష్మయ్యగారు అసైండ్ ల్యాండ్ యాక్ట్‌ను ఉల్లంఘించిన మాట నిజం, పరిశ్రమల స్థాపన కోసం ఎపిఐఐసి ద్వారా భూములు కేటాయించడం సహజం . పొన్నాల లక్ష్మయ్యగారి విషయంలో అది జరగలేదు. ఆ భూమి దళితులకు అసైన్డ్ చేసిన భూమి. దానిని వారు కబ్జా చేసి, దానికి చట్టబద్ధత కల్పించడం కోసం ఈ తతంగం అంతా నెరపడం జరిగింది తప్ప పరిశ్రమల స్థాపన కాని ఉద్యోగాల కల్పన కాని ఏమీ చేయలేదు. వారు నిబంధనలను, చట్టాలను ఉల్లంఘించారు. దళితుల భూములను వారు కొనుక్కోవడం జరిగింది. వరంగల్ కలెక్టరుకు 26.5.1995న ఆ భూమిని తాను కొన్నానని, చట్టాన్ని ఉల్లంఘించిన విషయాన్ని స్వదస్తూరితో ఒక అఫిడవిట్ వ్రాసి సబ్మిట్ చేశారు. అసైండ్ భూములు కొనవద్దని చట్టం చెబుతుంది. దళితుల భూములు కొన్నుకున్న వారు, దక్కించుకున్న వారు, పేర్లు మార్చినా సంబంధిత రిజిస్ట్రేషన్ చేసిన అధికారులు కూడా శిక్షార్హులే. 1983వ సంవత్సరంలో ఆ భూమి తన కబ్జాలో ఉందని, 1995 మే 26వ తేదిన వరంగల్ కలెక్టరుకు పెట్టిన పిటిషన్‌లో కూడా పేర్కొన్నారు. రాంపూర్ గ్రామానికి చెందిన దళిత సోదరులు కొంగా సాహెబ్‌గారు, కొంగా ఐలయ్యగారు, కొంగా కొమురయ్యగారు, ఆల్వాల్ మల్లయ్యగారు, మునగాల కనకమ్మగారికి చెందిన సర్వే నెం .339లోని 5.36 ఎకరాలు, సర్వే నెం .337లోని మునగాల రాములుకు చెందిన భూమి 20 కుంటలు, మునగాల వెంకటరత్నం గారికి చెందిన భూమి 2.20 ఎకరాలు, గుంటూరు కాశయ్యగారికి చెందిన భూమి 1.20 ఎకరాలు కొనుగోలు చేసినట్లు పొన్నాల లక్ష్మయ్యగారు తన అఫిడవిట్‌లో చెప్పడం జరిగింది. అప్పటికే ఆయన ఒక టర్మ్ మంత్రిగా పని చేశారు. వారు బాగా ఉన్నతమైన చదువులు చదివి, అమెరికాలో ఉద్యోగం చేసి, అమెరికా నుండి వచ్చిన వ్యక్తి, మంత్రిగా పని చేసిన వ్యక్తి తనకు తెలియక కొనుక్కున్నానని అంటే ఎలా?

శ్రీ కె. వెంకట రెడ్డి (నల్గొండ)ః అధ్యక్షా, మంత్రిగారు మావైపు చూస్తూ మాట్లాడడమెందుకు? వారు ఎవరిని అడుగుతున్నారు. ఆయన చెప్పే వ్యక్తి సభలో లేరు.

శ్రీ టి. హరీష్‌రావుః పొన్నాల లక్ష్మయ్యకు చట్టాలు తెలియవా, అర్థం కావా అని అడుగుతున్నాను. పొన్నాల లక్ష్మయ్యగారికి తాను మంత్రిగా ఉన్నాననే ధైర్యం అధ్యక్షా. ప్రభుత్వంలో ఉన్న తనను ఎవరేమి చేస్తారులే అనే భావన. దళితుల నుండి అక్రమంగా కొనుగోలు చేసిన భూమిని సక్రమం చేసుకోవడానికి కలెక్టరుగారికి పిటిషన్ పెట్టడం, రెండు సార్లు హైకోర్టుకు వెళ్లడం, అప్పటి ప్రభుత్వాన్ని ఇన్‌ఫ్లూయెన్స్ చేసి జిఒలు తెచ్చుకోవడం, తక్కువ ధరకు కొనడం, మిత్తీ లేకుండా చేసుకోవడం మొదలైన ప్రయత్నాలు ఎన్నో చేశారు. ఎపిఐఐసి చాలా నిక్కచ్చిగా వ్యవహరించింది. ఎపిఐఐసికి ఇవ్వడమే తప్పు. దాని మీద కూడా చర్చ జరగాలి. అసైన్డ్ ల్యాండ్ అలా ఇవ్వవచ్చా? 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పొన్నాల లక్ష్మయ్యగారికి అవకాశం వచ్చింది. ఆయన హైకోర్టుకు వెళ్లడానికి ముందు ఎమ్ఆర్ఒ – ధర్మసాగర్‌గారు అసైన్డ్ ల్యాండ్ కబ్జాలో ఉండడానికి వీలులేదని అన్నారు. ఆయన మంత్రి కావడం వల్ల అతని పంట పండింది. నేను చెప్పిన దానిలో ఏదైనా ఒక్క తప్పుంటే దేనికైనా సిద్ధం అధ్యక్షా.

SRI MALLU BHATTI VIKRAMARKA: Speaker sir, I am on a Point of Order.

MR. SPEAKER: What is your Point of Order?

SRI MALLU BHATTI VIKRAMARKA: Sir, I want to quote from Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly. Page No.126 – Rule No.320 - “No allegation of a defamatory or incriminatory nature shall be made by a member against any person unless the member has given intimation to the Speaker and also to the Minister concerned.” సభలో లేని వ్యక్తుల గురించి చెప్పడం, ఆయనకు చెప్పుకోవడానికి అవకాశం లేని వ్యక్తి పేరు తీసుకొని పదే పదే చెప్పి ఆయనను డీఫేమ్ చేస్తూ మాట్లాడడం సభ నిబంధనలు ఒప్పుకోవు. తప్పనిసరిగా ఆ పేరును తొలగించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః ఫ్లోర్ పర్మిషన్ తీసుకొని మాట్లాడుతున్నారు.

శ్రీ కె. జానారెడ్డి (నాగార్జునసాగర్)ః అధ్యక్షా, గౌరవసభ్యులు తెలిపిన విధంగా ఒక వ్యక్తి చేసిన అంశం, ఆ వ్యక్తికి సంబంధించి మొత్తం ఏదో తప్పు చేశాడనేటువంటిది సరి కాదు. వాస్తవంగా ఆ వ్యక్తి ప్రభుత్వాన్ని రెక్వెస్ట్ చేయవచ్చు. ఇది ప్రభుత్వం చేసిన చర్య. ప్రభుత్వం చేసిన దానిలో ఏదైనా చట్ట విరుద్ధంగా ఉందా? ప్రభుత్వం చట్టబద్ధమైన విషయాలను ఉల్లంఘించిందా? ఆయన చట్టాన్ని ఉల్లంఘించారా? ప్రభుత్వం ఉల్లంఘించిందా? ఆ విషయంలో ప్రభుత్వం ఏమి చేయాలేది మాట్లాడాలి తప్ప పదే పదే ఆ వ్యక్తి పేరు తీసుకుంటే, ఆ వ్యక్తిని ఎండగట్టడం ప్రభుత్వానికి ఉన్నట్టుగా భావించవలసి వస్తుంది.

12.30 ప. అప్పుడు ఏ విధంగా ప్రభుత్వంలో ఉల్లంఘనలు జరిగాయి? ఉల్లంఘనలు జరిగిన తరువాత ఆ ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి? ఇప్పుడు రూల్స్ ప్రకారం, చట్టం ప్రకారం ఏమి చెయ్యాలి? కేవలం ఈ అంశానికి పరిమితం అయితే మంచిదని మీ ద్వారా ప్రభుత్వాన్ని విన్నవిస్తున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, వారు లేవనెత్తిన విషయంలో, there is no public interest involved in this case. మా భట్టి విక్రమార్క గారు లేచి మాట్లాడుతుంటే, దళితుల భూమిని, ప్రభుత్వం కాపాడే ప్రయత్నం చేస్తుంది కాబట్టివారు అభినందిస్తారేమో అనుకున్నాను. గత పదేళ్లుగా దళితుల భూమి అన్యాక్రాంతం అయిన విషయాన్ని గుర్తించి ఈ ప్రభుత్వం దానిని వెలుగులోకి తీసుకొచ్చి, దళితుల భూమిని తిరిగి ఇచ్చే ప్రయత్నం చేస్తుంటే పెద్దలు భట్టి విక్రమార్క గారు ప్రభుత్వాన్ని అభినందిస్తారని అనుకున్నాను కాని ఈ విధంగా ఒక వ్యక్తిని కాపాడే ప్రయత్నం చేయడం దురదృష్టకరం అధ్యక్షా.

(ఈ సందర్భంగా శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారిచే అంతరాయం)

మీరేమి తప్పు చేసారని నేను అనడం లేదు. దళితుల భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి.

(అంతరాయం)

నేను కంప్లీట్ చేసాకా స్పీకర్ గారు విక్రమార్క గారికి మాట్లాడడానికి అవకాశం ఇస్తారు. జానారెడ్డి గారు అన్నారు. ఇక్కడ ప్రశ్న డైరెక్ట్‌గా వారి మీదే వచ్చింది కాబట్టి మేము వారి పేరు చెప్పవలసి వచ్చింది. ఇప్పుడు నేను ప్రత్యేకంగా చెబుతున్న అంశం కాదు. పొన్నాల గారు, వరంగల్ కలెక్టరేట్ ఎదురుగా, నేను దళితుల భూములను కొన్నాను అని అన్నారు. దానికి సంబంధించిన పిటీషన్‌ని చదివి వినిపించాను. పొన్నాల గారు, నేను ఈ భూములను కొనుకున్నాను, ఈ భూములను రెగ్యులరైజ్ చెయ్యండి అని మూడు సార్లు హైకోర్టుకు వెళ్తే, హైకోర్టు సదరు పిటీషన్‌ని డిస్మిస్ చేసిన విషయాన్ని నేను చదివి వినిపించాను. పొన్నాల గారికి, అప్పటి ప్రభుత్వం జీఓ జారీ చేసింది. ఏపిఐఐసికి మిత్తితో డబ్బు కట్టమని, పొన్నాల గారికి మిత్తి లేకుండా డబ్బు కట్టమని జీఓలో ఉన్న విషయాన్నే చెప్పాను. అంతే తప్ప నేనేమి కొత్తగా చెప్పలేదు. నేను కొత్తగా చెప్పి ఉంటే నన్ను తప్పు పట్టవచ్చు. ప్రశ్నకు సమాధానం చెప్పే క్రమంలో జీఓలను కోట్ చేసాను. పొన్నాల లక్ష్మయ్య గారు అని జీఓలో రాసి ఉంది, అందువల్ల నేను వారి పేరును ప్రస్తావించక తప్పలేదు. వారి పేరు లేకుండా నేను ప్రస్తావించి ఉంటే నన్ను తప్పు పట్టవచ్చు. వారి పేరు ప్రతి జీఓలో, ప్రతి కాగితంలో ఉంది. ఆ రోజు ప్రభుత్వం ఏర్పడగానే, కబ్జా చేసిన దళితుల భూమిని రెగ్యులరైజ్ చేసుకోడానికి, ఏపిఐఐసి అనే ముసుగు తగిలించి, ఆ ఫైలుకు రెక్కలను తెప్పించారు. ఆ ప్రాంత దళితులు, ఇప్పుడు వరంగల్ ఎం.పి అయిన కడియం శ్రీహరి గారు పోరాటం చేశారు. కడియం శ్రీహరి గారు స్వయంగా దళిత నాయకులు, వారు ఆ రోజు పోరాటం చేశారు. ఆ ధర్నాలో భాగంగా, కడియం శ్రీహరితోబాటు దాదాపు 63 మంది దళితులపై కేసులు పెట్టారు. ఇది ఎఫ్ఐఆర్. దళితుల భూమిని దళితులకే ఇప్పించాలి. పొన్నాల లక్ష్మయ్య గారు వారి కుటుంబ సభ్యులతో, ఈ దళితుల భూమిని కబ్జా చేశారు. ఈ భూమిని వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకొని, దళితుల భూమిని దళితులకు ఇవ్వాలని ఆరోజు ధర్నా చేసి, ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చిన దానిలో భాగంగా, కడియం శ్రీహరితోబాటు, 63 మంది దళితులపై కేసులు పెట్టారు. ఎఫ్ఐఆర్ నం. 118/2007, డేటెడ్ 12.10.07, పోలీస్ స్టేషన్ ధర్మసాగర్ అధ్యక్షా. ఈ భూమిని దళితులకే తిరిగి ఇవ్వాలని, పొన్నాల లక్ష్మయ్య గారికి కేటాయించవద్దని రాంపూర్ గ్రామ పంచాయతీ కూడా తీర్మానం చేసింది. ఆ దళితులు కాళ్ల చెప్పులు అరిగేలా న్యాయం కోసం ఇంకా తిరుగుతూనే ఉన్నారు. వారు ఇంకొక మాట చెప్పడం జరిగింది. ఈ అసైన్డ్ ల్యాండ్ యాక్ట్ ఏమి చెబుతుందని అడిగారు. అది చెప్పే ముందు ఇంకొక మాట అధ్యక్షా. పొన్నాల లక్ష్మయ్య గారికి కేటాయించిన భూములు తక్కువ ధరకు కేటాయించారని, పక్షపాత ధోరణి చూపించారని, ప్రభుత్వంలో వారు ఉండడం వల్ల ఈ విధంగా జరిగిందని కాగ్ కూడా తప్పు పట్టింది. ప్రభుత్వానికి నష్టం జరిగింది, ఏపిఐఐసికి ఒక విధంగా కేటాయించారు, పొన్నాల లక్ష్మయ్య గారికి మరొక విధంగా కేటాయించారని కాగ్ తప్పు పట్టింది. ఇది కాగ్ నివేదిక.

(అంతరాయం)

తమ్ముడూ సంపత్ కుమార్, ఇది దళితుల భూమి. నేను మాట్లాడుతున్నది ఈ 8 ఎకరాల 30 కుంటల భూమి గురించే కాదు. లక్షలాది ఎకరాల పేదలకిచ్చే భూమి ఈ రకంగా కబ్జాల పరువుతుంటే దానిని కాపాడడానికి మనం ఈ సభ ద్వారా మంచి నిర్ణయం తీసుకుందాం. ఎక్కడెక్కడ అసైన్డ్ భూములకు సంబంధించి ఈ విధంగా కబ్జాలు జరిగాయో, వాటిని దళితులకు ఇప్పించడానికి మా తమ్ముడు సంపత్ గారు ముందుకు వస్తాడని నేను ఆశిస్తున్నాను. మా ఆవేదనను మీరు అర్థం చేసుకోండి.

అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇంద్రకరణ్ రెడ్డి గారు ల్యాండ్ అసైన్డ్ యాక్ట్ ఏమి చెబుతుంది, ఏ రకమైన శిక్ష విధించవచ్చు, చట్టం ఏమి

చెబుతుందని వారు అడగడం జరిగింది. ఇది ల్యాండ్ అసైన్‌మెంట్ యాక్ట్ లాస్ ఇన్ ఆంధ్రప్రదేశ్ బుక్. దీంట్లో పేజ్‌నం. 326 పేరాగ్రాఫ్ (7) లో ఏముందంటే అధ్యక్షా. "Whoever acquires any assigned land in controvention of the provisions of Sub sec 2 of Sec.3, shall be punished with an imprisonment which may extend to six months or with fine which may extend to Rs.10,000 or with both."

ఆరు నెలల వరకూ జైలు శిక్షగాని, పదివేల రూపాయల వరకూ జరిమానా కాని లేదా రెండు గాని విధించవచ్చని మన చట్టం చెబుతుంది. ఇదే చట్టంలో ఇంకొక మాట ఉంది. ఇక్కడ ఇంకొక విషయం కూడా మనవిచెయ్యాలి. 2007లో ఇదే శాసనసభలో ఒక చర్చ జరిగింది. ఇడుపులపాయ అసైన్డ్‌ల్యాండ్స్‌కు సంబంధించి ఇదే హౌస్‌లో పెద్ద చర్చ జరిగింది. సబ్జెక్ట్ టు కరెక్షన్ అధ్యక్షా. నాకు ఎందుకో గుర్తు వచ్చింది, చిన్న ప్రొవిజో యాడ్ అయ్యింది 2007లో. నాకు అది చూస్తే గుర్తు వచ్చింది. ఎందుకు యాడ్ అయ్యిందంటే, అప్పుడు చట్టంలో చిన్న మార్పును తీసుకురావడం జరిగింది రాజశేఖర రెడ్డి గారు. ఐఎంజి భూములపై చర్చ జరిగుతున్న సందర్భంలో ఇడుపులపాయ భూముల్లో దళితుల భూమి ఉందని, ఆ భూమిని వెంటనే తిరిగి దళితులకు ఇచేస్తున్నామని రాజశేఖరరెడ్డి గారు అన్నారు. ఆ క్రమంలో ఇంకొక నిర్ణయం తీసుకున్నారు. సబ్జెక్ట్ టు కరెక్షన్ అధ్యక్షా. 15 రోజులు, మూడు నెలలు అని టైం ఇస్తూ, ఈ లోగా ఈ రాష్ట్రంలో ఇంకా ఎవరైనా, దళితుల భూములలో కబ్జా ఉన్నట్లయితే, ఆ భూములను దళితులకు అప్పగించండి లేనట్లయితే ఆ అధికారులపై, కబ్జాలో ఉన్నటువంటి వారిపై, ఆరు నెలల జైలు శిక్ష, పదివేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని చట్టాన్ని, ఇదే సభలో అప్పటి ముఖ్యమంత్రి గారు తీసుకురావడం జరిగింది. అప్పుడు పొన్నాల లక్ష్మయ్య గారు మంత్రిగా ఉన్నారు, ముఖ్యమంత్రి గారి పక్కనే ఉన్నారు. ముఖ్యమంత్రి గారే భూమిని సరెండర్ చేశారు, చట్టాలు తెచ్చారు. ఆ రోజే పొన్నాల లక్ష్మయ్య గారు మేల్కొని వారు కూడా సరెండర్ చేసి ఉంటే ఈ ఇష్యూ వచ్చేది కాదు కదా. కాని అలా జరగలేదు. ఇప్పుడు ఏమి చెయ్యాలి? I am concluding. పెద్దలు జానారెడ్డి గారిని మాట్లాడమనండి. జానారెడ్డి గారు, భట్టి విక్రమార్క గారు, సంపత్ కుమార్ గారు, మీరే చెప్పాలి. దళితుల భూమిని దుర్వినియోగం చేసిన వారికి, అక్రమంగా కబ్జా చేసిన వారికి ఏవిధమైన శిక్ష వేద్దాం? ఆరు నెలల జైలు శిక్ష విధించమని, పది వేల రూపాయల జరిమానా విధించమని చట్టం చెబుతుంది. ఎట్లా చేస్తే మంచిది? శిక్ష వేద్దామా, శిక్ష వెయ్యకుండా వదిలేద్దామా? యాక్ట్‌ప్రకారం, వాస్తవంగా ఈ భూమిని ఒకసారి అసైనీ దగ్గర నుండి ఎవరైనా కొన్నా, ఆ భూమిని అసైనీకే ఇవ్వాలి, వారికే అవకాశం ఇవ్వాలి, వారికే ప్రయారిటీ ఇవ్వాలి. ఆ భూమిని ఏపిఐఐసికి ఇవ్వడం, ఇటు తీసుకురావడం కరెక్ట్ కాదు. ఫైనల్‌గా వారినే చెప్పమనండి. హౌస్ కమిటీ వేయమని గౌరవ సభ్యులు అడుగుతున్నారు. మనం చట్టాలను చేస్తున్నాం. ఆ చట్టాలు అధికారంలో ఉన్నటువంటి వారికి, పలుకుపడి ఉన్నటువంటి వారికి చుట్టాలుగా మారితే ఈ సభకు ఏమి గౌరవం ఉంటుంది, ఈ చట్టాలకు ఏం గౌరవం ఉంటుంది? ఈ చట్టాలను కఠినంగా అమలుచేయనట్లయితే రేపు ఈ రకంగానే ఉంటుంది. మనం చేసిన చట్టాలు మన కళ్ల ముందే ఉల్లంఘనకు గురవుతుంటే చూస్తూ ఊరుకుందామా లేక కఠినంగా శిక్ష ఇద్దామా? ఏ రకంగా నిర్ణయం తీసుకోవాలి? కళ్ల ముందు అరటిపండు వొలిచినట్లు గా, జరిగినవి మీకు వివరించాను. ఈ విషయంలో ఏ రకమైన నిర్ణయం తీసుకుందాం?

(ట్రెజరీ బెంచ్‌ల నుండి అంతరాయం)

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, వారిని తరువాత మాట్లాడమనండి. మాట్లాడానికే సభలోకి వచ్చాం. ఇప్పుడు ఈ కాగితం వచ్చింది. దాంట్లో అభ్యంతరం లేదు. అసైన్డ్ భూముల విషయంలో చట్టం ఉంది, అది అతిక్రమిస్తే శిక్ష ఉంది. వారు చదివినవన్నీ మాకు తెలుసు. ఆయనే అప్లికేషన్ పెట్టుకున్నాడనే సంగతి మనకు అర్థం అవుతుంది. అది తెలియకుండా తీసుకోవడం జరిగింది.

(అంతరాయం)

అవన్నీ తరువాతి అంశాలు. మీ దగ్గర ఉన్న కాగితాలను బట్టే తెలుస్తుంది. దాంట్లో ఇంక చర్చించవలసిన అవసరం లేదు.

**12.45 మ.** అసైన్డ్ భూమిని ఎవరైనా ఆక్రమించుకున్నా, పట్టా చేసుకున్నా లేదంటే ఇంకొకటి చేసినా దానికి ప్రభుత్వపరంగా ఎటువంటి గుర్తింపు ఉండదు. గౌరవ మంత్రిగారు చెప్పిన విషయాలు వాస్తవమే. కానీ అసైన్డ్ భూమిని ప్రభుత్వం తరువాత స్వాధీనం చేసుకొని APIICకి హ్యాండోవర్ చేసిన తరువాతనే APIIC నుంచి సదరు సభ్యుడు కొనుగోలు చేయడం జరిగింది. అందువల్ల మొదటి విషయం సదరు సభ్యుడికి వర్తిస్తుందా లేదా అనేది ప్రభుత్వం ఆలోచన చేయాలి. APIIC నుంచి భూమిని కొనుగోలు చేయడం సక్రమమా, అక్రమమా అనేది ఇంకొక అంశమైనప్పటికీ కొనుగోలు జరిగిపోయింది కాబట్టి అసైన్డ్ భూమి గురించి పొన్నాల లక్ష్మయ్య గారికి సంబంధం లేదు.

శ్రీ టి. హరీశ్‌రావుః అధ్యక్షా, గౌరవనీయులు జానారెడ్డి గారు మాట్లాడుతూ అసైన్డ్ భూమిని కబ్జా చేసుకున్న మాట వాస్తవం, ఆ కబ్జా చేసుకున్న భూమిని ప్రభుత్వం తీసుకొని APIICకి అప్పగించడం జరిగింది. ఆ తరువాత APIIC ద్వారా పొన్నాల లక్ష్మయ్య గారికి భూమి కేటాయించడం జరిగిందని చెప్పారు. పెద్దలు జానారెడ్డి గారిని చిన్న క్లారిఫికేషన్ చెప్పాలని అడుగుతున్నాను. ఎందుకంటే వారికున్నంత అనుభవం నాకు లేదు. వారి రాజకీయ జీవితమంత వయసు కూడా నాది కాదు. ఈ సభలో ఉన్న అందరు సభ్యుల కంటే కూడా ఎక్కువ కాలం మంత్రిగా పనిచేశారు కాబట్టి పెద్దలు జానారెడ్డి గారే సదరు విషయం గురించి క్లారిఫై చేయాలి. యాక్టు గొప్పదా, ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ గొప్పదా? ఆరోజు ప్రభుత్వం ఈ శాసనసభలో చేసిన చట్టానికి విరుద్ధంగా జి.ఓ ఇవ్వడం జరిగింది. యాక్టు ప్రకారం ఒకసారి దళితులకు కేటాయించిన భూమిని కబ్జా చేస్తే ఆ భూమిని తిరిగి దళితులకే ఇవ్వాలి తప్ప దానిని ఎట్టి పరిస్థితులలో సదరు వ్యక్తికి ఇవ్వడానికి వీలు లేదని ఉన్నది. ఆరోజు APIICకి ప్రభుత్వం డైరెక్టుగా ఇవ్వలేదు. ఆ జి.ఓలో ఏమున్నదంటే పొన్నాల లక్ష్మయ్య గారికి ఇవ్వకుండా APIICకి ఇస్తూ, అదే భూమిని పొన్నాల లక్ష్మయ్య గారికి ఇవ్వమని చెప్పింది. అందువల్ల యాక్టు గొప్పదా, యాక్టుకు విరుద్ధంగా ప్రభుత్వం జి.ఓ ఇస్తే అది చెల్లుబాటు అవుతుందా, కాదా అనే విషయం చెప్పాలి. నాకు తెలిసినంతవరకు నాకున్న పరిమితమైన పరిజ్ఞానంతో యాక్టే గొప్పది. యాక్టుకు విరుద్ధంగా జి.ఓ ఇస్తే అది చెల్లదు. Let him clarify.

శ్రీ కె. జానారెడ్డిః అధ్యక్షా, యాక్టు ప్రకారమే ఎవరమైనా వ్యవహరించాలి. ఒకవేళ యాక్టులో ఏదైనా అమెండ్‌మెంటు ఉంటే దాని ప్రకారమే వ్యవహరించాలి. సదరు సభ్యుడు అసైన్డ్ భూమిని కబ్జా చేశారని నేను అనలేదు. ఏ రూపంలోనో ఆయన ఆ భూమిని ఆధీనంలోకి తీసుకున్న మాట వాస్తవం. అది వారి దగ్గర పట్టా ఉన్నదని అనుకొని కొనుగోలు చేశారో లేదంటే అసైన్డ్ భూమి అని తెలిసి కూడా కొనుగోలు చేశారో లేదంటే పట్టా అవుతుందని కొనుగోలు చేశారో అన్నది పక్కన పెడదాం. ఇదంతా అవగాహన వచ్చిన తరువాత కలెక్టర్‌కు, ఆర్డీఓకు అప్లికేషన్ పెట్టుకొని తిరిగి ఏ విధంగానైనా ఆ భూమిని వారికి అప్పజెప్పమన్న విషయం కూడా మీరే సభకు తెలియజేశారు.

కానీ ఆ తరువాత జరిగిన విషయాన్ని కూడా మీరు గమనించాలి. 29 సెప్టెంబర్, 2004న సిసిఎల్ఏ గారు మొత్తం 81.13 ఎకరాల భూమి అంటే ఆయన స్వాధీనంలో ఉన్న భూమిని కూడా అప్పగిస్తూ ఏపిఐఐసికి అప్పజెప్పింది. అసైన్డ్ భూములు గానీ ఇతర భూములు గానీ ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం తీసుకోవచ్చు. దాని ప్రకారం ప్రభుత్వం 81 ఎకరాల భూమిని స్వాధీనపర్చుకొని అందులో 8 ఎకరాల 30 గుంటలు పొన్నాల లక్ష్మయ్య గారికి అలాట్ చేసింది. అలాట్‌మెంట్ చేసిన భూమికి ఒక ధరను నిర్ణయించింది, దాని వివరాలు కూడా ఇందాకనే సభలో చెప్పారు. పొన్నాల లక్ష్మయ్య గారు APIIC నిర్ణయించిన ధరకే సదరు భూమిని కొనుగోలు చేశారు. ఒకసారి కొనుగోలు చేసిన తరువాత అక్కడికి ఇష్యూ పూర్తయిందని అర్థం. కానీ ఆ తరువాత ఆ భూమిని కొన్ని షరతులతో ప్రభుత్వం అతనికి అమ్మింది. ఆ షరతుల ప్రకారం కంపెనీ ఏర్పాటు చేశారా లేదా అనేది ఇక్కడ ప్రధానాంశం. షరతుల ప్రకారం కంపెనీని ఏర్పాటు చేయలేదని ప్రభుత్వం కూడా ఎప్పటికప్పుడు అలర్ట్ చేస్తూనే నోటీసులు కూడా జారీ చేసింది. ఇక్కడ ముఖ్యమైన అంశమేమిటంటే షరతుల ప్రకారం అమలు చేశారా? ఒకవేళ షరతుల ప్రకారం అమలు చేయకపోతే ఇప్పుడేం చేయాలి? ప్రభుత్వమిచ్చిన షరతులను ఇన్ని రోజులలో పూర్తి చేయమని వినియోగదారుడికి ఏమైనా అవకాశమిద్దామా? ఒకవేళ అది వీలు కాకపోతే ప్రభుత్వం ఇష్టం కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం ఏం ఆలోచన చేస్తున్నదో మంత్రిగారు చెబితే బాగుంటుందని నా ఉద్దేశం.

శ్రీ టి. హరీశ్‌రావుః అధ్యక్షా, ఇది లక్షలాది ఎకరాల దళితుల భూమికి సంబంధించినది. ఇవ్వాళ మనం తీసుకోబోయే నిర్ణయం వేలాది ఎకరాల దళితుల భూములను కాపాడే ప్రయత్నం కాబట్టి ఇది చాలా ముఖ్యమైన అంశం. Let us not only talk about Ponnala Lakshmaiah garu, but. ఇవ్వాళ మనం తీసుకోబోయే కఠినమైన నిర్ణయం ఈ రాష్ట్రంలో దళితుల భూములను కబ్జా చేసిన కబ్జాదారుల పట్ల ఒక అంకుశంలాగా, ఒక కఠినమైన నిర్ణయం తీసుకోవలసిన అవసరమున్నది. ఈరోజు కేవలం ఒక వ్యక్తి గురించి మాట్లాడుతున్న సందర్భం కాదు. ఈ సభలో చేసే చట్టాలు మొత్తం అధికారంలో ఉన్న వారికి, బడా బడా పెద్దలందరికీ చుట్టాలుగా మారుతున్న పరిస్థితులను మనం మార్చాల్సిన అవసరమున్నది. ఈ సభలో చేసిన చట్టాలకు గౌరవం పెంచాల్సిన అవసరమున్నది. ఇటువంటి సందర్భంలో దీనిమీద ఎంత చర్చ జరిగినా మాకు అభ్యంతరం లేదు. ఎందుకంటే ఇది వేలాది, లక్షలాది మంది దళితుల భూమికి సంబంధించిన అంశం.

పెద్దలు జానారెడ్డి గారు మాట్లాడుతూ యాక్టే గొప్పది, యాక్టుకు విరుద్ధంగా ఏదైనా నిర్ణయం తీసుకుంటే యాక్టులో చట్ట సవరణ చేయాల్సి ఉంటుందని చెప్పారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం యాక్టుకు విరుద్ధంగా తీసుకున్నది. కానీ దానికి చట్ట సవరణ ఏదీ

జరగలేదు. అందువల్ల there ends the matter అనే ప్రశ్న ఉత్పన్నం కాదు. ఆ జి.ఓ ఇవ్వడమే యాక్టుకు విరుద్ధం. యాక్టుకు భిన్నంగా ఇచ్చారు కాబట్టి ఆ జి.ఓనే చెల్లుబాటు కాదు. దళితుల భూమిని కబ్జా చేశారన్నది వాస్తవం. యాక్టును అధిగమించారు. చట్ట విరుద్ధంగా ఈ నిమిషానికి కూడా వారు కబ్జాలో ఉన్నారనే విషయం మనకు అర్థమైనప్పుడు ఇంకా జాప్యం చేయడం కరెక్ట్ కాదు. ఇది దాస్తే దాచేది, దాటవేస్తే దాటవేయగలిగింది కాదు. అందువల్ల దీని గురించి ఒక మంచి నిర్ణయం తీసుకుందాం. భవిష్యత్తులో కూడా ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండే విధంగా నిర్ణయం తీసుకుందాం.

పొన్నాల లక్ష్మయ్య గారికి సదరు భూమి కేటాయించొద్దు, ఇవ్వొద్దని ఏపిఐఐసి ప్రభుత్వానికి ఉత్తరం రాసింది. తేది. 21.12.2002న అప్పటి మేనేజింగ్ డైరెక్టర్ గారు ఒక ఉత్తరం రాశారు. "The Corporation after taking over Acs.81.08 Government land from Revenue authorities on 15.11.1985 got Lay-out plan sanctioned by the Director of Town and Country Planning and developed IDA Rampur investing huge funds. If any piece of land is taken back from APIIC, it would affect the Lay-out plan of IDA Rampur and further the extent of open area green space earmarked in the Lay-out plan cannot be considered for allotment in favour of M/s. Tirumala Hatcheries Private Limited. Further the individuals illegally purchased assigned lands from poor harijans and they are also not eligible for allotment of Government land and they cannot be considered for assigning Government land to the detriment of development of industries of IDA Rampur." .ఇది నేను చెప్పడం లేదు. అప్పటి ఏపిఐఐసి మేనేజింగ్ డైరెక్టర్ గారు చెప్పిన ప్రకారం దళితుల భూమిని వారు కబ్జా చేశారు, దళితులకిచ్చిన భూములను కబ్జా చేసిన వ్యక్తులకు ఈ భూమినివ్వడం కరెక్ట్ కాదు, ఇది ఇవ్వడం వల్ల మా లేఅవుట్ మొత్తం అఫెక్ట్ అవుతుంది. లేఅవుట్లో ఇబ్బందులొస్తాయని చెప్పారు. వారు చెప్పినట్లుగానే నిజంగానే ఇబ్బందులొచ్చాయి. అప్పటి ప్రభుత్వం ఏపిఐఐసి మేనేజింగ్ డైరెక్టర్ గారు రాసిన ఉత్తరాన్ని కాదని ఇవ్వడం వల్ల సదరు భూమికి వెనకనున్న మూడు, నాలుగు ఎకరాల భూమికి దారి లేకుండా వృథా అయిపోయింది. దీనిని కాగ్ కూడా తప్పు పట్టింది. దళితులకిచ్చిన భూమిని కబ్జా చేయడం కరెక్ట్ కాదని ఏపిఐఐసి చెప్పినప్పటికీ ఆ ప్రభుత్వం ఎందుకిచ్చిందంటే అప్పటి ప్రభుత్వంలో పొన్నాల లక్ష్మయ్య గారు భాగస్వామి కాబట్టే వారికి ఇవ్వడం జరిగింది.

పెద్దలు జానారెడ్డి గారు ఇంకొక విషయాన్ని కూడా గమనించాలి. అప్పటి ప్రభుత్వం ఏపిఐఐసి మేనేజింగ్ డైరెక్టర్ గారికి ఒక లెటర్ రాసింది. "I am therefore directed to inform that you should process for cancellation of the allotment of said land on account of violation of conditions of Agreement Sale Deed, executed in favour of M/s. Thirumala Hatchers Private Limited since the land was allotted by APIIC"..ఇది ప్రభుత్వం ఏపిఐఐసి మేనేజింగ్ డైరెక్టర్‌కి ఇచ్చిన ఆదేశం. ఏపిఐఐసి మేనేజింగ్ డైరెక్టర్ వరంగల్ జోనల్ మేనేజర్ గారికి తేది. 22.07.2013న సదరు భూమిని వెనక్కి తీసుకోమని రాసిన ఉత్తరం. తేది 08.10.2013న తక్షణమే భూమిని స్వాధీనపర్చుకోమని రాసిన రెండవ ఉత్తరం. ఆ తరువాత తేది. 27.03.2014 ఎన్నికల కంటే కొద్ది రోజుల ముందు తక్షణమే పొన్నాల లక్ష్మయ్య గారి భూమిని హ్యాండోవర్ చేసుకోమని ఏపిఐఐసి మేనేజింగ్ డైరెక్టర్ వరంగల్ జోనల్ మేనేజర్ గారికి రాసిన మూడవ ఉత్తరం. మరి జోనల్ మేనేజర్ గారు ఎందుకు సదరు భూమిని హ్యాండోవర్ చేసుకోలేకపోయారు? అప్పటి ప్రభుత్వంలో ఆ జిల్లాలో వారు మంత్రిగా ఉన్నారు కాబట్టే కబ్జా చేసిన భూమిని హ్యాండోవర్ చేసుకోలేదు.

ఏపిఐఐసి పరంగా క్యాన్సిలేషన్ తీసుకోవడం ఒకటైతే ఇక్కడ ముఖ్యమైన నిర్ణయం ఏమిటంటే బేసిక్‌గా యాక్టుకు విరుద్ధంగానే ఈ భూమిని పొన్నాల లక్ష్మయ్య గారికి కేటాయించారు. ఇది నేను చెప్పడం కాదు, యాక్టు చెబుతున్నది, ఏపిఐఐసి మేనేజింగ్ డైరెక్టర్ కూడా చెప్పారు. అసైన్డ్ యాక్టును ఉల్లంఘించి ఈ భూమిని కేటాయించారు, ఈ నిమిషానికి కూడా ఆ భూమి దళితులకే చెందాల్సిన అవసరమున్నది. దళితుల భూమి దళితులకిద్దామా వద్దా? వారు దళితుల భూమిని కొనుగోలు చేశానని చెప్పడం కూడా నేరమే. ఒక వ్యక్తి ఆ భూమిని కొనుగోలు చేయడమే నేరం. అప్పటి ప్రభుత్వంలో రాజశేఖర్ రెడ్డి గారు ఈ సభలోనే నిర్ణయం తీసుకున్నారు. ఫలానా తేదీ నుంచి ఫలానా తేదీ లోపల దళితుల భూములను ఎవరైనా కొనుగోలు చేసి ఉంటే అటువంటి భూములను తిరిగి ప్రభుత్వానికి అప్పజెప్పాలని చెప్పారు. ఒకవేళ ఎవరైనా వాపస్ చేయకపోతే వారిని

కఠినంగా శిక్షిస్తాం, జైల్లో పెడతామని చట్టం చేశారు. అటువంటి చట్టాన్ని అమలు చేద్దామా వద్దా అనేది చెప్పాలి?

శ్రీ తాటి వెంకటేశ్వర్లు (అశ్వారావుపేట): అధ్యక్షా, అసలు సంబంధిత ప్రశ్నను సభలోకి తీసుకొచ్చింది నేను. సభ వాయిదా వేసిన తరువాత నేను బయటికి వెళ్లి మా కార్యకర్తలతో మాట్లాడేలోపు సభ తిరిగి ప్రారంభమైంది. రాజశేఖర్‌రెడ్డి గారు ఆరోజు ముఖ్యమంత్రిగా ఉండి ఎవరైనా దళితుల భూములను కొనుగోలు చేసినా, కబ్జా చేసినా వెంటనే వాటిని తిరిగి ఇవ్వాలనే చట్టం చేశారు. ఇవ్వాళ దళితుల భూములను ఆక్రమించుకున్నారని ఒప్పుకున్నారు కాబట్టి కచ్చితంగా కబ్జా చేసిన వారు ఎంతటివారైనా సరే కఠినమైన చర్యలు తీసుకోవాలి. దళితులకు చెందిన భూమిని కబ్జా చేసింది కేవలం మనం చర్చించుకునే 8 ఎకరాల భూమి మాత్రమే కాదు. ఇందాక నాకు వచ్చిన సమాచారం ప్రకారం హన్మకొండ మండలం తిమ్మాపురం గ్రామంలో జక్కుల ఉద్దీన్ అనే వ్యక్తి రెండు వందల ఎకరాల భూమిని కబ్జా చేశారని మా దృష్టికి వచ్చింది.

1.00 మ. 200 ఎకరాల భూమిని కూడా పెద్దలు చాలా మంది కబ్జా చేశారు. ఇలాంటి భూములను ప్రభుత్వం తక్షణమే స్వాధీనం చేసుకుని, తెలంగాణా ప్రభుత్వం SC,ST, లకు మూడు ఎకరాలు భూమి ఇస్తామన్నారు . ఇలాంటి భూములను స్వాధీనం చేసుకుని, ఎంత పెద్దవారు అయినాసరే, సభాసంఘాన్ని వేసి ఖచ్చితంగా దళితులకు జరిగినటువంటి అన్యాయాన్ని , భవిష్యత్తులో ఇటువంటి అన్యాయం జరుగకుండా ఈ సభా సంఘాన్ని వేయాలని డిమాండు చేస్తున్నాను.

శ్రీమతి కొండా సురేఖ (వరంగల్-ఈస్ట్):- అన్ని ఆధారాలతో గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకు రావడం జరిగింది. అలాట్‌మెంటు, ఎమెండ్‌మెంటుకు వ్యతిరేకంగా జరిగిందని ప్రూఫ్‌తో తీసుకు వచ్చారు . కాబట్టి, తప్పనిసరిగా దళితులకు సంబంధించిన భూమిని తిరిగి వారికి అప్పగించాల్సిన అవసరం దృష్టిలో పెట్టుకుని, సభాసంఘాన్ని వేయాలని రిక్వెస్టు చేస్తున్నాను.

శ్రీ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి (జనగాం):- అధ్యక్షా, మొదటగా సభా సంఘాన్ని వేయాలన్నది నూటకి నూరు పాళ్లు జరగాలి. దళితులకు సంబంధించిన భూమి ఇప్పటి వరకు లీగలా, ఇల్లీగలా అనేది, సభలో చర్చ జరిగింది . ప్రతిపక్షనాయకులు జానారెడ్డిగారు ఏక్టు గురించి, నాటి జీవోల గురించి పూర్తిగా చర్చించడం జరిగింది. అదికాకుండా, సర్వే నెంబరు 337లో 4-33 ఎకరాలు , 339/5లో 23 గుంటలు,339/6 లో 37 గుంటలు ఇదికాకుండా ఇంకా 30 గుంటల భూమి మొత్తం కలిపి ఆయన దాదాపు 7 ఎకరాలు అదనంగా నాజాయిజ్ కబ్జా పెట్టి దళితులను బెదిరించి, పోలీసులతో కేసులు పెట్టించి, లోపల వేయించారు . చట్టం మీద, రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన వ్యక్తిగా, తెలిసిన వ్యక్తిగా, మంత్రిగా చేసిన వ్యక్తిగా, చట్టాలను చుట్టాలుగా మార్చుకోవాలో తెలుసు. దళితులకు అన్యాయం చేసినట్లుగా పూర్తిగా సభకు అర్థం అయింది. తెలుగు దేశం నాయకులుగాని, ఆల్‌పార్టీ వారు, సిపిఎమ్, CPI నాయకులు ఆ భూమి దళితులకు చెందేటట్లు చేయాలి. సభా సంఘాన్ని వేయాల్సిందే. ముక్తకంఠంతో చేయాలి . రాజ్యాంగం మీద ప్రమాణం చేసినదానిని అవమానపరచినట్లు వుంది . దరఖాస్తు ఎలా పెట్టారు పొన్నాల లక్ష్మయ్యగారు . ఆయన నేరస్తుడు, శిక్షార్హుడు. సభా సంఘాన్ని వేయాల్సిందే.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- 74 లో సిగ్నెటరీస్‌కు మాత్రమే అనుమతి ఇవ్వడం జరిగింది. జానారెడ్డిగారి పేరు తీసుకున్నారు కాబట్టి, ఇచ్చాము.

శ్రీ ఇ. దయాకరరావు:- ఇది ఇంపార్టెంటు ప్రశ్న. వెళ్లి పొమ్మంటె వెళ్లిపోతాము . ఇది ఏమి పద్ధతి సార్..........

శ్రీ టి.హరీష్‌రావు:- మాకు అభ్యంతరం లేదు . స్పీకరుగారు ఎలా నిర్ణయిస్తే అలా, అభ్యంతరం లేదు . It is left to you.

మిస్టర్ స్పీకర్ :- ఇది స్పెషల్ కేసు. ఇంకొకరికి ఇచ్చేది లేదు . దయాకరరావుగారు మాట్లాడండి, రామచంద్రరావుగారు, మీకు ఇస్తాను.

శ్రీ ఇ. దయాకరరావు:- స్పీకర్‌సార్, ఇది చాలా ఏళ్ల తరబడి పోరాటం చేశారు . అక్కడి ప్రజలు పోరాటాలు చేశారు . తెలుగుదేశం పార్టీ , టిఆర్ఎస్ వారు చాలా కేసుల పాలు అయ్యారు . డా. రాజయ్యగారికి కూడా తెలుసు . ముత్తిరెడ్డిగారికి తెలుసు. జిల్లా ప్రజలకు తెలుసు. అది దళితుల భూమి అని అంతా ఒప్పుకున్నారు. దానిపై ఏ చర్య తీసుకున్నా సపోర్టు చేయడానికి సిద్ధంగా వున్నాం.తెలుగు దేశం పార్టీవారు కేసుల పాలయ్యారు . ఎన్నో కేసులు పెట్టారు . నిన్న ఒకకేసు కొట్టివేశారు . ఇంకా 10 కేసులు వున్నాయి. ఇది చాలా విలువైన భూమి, వరంగల్ ప్రక్కనే, అనుకుని వుంది. వరంగల్ మండలంలో రాంపూర్ గ్రామం వుంది. వరంగల్‌కు మూడు కిలోమీటర్ల దూరంలో వుంది, దీని వెనక చాలా విలువైన భూమి వుంది. ప్రక్కనే హన్మకొండ మండలంలో 200 ఎకరాలు వుంది . పెద్ద మనుష్యులు చాలా మంది ఈ పార్టీవారు (కాంగ్రెసు పార్టీ నుద్దేశించి)

మొత్తం ఆక్రమించుకున్నారు . రోజా పత్రికల్లో పతాక శీర్శికలో వస్తున్నది .

(అంతరాయం)

ఇది జక్‌లుద్దీన్ భూమి, 200 ఎకరాల భూమి. ఎస్‌సిలు కబ్జాలో వున్న లాండు ఎస్సైన్డ్ భూమి. ఇందులో కొంత సీలింగు భూమి కూడా వుంది . దయచేసి, అది కూడా గవర్నమెంటు తేసేయాలని ప్రయత్నం చేసింది .. నోటీసులు ఇచ్చారు. అక్కడ మండల్ కాంప్లెక్సుకు కూడా శంకుస్థాపన చేశారు . ఆ లాండును ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించుకున్నారు . బాధ్యత ప్రభుత్వం మీద వుంది . చట్టం చేసుకున్నారు. 200 ఎకరాలు వుంది . ఒక ఎకరం 5 కోట్లు విలువ గలిగిన భూమి. ఇది వరంగల్ చుట్టూ వుంది. ప్రభుత్వం తీసుకుని ఎవరికి ఇచ్చినా పర్వాలేదు. ఈ భూమిపై సభాసంఘాన్ని, దేనికైనా వేయండి? మేము సపోర్టు చేయడానికి సిద్ధంగా వున్నాము. తెలుగుదేశం పార్టీ డిమాండు చేస్తున్నది

శ్రీ సిహెచ్. రామచంద్రారెడ్డి (ఖైరతాబాద్):- ప్రభుత్వం, రాజ్యాంగాన్ని రచించి, భారతదేశానికి అందచేసింది. ఈరోజు దళితులపై జరుగుతున్నటువంటి అన్యాయాన్ని, దళితుల భూముల గురించి చర్చిస్తున్నాము . ఎంత సిగ్గు చేటు, తల దించుకోవాల్సిన పరిస్థితి వుంది. అధికారంలో వుండి, మంత్రిగా వుండి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో అధికారంలో వుండి, స్వయాన బాధ్యత వున్న ముఖ్యమంత్రిగారు హండ్ ఓవర్ చేసిన భూములు.. ఒకసారి కాదు, రెండు, మూడుసార్లు కోర్టు తిరస్కరించింది. కోర్టులు కాదు అన్న తరువాత కూడా ఆ రకంగా వుంది. దళితుల భూమి స్వాదీనం చేసుకుని, పబ్బం గడుపుకుంటున్నారు . ప్రజలకు సేవ చేస్తున్నారా? ఆస్తులను పెంచుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారా? ఇది ప్రశ్నగా మిగులుతుంది. స్వయానా వరంగల్లు జిల్లాలో వున్న గౌరవ శాసనసభ్యుడు దయాకరరావు చెప్పారు . 200 ఎకరాలు తిమ్మాపూర్ అనే గ్రామంలో , హన్మకొండ మండలంలో ఎకరాకు 5 కోట్ల విలువ వుంది. ఈ భూమిని కబ్జాచేశారు. ప్రభుత్వ పాలసి ఏమిటి? చర్య తీసుకోండి. ప్రభుత్వం ఆ భూములను స్వాధీనం చేసుకోవాలి . ఎవరికి అయితే 1971లో 106 ఎకరాలు వారికి ఇవ్వడం జరిగిందో, వారికి వెంటనే ఇవ్వాలి . ఇందులో ఒక తిరకాసు వుంది . 106 ఎకరాలు పంచితే, 1982లో సర్వెనెం . 144,137,3339 లో, 94.12 ఎకరాలు భూమి, స్వాధీనం చేసుకుంది అన్నారు. 106 ఎకరాల నుంచి 94 ఎకరాలు అయింది. 1985 లో 81.13 ఎకరాలు స్వాధీం చేసుకుని APIIC కి అప్పగించారు . ఇంచుమించు 9 ఎకరాలు ఎక్కడ పోయింది. అర్థం కావడం లేదు . 106 నుంచి ఏరకంగా ఒక వ్యక్తికి ఈ భూమిని ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్నాడు? కోర్టులో తిరస్కరించిన తరువాత ఆ రకంగా APIIC కి ఫలానా భూమి,8.39 ఎకరాలు ఇవ్వండిని ఎ రకంగా చెప్పారు . అసలు ప్రజల గురించి మనం సేవ చేస్తామని, ప్రజల గురించి ఆలోచిస్తామని ప్రమాణం , రాజ్యాంగం మీద ప్రమాణం చేసినటువంటి మంత్రులు ఈ రకంగా చేస్తే, ప్రజల గోడు వినే వారు ఎవరు? వారిని ఎవరు కాపాడతారు? ముఖ్యంగా హరిజనులను, గిరిజనులను ఎవరు కాపాడతారు? ఈ సమస్యపై హౌసు కమిటిని వేయాలనుకుంటె అభ్యంతరరం లేదు . కాని, మీ ప్రభుత్వం పాలసి ఎమిటి? భూమిని స్వాధీనం చేసుకోవాలి . 1971లో ఎలాటు చేశారు . 40 సంవత్సరాల నుంచి హరిజనులు, గిరిజనులు నిరీక్షిస్తున్నారు. బాధలో వున్నారు . ఎన్నో వేల కోట్ల భూమి హరిజనులకు, గిరిజనులకు ఇస్తామని చెప్పాము. శ్రీ జానారెడ్డిగారు ఎన్నో లక్షలు ఎకరాలు ఇచ్చామన్నారు. ఇదేనా మీరు చేసింది? క్షమించండి పెద్దలు వారు, నేను వారిని ఏమి అనడం లేదు. జరుగుతున్నది చూస్తే కడుపు తరక్కు పోతుఉన్నది . కొన్ని లక్షల కోట్లు, వేల కోట్లు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత హరిజనులకు, గిరిజనులకు డబ్బులను కేటాయించడం జరిగింది అన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ భూమిని స్వాధినం చేసుకుని 1971లో ఎలాటు చేసిన వారికి అప్పచెప్పాలని మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని, రెవిన్యూ మినిష్టరుగారిని కోరుతున్నాను.

**1.15 ప.** శ్రీ ఏ. రమేష్(వర్థన్నపేట): అధ్యక్షా, వర్థన్నపేట నియోజకవర్గం హనుమకొండ మండాలనికి చెందిన గ్రామం. గౌరవసభ్యులు దయాకర్ రావు గారు, వెంకటేశ్వర్లు గారు, బిజెపి శాసనసభ్యులు కూడా ఈ విషయంపై మాట్లడం జరిగింది. ఈ తెలంగాణా రాష్ట్రం సమైక్యాంధ్ర పాలనలో ఉన్నప్పుడు దళితుల భూములను రాజకీయంగా పలుకుబడి ఉన్నవారు ఆక్రమించి అన్యాక్రాంతం చేశారు. తెలంగాణా రాష్ట్రంలో ఉన్నటువంటి దళితుల భూములన్నింటిని రక్షించడం కోసం తప్పనిసరిగా ఒక హౌస్ కమిటిని వేయాలని కోరుతున్నాను. అదేవిధంగా నా నియోజకవర్గంలోని తిమ్మాపూర్ గ్రామపంచాయతి జక్‌లుద్దీన్ హామ్లెట్‌లో దాదాపుగా 200 ఎకరాల భూమి ఉన్నది. ఇది సిటిని ఆనుకొని ఉంటుంది. ప్రభుత్వ కార్యాలయాలకోసం కానీ, ప్రభుత్వం తలపెట్టిన దళితులకు 3 ఎకరాలు ఇచ్చే పథకానికి ఈ భూమి అనుకూలంగా ఉంటుంది. తెలంగాణాలోని 10జిల్లాలో ఉన్న దళితుల భూమిని కాపాడాలని గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుకుంటున్నాను.

శ్రీ ఎస్.ఏ. సంపత్ కుమార్: I appreciate the Government and the Hon'ble Minister

Sri T. Harish Rao's commitment towards SCs. దళితుల భూమిని వెనక్కి తీసుకోవడంపై నాకు ఎటువంటి అభ్యంతరం లేదు. కాంగ్రెస్ పార్టీ కూడా ఈ విషయంపై నిరంతరం పోరాటం చేస్తునే ఉన్నది. చట్టం, అధికారం మీ చేతిలో ఉంది, ప్రభుత్వం చట్టబద్ధంగా, న్యాయ ప్రకారంగా ఏ చర్యలు తీసుకున్నా మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. మేమే 2013వ సంవత్సరంలో మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఏపిఐఐసికి ఇన్‌స్ట్రక్ట్ చేయడం జరిగింది. గౌరవ మంత్రి హరీష్‌రావు గారు మాట్లాడుతు 2002 లో ఇవ్వడం జరిగిందన్నారు, అప్పుడు మా ప్రభుత్వం లేదు కనుకా పొన్నాల లక్ష్మయ్య గారికి వ్యతిరేకంగా నిర్ణయం రావచ్చు, మేము 2004 నుంచి 2009 గురించి మాట్లాడుతున్నాం.

దశాబ్దాలుగా దళితులను రాజకీయ పార్టీలు తమ స్వలాభం కోసం వాడుకుంటున్నట్లుగానే ఈ ప్రభుత్వం కూడా అదేవిధంగా వాడుకోంటున్నారేమో? మీరు దళితులకు భూములు ఇవ్వండి. కానీ ఒక వ్యక్తిని, ఒక పార్టీని టార్గెట్ చేయడం కోసం ఒక దళితుడిని వాడుకుంటున్నారనే ఆలోచన రాకుండా ఉండాలి. తెలంగాణా ప్రాంతంలోని 10 జిల్లాల్లో ఆక్రమణకు గురైన దళిత భూములన్నింటిని కూడా వెనకకు తీసుకోండి, దానికి మీరు ఏ చర్యలు తీసుకున్నా సహకరిస్తాం, సమ్మతిస్తాం, మేము కూడా మీతో పాటుగా ఉంటాం. ఒక వ్యక్తినో, ఒక పార్టీనో టార్గెట్ చేయడానికో దళితులను ఉపయోగించుకోవడానికో ఈ రోజున దళితులు సిద్ధంగా లేరనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలి.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): ఈ రోజు మనం చర్చించే విషయం చాలా ముఖ్యమైనటువంటిది. ఈ రోజునే డా.బి.ఆర్. అంబేద్కర్ గారు రాజ్యాంగాన్ని ప్రభుత్వానికి సమర్పించారు. ఇదే రోజున ప్రభుత్వ, దళితుల భూముల ఆక్రమణ విషయం చర్చకు రావటం చాలా విచారకరం. 1971లో ప్రభుత్వ లెక్కల ప్రకారం 106ఎకరాలు ఉన్నటువంటి భూమి 2003 వచ్చే సరికి 84 ఎకరాలుగా మారింది. తినుబండారం అయితే తరిగిపోతుంది కానీ, ఈ విధంగా భూమి తరిగిపోవడం చాలా ఆశ్చర్యం. పెత్తందార్లు, వేరువేరు వ్యక్తులు అక్కడ ఉన్నటువంటి దళితుల భూమిని ఆక్రమించడం జరిగింది. చట్టం, జీ.ఓ లలో చట్టం శిలాశాసనం, గొప్పది. జీ.ఓ అనునది ప్రభుత్వాలకనుగుణంగా మార్చుకోవచ్చు.

ఈ రోజున ఏ భూమికోసమైతే చర్చ జరుగుతుందో ఆ భూమిని యధాతధంగా ఖచ్చితంగా దళితులకు అందజేయాలి. గిరిజనులు భూమి కోసం పోరాటం చేస్తుంటే కేసులు అవుతున్నాయి. జమాలుద్దీన్ కేంద్రంలో దళితుల, పేదల భూమి కోసం సిపిఎమ్ నాయకులు పోరాటం చేస్తుంటే వారిపైన వందలాది కేసులను కేంద్రం నమోదు చేసింది. మన చర్చకు సంబంధించిన భూమి హనుమకొండ నగారానికి ఆనుకొని ఉన్నది, కావున దాని పైన విచారణ జరిపి అర్హులైన పేద దళితులందకి అరఎకరం లేదా ఎకరం చొప్పున ఎంత భూమి వస్తే అంత భూమిని వారిందరికి సమానంగా ఇవ్వాలని కోరుకుంటున్నాను. ఈ విషయంపైన సభ సంఘాన్ని వేయాలని, ఈ విషయంలో ఏస్థాయి వ్యక్తులన్నా, ఏ రాజకీయ నాయకులున్నప్పటికి వారిపైన కఠినంగా చట్టరీత్యా చర్యలు చేపట్టాలి. దళితుల భూమిని ఎవరు ఆక్రమించిన ఉపేక్షించకూడదని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె.చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, సభలో చర్చ జరిగే విషయాన్ని చాలా స్పెసిపిక్‌గా నేను వింటున్నాను, ఇందులో వయలేషన్స్ ఉన్నట్లుగా, హైకోర్టు జడ్జిమెంట్‌కు వ్యతిరేకంగా ప్రభుత్వం ఆదేశిస్తేనే ఏపిఐఐసి భూమిని ఇచ్చినట్లుగా స్పష్టంగా తెలుస్తుంది. కానీ, ఏపిఐఐసి స్వయంగా ఇవ్వలేదు. ఈ విషయంపై జనగామ పట్టణానికి చెందిన మాధవరెడ్డి గారు హైకోర్టులో కేసు వేయడం జరిగింది వారు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా, మార్కెట్ కమిటి చైర్మెన్‌గా కూడా పనిచేశారు. ఈ స్పెసిఫిక్ విషయంలో సభ మూడ్ ప్రకారం చట్ట ప్రకారం తీసుకోవాల్సిన చర్యలు తీసుకోవాలి. రెండవది మా ప్రభుత్వం వందకు వంద శాతం దళితులకు 3 ఎకరాల భూమి కొనిస్తానని చెప్పింది. ఈ రెండు విషయములు ఇక్కడ జరగాల్సిన అవసరం ఉంది.

ఈ రోజు వరకు దళిత వర్గాల ప్రజల కోసం ఏదో జరిగినట్లు ప్రచారం జరిగింది కానీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉంది, ఆశించిన అభివృద్ధి రాలేదు. కొత్తగా వచ్చిన రాష్ట్రం అయినప్పటికి దళితులకు 3ఎకరాల భూమి కొని ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది, ఈ బడ్జెట్‌లో రూ.1000 కోట్లు కేటాయింపులు కూడా జరిగాయి. ఈ విషయంపైన చర్చకు వచ్చిన సందర్భంలో రెవిన్యూ అధికారుల సమాచారం ప్రకారం దాదాపుగా 1,90,000 ఎకరాలు. ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు, ఇతర పేదవాళ్లకు ఇచ్చేటువంటి అసైన్డ్ భూములన్ని చట్టాలను ఉల్లంఘించి పూర్తిగా ఆక్రమణలకు గురికావడం జరిగిందని తెలుస్తోంది. ఇంతకు ముందు దయాకర్ గారు చెప్పినట్లు, వర్ధన్నపేట నియోజకవర్గంలోని భూములు, ఇతర గ్రామాల భూముల గురించి చెప్పడం జరిగింది.

1,90,000 ఎకరాల భూమి కబ్జా గురైందనే ప్రభుత్వం దగ్గరకి ఒక సమాచారం వచ్చింది. కానీ ఒక వ్యక్తిని, టార్గెట్ చేయాలనే దురుద్దేశం ఎవరికి ఉందని. తెలంగాణా రాష్ట్రం, తెలంగాణా ప్రభుత్వం

ఏర్పడక ముందు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు ఆనాటి ముఖ్యమంత్రిగారు జులైలో క్యాన్సల్‌చేయమని ఆర్డర్ ఇచ్చారు. ఆ క్యాన్సలేషన్ ఆర్డర్‌ను ప్రభుత్వ ఇస్తే ఎపిఐఐసి ఇంప్లిమెంట్‌చేయమని ఆర్డర్ ఇవ్వడం జరిగింది కానీ, దిగువ స్థాయిలో అది ఇంప్లిమెంట్ కాలేదనుకుంటాను, దాని గురించిన పూర్తి సమాచారం కూడా నా దగ్గర లేదు. కానీ అప్పటి ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్ కూడా ఉన్నది. సభలో అందరు సభ్యులు అంగీకారస్తున్నందు వలన ఆ పర్టికులర్ భూమిలో బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుందాం . ఇక్కడ రెండు కీలకమైన అంశాలున్నాయి, వీటిని సభ చర్చించడం చాలా అవసరం. ఇది నిరుపేదలైన అట్టడుగు వర్గాల వారి అంశం. ఇప్పటి వరకు కూడా అన్ని ప్రభుత్వాలు పేదలకు భూములు ఇవ్వడం జరిగింది, వాటిని అసైన్ చేశామని చెప్పడం జరిగింది.

పరిశ్రమలకోసం భూ సర్వే చేసినపుడు ఉన్నటువంటి భూములన్ని అన్‌కల్టివబుల్ ల్యాండ్స్ అని, కల్టివబుల్ ల్యాండ్స్ లేవని చెప్పడం జరిగింది. అంటే ఆల్‌మోస్ట్ అసైన్‌మెంట్ చేశారు. అందులోని 1,90,000 ఎకరాల భూమి ఆక్రమణకు గురి కావడం జరిగింది. మిగిలిన భూములు కూడా వ్యవసాయానికి అనుకూలంగా ఉన్నవో లేవో కూడా తెలవదు. అందుకే SCP ద్వారా కేటాయించే నిధుల ద్వారా భూమికి అవసరమైతే కమతాల ఏకీకరణకి అవకాశం ఇచ్చి , రిజిస్ట్రేషన్ ఖర్చులను కూడా మినహాయించి, పూర్తి 3 ఎకరాల భూమిని ఒకేచోట ఇస్తే వయబుల్‌గా కమతగా అవుతుంది, ఆ విధంగా తెలంగాణా రాష్ట్రంలో చేయాలని ఉంది. ఆగస్ట్ 15వ తారీఖు నాడు 10 జిల్లాల్లో కొద్ది మొత్తంలో కొత్తగా కొన్నటువంటి భూములను కొద్ది మంది నిరుపేదలకు మాత్రమే పంపిణి చేయడం జరిగింది. మిగిలిన దానికోసం రూ.1000కోట్లు బడ్జెట్ కేటాయించడం జరిగింది, ఆ పథకం ముందు కొనసాగుతుంది. ఆ పథకం కొనసాగుతూనే ఉంటుంది, సభలో అందరు సభ్యులు సభా సంఘం వేయాలని ఏకాభిప్రాయంని వెల్లడించారు. మీరు మాకు అనుమతి ఇస్తే 10జిల్లాలో ఉన్నటువంటి అసైన్డ్ భూముల కబ్జా విషయంలో సభా సంఘాన్ని వేసి పూర్తి వివరాలు సేకరించాటానికి ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదని, తమరి నిర్ణయాన్ని పాటిస్తామని తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: Keeping the mood of the House in view and as agreed by the Hon'ble Chief Minister, the House Committee will be constituted.

(అంతరాయం)

(హౌస్ కమిటి వేయబడుతుంది అని అనౌన్స్ చేయడం జరిగింది.)

శ్రీ కె. జానారెడ్డిః అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా అన్యాక్రాంతం, చట్టవిరుద్ధం అయినటువంటి భూములన్నింటిని మొత్తం సేకరించడం లేదా న్యాయబద్ధంగా, చెందాల్సిన వారికి ఆ భూములను ఇప్పించడం చట్టపరంగా వ్యవహరించడం అవసరమైనదే. చాలా మంచి విషయం, ఇది ఎప్పుడూ కూడా తప్పనిసరిగా జరగవలసిన అవసరం ఉన్నది, ఇది నిరంతర ప్రక్రియ, ప్రభుత్వం చేయాలి. ప్రభుత్వ భూములన్ని, ఆల్‌వెరైటీస్ ఆఫ్ గవర్నమెంట్ ల్యాండ్స్ ఎవరి ఆధీనంలో ఉన్న, అవి ఎవరెవరి దగ్గర ఉన్న వాటిని పరిశీలించి సభా సంఘంను వేసి వాటికి న్యాయం చేయాలని కోరుతున్నాను. ఈ విషయంలో మరొకసారి గుర్తుచేస్తున్నా, ఇది కూడా హౌస్ కమిటికి వెళుతుంది అని భావిస్తున్నాను. ఎపిఐఐసి, ఏఐసిసి దానికి ముందు చరిత్ర ఒకటి, ప్రభుత్వమే కొనుగోలు కొరకు ఇచ్చినటువంటిది, ఇచ్చిన తరువాత అందుకు అనుగుణమైన నిబంధనలు పాటించనటువంటి అంశం మీరు చెప్పిన దాంట్లో ఉంది.

(అంతరాయం)

1.30 ம. శ్రీ టి. హరీష్‌రావుః యాక్ట్‌ని ఉల్లంఘించమని పెద్దలు చెబుతున్నారా?

శ్రీ కె. జానారెడ్డిః నేను చెప్పే ప్రధానాంశం ఏమంటే, గతంలో ప్రభుత్వం కొనుగోలు కోసం ఆలోచన చేసింది. మళ్లీ ప్రభుత్వమే దాన్ని సవరించుకోవాలి. ఆ విషయాన్ని అర్థం చేసుకోవాలి. ప్రభుత్వం ఒకసారి ఇచ్చింది . ప్రభుత్వం చట్టవిరుద్ధంగా ఇస్తే అది మన ముందుకి వచ్చినపుడు సవరించుకుని దాన్ని వెనక్కి తీసుకరావలసిన అవసరం ఉంది. ఆ కార్యక్రమంలో ఎక్కడ వీలైతే అక్కడ చేసుకోవడం వేరు. కానీ ప్రభుత్వం ఇచ్చింది. నిబంధనలు పాటించలేదని పోయిన ప్రభుత్వమే చెప్పింది. ఆ నిబంధనలు పాటించలేదు కాబట్టే తగిన చర్యలు తీసుకోమన్నారు.

శ్రీ టి. హరీష్‌రావుః గత ప్రభుత్వం చేసిన తప్పులను మ్మళ్లీ కూడా చేయమని పెద్దలు జానారెడ్డిగారు చెబుతున్నారా?

శ్రీ కె. జానారెడ్డిః గత ప్రభుత్వం తప్పు చేసిన విషయాన్ని సవరించకూడదని నేను చెప్పడం లేదు. అది మీరు గుర్తు పెట్టుకోవాలి. చట్ట ఉల్లంఘన ఉంటే సవరించుకోవలసిన అవసరం ఉందని చెబుతున్నాను. ప్రభుత్వం చట్ట విరుద్ధంగా ఇచ్చిందా లేదా అన్న విషయాన్ని కమిటీ ఎంక్వైరీలో తేలుతుంది. నిబంధనల ప్రకారం ఇచ్చిన

దాన్ని అమలు చేయాలని ఇందులో ఉంది. అమలు చేయని దానికి నోటీసులు ఇచ్చారు కదా, ఇప్పుడు ఏమి చేయాలో కమిటీ ముందుకు వస్తుంది. కమిటీ ఏమి నిర్ణయం తీసుకున్నా అభ్యంతరం లేదు. దీనితో బాటు మిగతా అన్యాక్రాంతమైన భూముల విషయాన్ని కూడా ఆ హౌస్ కమిటీ పరిధిలోకి తీసుకొచ్చి మొత్తం రాష్ట్రానికి న్యాయం చేయాలని నేను చెబుతున్నాను.

SRI T. HARISH RAO:- Any Executive Order or action taken contrary to the provisions of the Act is infructuous. యాక్ట్‌కి విరుద్ధంగా ఏ నిర్ణయం తీసుకున్నా అది చెల్లదు, ఆటోమేటిక్‌గా అది పోతుందనే విషయాన్ని పెద్దలు జానారెడ్డి గారు గుర్తుంచుకోవాలి. యాక్షన్ తీసుకోమంటున్నారు, యాక్షన్ తీసుకుందాం . Definite గా హౌస్ కమిటీలో విచారించి, ఎక్కడెక్కడైతే ఈ రకంగా కబ్జాకి గురయ్యాయో, అన్యాక్రాంతమయ్యాయో వాటిన్నింటినీ వెలికి తీద్దాం . మొత్తం పది జిల్లాలలో ఎక్కడెక్కడైతే బలహీన వర్గాలకు, దళితులకు భూములు ఇవ్వడం జరిగిందో వాటిని వెలికితీసి కాపాడే ప్రయత్నం చేద్దాం . పెద్దలు జానారెడ్డిగారికి అనుభవం ఉంది. యాక్ట్‌కి విరుద్ధంగా తీసుకున్న ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ నిలబడదు. This is infructuous అన్న విషయాన్ని వారికి తెలియజేస్తున్నాను.

శ్రీ ఇ. దయాకర్ రావు: అధ్యక్షా, దళితులకు, బిసిలకు ఇచ్చిన భూములు, అసైన్‌మెంటు భూములను దీని పరిధిలోకి తీసుకొస్తామంటున్నారు. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సీలింగ్ సరెండర్డ్ భూమి కూడా ఉంది, అయితే దాన్ని చాలా మంది ఆక్రమించుకున్నారు. ఏళ్ల తరబడి చిన్న చిన్న రైతుల దగ్గర ఉన్న భూమి విషయంలో ఏమి చేయాలో ఆలోచన చేయాలి. జక్లుద్దీన్ భూముల విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. సిటీకి ఆనుకుని ఉంటుంది. అది 200 ఎకరాలు ఉంటుంది. ఒక్కొక్క ఎకర రూ.5కోట్ల నుంచి రూ.10కోట్ల వరకు ఉంటుంది. మొత్తం 200 ఎకరాలుంది. జిల్లా ఎమ్మెల్యేలందరికీ తెలుసు, అది సీలింగ్ సరెండర్డ్ ల్యాండ్. అది తిమ్మాపూర్ విలేజ్‌లో ఉంది. జక్లుద్దీన్ అనే పెద్ద మనిషి ఆ భూమిని ఆక్రమించాడు. దాని మీద టిఆర్‌యస్, సిపిఐ, సిపియం, అలాగే తెలుగుదేశం పార్టీ, అందరమూ పోరాటం చేశాం . ప్రభుత్వం ఏమి చేసిందంటే ఎమ్మార్వో, ఆర్డీఓల ద్వారా యస్సీ, బిసి రైతులకు నోటీసులు ఇచ్చారు. భూమి పోతోంది భూమి పోతోందనే ఆతృతతో నోటీసులు ఇచ్చి, ఒక ఆఫీసు కాంప్లెక్స్‌కి శంఖుస్థాపన కూడా చేశారు.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, దళితులకు ఇచ్చిన భూములు, గిరిజనులకు ఇచ్చిన భూములు, లేదా ఇతర పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములు అన్యాక్రాంతం కారాదనే విషయంలో సభ ఏకాభిప్రాయంతో ఉందనేది అర్థం అవుతోంది. అన్ని పార్టీల వారు ఈ విషయంలో ఏకోన్ముఖంగా ఉన్నారు. అవి జక్లుద్దీన్ భూములా, ఎల్లయ్య భూములా, మల్లయ్య భూములా అన్నది కాదు, మొత్తం పది జిల్లాలలో ఉన్న అంశం మీద యాక్షన్ తీసుకోండి. వివరాలు నాకు పూర్తిగా తెలియవు. రెవెన్యూ మంత్రిగారు చెప్పారు. యాక్షన్ తీసుకోండి. ఇంకొకటి కూడా ఇందులో పెట్టండి. ఏ పేదల నుంచైతే అన్యాక్రాంతంగా తీసుకున్నారో తిరిగి ఆ పేదలకే ఆ భూములను కట్టబెట్టాలి. దానికి మనం కట్టుబడి ఉందాం . లక్షల కోట్ల విలువ చేసే వక్ఫ్ భూములను కూడా నిరభ్యంతరంగా నాశనం పట్టించారు. మొత్తం వక్ఫ్ భూముల విషయాన్ని కూడా ఇందులో చేర్చండి. దొంగల సంగతి బయటపడుతుంది, ఎందుకు దాచిపెట్టాలి? ఆ వ్యక్తి, ఈ వ్యక్తి అని కాదు. పది జిల్లాల్లో ఉండే భూములు – అవి దేవాలయ భూములు కావచ్చు, వక్ఫ్ భూములు కావచ్చు, భూదాన్ భూములు కావచ్చు, అసైన్డ్ భూములు కావచ్చు, అన్నింటికీ సంబంధించి విచారణ చేద్దాం . కమిటీలో అన్ని పార్టీల వాళ్లుంటారు. దయాకర్‌రావు గారు చెప్పినట్లు సీలింగ్ సరెండర్డ్ ల్యాండ్స్ కావచ్చు, పేదల నోటికాడి భూములను ఎవరెవరైతే కాజేశారో వాళ్లందరూ శిక్షార్హులు. గతంలో ఏమి జరిగిందో మనకి సంబంధం లేదు. కొత్త రాష్ట్రంలో కొత్త సాంప్రదాయానికి శ్రీకారం చుట్టుదాం. అన్ని పార్టీల వాళ్లు ఏకాభిప్రాయంతో ఉన్నారు కాబట్టి తమరు అనుమతిచ్చి విచారణ చేయమనండి. సీలింగ్ భూములు, దేవాలయ భూములు, వక్ఫ్ భూములు, అన్నింటి మీద ఎంక్వైరీ చేసి సభముందు పెట్టండి, ఫైనల్‌గా సభలో చర్చ చేసి నిర్ణయం తీసుకుందాం .

డాక్టర్ కె. లక్ష్మణ్ (ముషీరాబాద్): అధ్యక్షా, గతంలో ఏవిధంగానైతే దళితులకు, బిసి లకు ప్రభుత్వపరంగా భూపంపిణీ జరిగిందో అలాగే కొత్తగా తెలంగాణ రాష్ట్రంలో దళిత, గిరిజన కుటుంబాలకు మూడెకరాల భూమి చొప్పున పంపిణీ చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రతిపాదించారు. రాష్ట్రంలో దాదాపు ఒక లక్షా తొంభై వేల ఎకరాల భూమి అన్యాక్రాంతం అయిందనే సమాచారం ఉన్నట్లు ప్రభుత్వం చెప్పడం జరిగింది. దళితులు, బిసిలు, గిరిజనులు లబ్ధి పొందేలా దేవాలయ భూములు, వక్ఫ్ భూములు, చర్చి ఆస్తులు ఏవైతే అన్యాక్రాంతమయ్యాయో వాటన్నింటినీ ఈ హౌస్ కమిటీ పరిధిలోకి తీసుకరావాలని భారతీయ జనతా పార్టీ అభిప్రాయపడుతోంది.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: ఈ విషయంపై అందరికీ ఏకాభిప్రాయం ఉంది, అందులో తేడా ఏమీ లేదు. మళ్లీ ఒకసారి రికార్డు సెట్ రైట్ చేద్దాం . ఈ స్పెసిఫిక్ కేసు మీద జరిగే యాక్షన్

జరుగుతుంది. గత ప్రభుత్వమే ఆర్డర్ ఇచ్చింది కాబట్టి దాన్ని ఇంప్లిమెంట్ చేస్తారు. రెండు – దేవాలయ భూములు, వక్ఫ్ఆస్తులు, చర్చిలకు సంబంధించి కోల్పోయిన ఆస్తులు, సీలింగ్ సర్ప్లస్ ల్యాండు, పేదలకు చెందవలసిన భూములు, ప్రభుత్వ స్వాధీనంలో ఉండి ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్ భూములు, పేద వారికి ఇచ్చిన భూములు తదితర భూములన్నింటికీ సంబంధించి తమరు హౌస్ కమిటీ ఏర్పాటును ప్రకటించండి. Terms of Reference విషయాన్ని చర్చించండి, మాకు అభ్యంతరం లేదు. ఆల్ పార్టీస్‌తో కమిటీ వేయండి, మొత్తం పది జిల్లాలు తిరగండి . సమగ్రమైన చర్చ జరిపి next Budget Session లో రిపోర్టును సభ ముందు పెట్టండి. సభ ఏనిర్ణయం చేస్తే ఆ నిర్ణయాన్ని ప్రభుత్వం ఇంప్లిమెంట్ చేస్తుంది.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): Mr. Speaker, Sir, I welcome the decision taken by the Government for constituting the House Committee to look into the Assigned lands, Wakf lands, Endowment lands, Christian lands, Urban Land Ceiling lands and Budhan lands. Sir, at the same time, through you, I would like to request the Government to please also have a specific time limit for completion and preparation of the report of the House Committee. It should not be that a House Committee is constituted and then it takes a year's time. Because previously also a House Committee was constituted for Wakf lands and it took years and years and in spite of the fact that the House Committee had given many recommendations, no action has been taken. So, all these issues need to be addressed.

When this House Committee would be constituted and after constitution let us all have a time bound period to complete the exercise and submit the exercise to the House. That is very important thing which, I think, needs to be brought to the notice of the Government. I hope that the Government would give a positive response. It is not only the assigned lands of Daliths, Wakf lands have also been distributed left and right and many SEZs have come up on the Wakf lands. Many Multi National Companies have come up on the Wakf lands and for the purpose for which the Wakf lands were donated by the Mansha of the Wakf lands has not been fulfilled. I think that if real justice is rendered to the Muslim community and their lands are utilized as per the wish and will of the person who has donated those lands then I think there would not be any necessity of Government assistance for the Muslim community. The Muslim community can be uplifted just on the revenue generated by the Wakf lands. I hope that all these issues will be taken into consideration.

Once again I reiterate my demand which I have been making all these years in this august House that the Wakf lands should be safeguarded for the welfare of the Muslim community. At the same time, we are not against any on-going activities on the Wakf lands. We do not want any activities on the Wakf lands to be stopped. We do not want the Multi National Companies to go away. The only thing what we need is either you give us alternate land in lieu of the encroached Wakf lands or transfer the auctioned amount of those particular lands from the Government Treasury to the Wakf Board.

Thirdly, I would like to request the Government that as far as the Wakf lands and the Wakf issues are concerned, please call for a Meeting of the Muslim religious leaders from all sects and let them come together and give proposal according to Sheriallah and Mohamadullah as to how the Wakf lands need to be protected. I think that with this we can do much good and real welfare for the Muslim community. Once again, about Raidurg it is Wakf land. It is a land of one of the oldest religious institutes of Jami Nizamia. Once again I request the Government and want to tell that whatever activities that are going on these lands and if anything is hAppening let them go on. Kindly call the Jamia Nizamia people. It is a registered Wakf and Deed is also there. The matter has gone to the Supreme Court and the Supreme Court accepted that this land has to do something with Wakf and then the Supreme Court transferred the case to the Wakf Tribunal and then the Government has taken a stay on the Supreme Court order. Then the Jami Nizamia went and vacated the stay from the High Court. These issues are there. A lot of Wakf issues are there.

I welcome the decision of the Government that they have agreed to constitute the House Committee and include Wakf lands in this House Committee. But, a time-bound programme is very necessary. Please call for a Meeting with Muslim religious leaders and political leaders to see these Wakf related problems. Thank you.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, అక్బరుద్దీన్ ఓవైసీ గారు చెప్పింది మాకు అంగీకారమే, దానిలో అభ్యంతరమేమీ లేదు. Religious

leaders గానీ, Muslim Public Representatives గానీ, యంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలందరినీ పిలిచి మీటింగు పెడతాం. I am giving commitment. తమరు ఏదైతే కమిటీ వేస్తామని ఆదేశిస్తున్నారో ఆ కమిటీకి టైమ్‌బౌండ్ పెట్టండి. అప్పుడు క్రింది అధికారులు కూడా అలర్ట్ అయి మొత్తం తయారు చేసి సిద్ధంగా ఉంచుతారు. రిపోర్టు టేబుల్ మీద పెట్టిన తర్వాత మొత్తం సభ చర్చించి ఏమి చేయమని ఆదేశిస్తే అది చేస్తాం, ప్రభుత్వానికి కూడా టైమ్‌బౌండ్ పెట్టండి, దాన్ని ఇంప్లిమెంట్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంటుంది, మాకేమీ అభ్యంతరం లేదు.

1.45 మ. MR. SPEAKER: The House Committee will be constituted as agreed by the Hon'ble Chief Minister, Leader of the Opposition and other Floor Leaders. The terms of reference will be based on the discussion.

Now, Government Resolution. Minister for Panchayat Raj.

## ప్రభుత్వ తీర్మానము

SRI K. TARAKA RAMA RAO: Mr. Speaker Sir, with your permission I move the following Government Resolution.

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని దేశంలోని 2500 వెనుకబడిన బ్లాకులకే పరిమితం చేస్తూ, ఆ పథకానికి మార్పులను కేంద్రప్రభుత్వం ప్రతిపాదించింది. వీటిలో తెలంగాణ రాష్ట్రంలోని 78 మండలాలు (బ్లాకులు) మాత్రమే చేరి ఉన్నాయి. తెలంగాణ శాసనసభ ప్రతిపాదిత మార్పులకు తమ తీవ్ర నిరసన వ్యక్తం చేస్తోంది. ఎందుకంటే, మరే ఇతర పని లభ్యం కానప్పుడు, అనేక మంది గ్రామీణ పేదలకు ప్రత్యేకించి మహిళలతోపాటు సమాజంలోని బడుగు, అణగారిన వర్గాల వారికి నైపుణ్యం లేని వేతన ఉపాధిని ఈ పథకం సమకూరుస్తోంది.

ఈ సమస్య కొత్తగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రంలో మరింత తీవ్రంగా ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బ్లాకులలోను వెనుకబడిన ప్రాంతాలు మరియు పరిమిత వనరులు ఉన్నట్లుగా గుర్తించడమైనది.

చట్టంలోని ఫలితాలను తప్పుగా అన్వయించుకోవడం ఆధారంగా కొన్ని ప్రాంతాలకే చట్టం వర్తింపును పరిమితం చేసే ఏ చర్య అయిన తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. తద్వారా ఈ పథకం వల్ల లబ్ధిపొందుతున్న దళితులు, మహిళలు మరియు అన్ని వర్గాల వారికి నష్టం కల్గుతుంది.

అందుచేత, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామీణ బ్లాకులలో అమలు పరచాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేయాలని నేను ప్రతిపాదిస్తున్నాను. మీరు అందరి అంగీకారం తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, ప్రభుత్వానికి గౌరవ మంత్రివర్యులకు ఈ ప్రతిపాదనను నేను సమర్థిస్తూ, ఆ తరువాత ఇందులో ఒక సూచన చేయదలచుకున్నాను. ఇందులో 'వ్యవసాయానికి అనుసంధానం' చేసే పదాన్ని జతచేసి తీర్మానం చేస్తే బాగుంటుందనేది మా సూచన. ఈ ఉపాధి హామీ పథకం వ్యవసాయానికి అనుసంధానం చేస్తే సరిపోతుందని, ఆ సూచనతో నేను ఈ తీర్మానాన్ని ఆమోదిస్తున్నాను.

శ్రీ ఎస్. వెంకట వీరయ్య : అధ్యక్ష, గౌరవ మంత్రివర్యులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నూటికి నూరు శాతం ఆమోదయోగ్యంగా ఉన్నది. దీనిని బలపరుస్తూ, పెద్దలు కె.జానారెడ్డిగారు చెప్పినట్లుగా అనేక రోజులుగా ఈ పథకం వల్ల వ్యవసాయ రంగం కూడా కొంత ఇబ్బంది పడుతోంది. అందుకే వ్యవసాయ రంగానికి అనుసంధానం చేసే విధంగా ఈ పథకం ఉంటే ఇటు కూలీలకు, అటు రైతులకు కూడా లాభం జరగడానికి అవకాశం ఉంటుంది. ఎందుకంటే, మనది వ్యవసాయకదేశం రాష్ట్రం కాబట్టి, ఆ విధంగా రైతులకు కూడా ఇబ్బంది లేకుండా ఉంటుంది కనుక, ఆ విధంగా చేస్తే బావుంటుందని సూచనలు చేస్తూ, రైతుల ఆత్మహత్యలు నివారించేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందని మనవి చేస్తున్నాను. ఈ తీర్మానంలో వ్యవసాయానికి అనుసంధానంగా అనే పదాన్ని కూడా చేరిస్తే బావుంటుందని మీ ద్వారా గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

డా. కె. లక్ష్మణ్ : అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు చేసిన ప్రతిపాదనను మేము సమర్థిస్తూనే, కొన్ని సవరణలను మీ ద్వారా కోరుతున్నాము. గౌరవ ప్రతిపక్షనాయకులు చెప్పినట్లుగా, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేస్తే, అది ఒక ఎస్సెట్టుగాను, అకౌంటబులిటీగా ఉంటుంది కాబట్టి, ఇది వ్యవసాయదారులకు, రైతులకు కూడా దోహదపడుతుందనేది మా ప్రధాన ఉద్దేశ్యం. వాస్తవంగా ఈ ప్రాంత ప్రజలుగా, ప్రజాప్రతినిధులుగా ఈ రాష్ట్రాన్ని కాపాడేందుకు మనపై గురుతర బాధ్యత ఉంది. ఈ తీర్మానంలో పొందుపరచిన పదాలలోని మొదటి పేరాలో 'తెలంగాణా శాసన సభ ప్రతిపాదిత మార్పులకు తమ

తీవ్ర నిరసన వ్యక్తం చేస్తోంది' అనే బదులు 'తమ అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తోంది' అనే పదాన్ని ఉపయోగిస్తే బావుంటుంది. ఎందుకంటే, కేంద్ర ప్రభుత్వంతో మనం ఒక ఘర్షణ వైఖరితో కాకుండా, మనం ఈ రాష్ట్రానికి కావలసిన నిధులను రాబట్టుకోవడంలో అది మర్యాదపూర్వకంగా ఉంటుందని భావిస్తున్నాను. ఇకరెండవ పేరాలో "ఈ సమస్య కొత్తగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రంలో మరింత తీవ్రంగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని బ్లాకులలోను " అనే బదులు "రాష్ట్రంలోని అన్ని వెనుకబడిన బ్లాకులలో" అనే పదాలను పొందుపరిస్తే బావుంటుంది. లేకపోతే, మొత్తం అన్ని బ్లాకులకు వర్తింపచేసే రీతిలో అర్థం వస్తుంది కాబట్టి, దీనిని కూడా మీరు గమనించాలని కోరుతున్నాను. ఇక చివరి పేరాలో "మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామీణ బ్లాకులలో అమలు పరచాలని" అన్నారు. కానీ, "తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వెనుకబడిన గ్రామీణ బ్లాకులలో అమలు పరచాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ" – ఇందులో బ్లాకులు అయినా, మండలాలు అయినా ఫరవాలేదు. ఆ రకంగా సవరణ చేస్తే ఈ తీర్మానాన్ని బలపరుస్తాము. ఆ రకంగా రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడతాము. ముఖ్యంగా ఈ ఉపాధి పనులనేవి పేదవారికి, మహిళలకు ఆదేరకంగా గ్రామీణ ప్రాంతాలలోని నిజమైన ప్రజలకు దోహదపడుతుంది కాబట్టి తప్పకుండా మేము సమర్థిస్తాము.

جناب سید احمد پاشاہ قادری (Janab Syed Ahmed Pasha Quadri): جناب اسپیکر صاحب! ابھی ہاؤز میں جو قرارداد پیش کی گئی ہے، کل ہند مجلس اتحاد المسلمین کی طرف سے ہم اس کی تائید کرتے ہیں۔ شکریہ۔

శ్రీ టి. వెంకటేశ్వర్లు : అధ్యక్షా, ఈ యొక్క ఉపాధి హామీ పథకం చాలా అవసరం. ఎందుకంటే, గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీలు చిన్న సన్నకారు రైతులు ఉన్నారు. ఉపాధి హామీ పథకంలో గౌరవ మంత్రివర్యులు ప్రవేశపెట్టినదానికి నాదొక చిన్న సూచన. ఈ పథకంలో పనికి రేటు చాలా తక్కువగా ఉన్నది. దానిని మరికొస్త పెంచే విధంగా ఉంటే బాగుంటుంది. అంతేకాకుండా పెద్దలు జానారెడ్డి గారు, వెంకట వీరయ్య గారు, లక్ష్మణ్ గారు అన్నట్లుగా వ్యవసాయానికి సంబంధించి కలిపినట్లైతే చిన్న, సన్నకారు రైతులకు ఉపయోగంగా ఉంటుందని భావిస్తూ, ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాము అధ్యక్షా.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, ప్రభుత్వం పెట్టినటువంటి తీర్మానానికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ, స్వాగతిస్తున్నాము. ఎందుకంటే, ఇది చాలా ముఖ్యమైనది. ఈ రోజు ఢిల్లీలో త్రిపుర ముఖ్యమంత్రి యథాతథంగా కొనసాగించాలని ధర్నా చేస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితులలో ఏదైతే ప్రవేశపెట్టారో దానిని యథాతథంగా కొనసాగించాలని మా సిపియం పార్టీ అభిప్రాయపడుతున్నది. మా ఖమ్మం జిల్లాలో ఇప్పటికే 8 మండలాలు లెక్క అని చెబుతున్నారు. ఆ 8 లో 4 మండలాలు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నాయి. 650 జిల్లాలు ఉన్న భారతదేశంలో 29 రాష్ట్రాలు ఉన్న సువిశాల భారతదేశంలో ఈ రోజు కేవలం 250 జిల్లాలకు కుదిస్తున్నారనే వార్తలు వినవస్తున్నాయి. యథాతథంగా గతంలో ఏ విధంగా ఉన్నదో అదే పరిస్థితిని కొనసాగించాలని ప్రభుత్వానికి మంత్రిగారికి ప్రత్యేకంగా విన్నవిస్తున్నాను. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీ రేటు కూడా పెంచితే బాగుంటుంది. అందులో పనిచేస్తున్న వర్కర్లు, ఫీల్డు అసిస్టెంట్లు వారికి కూడా మినిమమ్ వేజ్ ఇవ్వాలి. యథాతథ స్థితిని కొనసాగించాలని అందుకు మా సంపూర్ణ మద్దతును తెలుపుతున్నాను.

శ్రీ కె.తారక రామారావు : అధ్యక్షా, ముందుగా, అన్ని పక్షాల నాయకులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ప్రభుత్వ తీర్మానాన్ని చిన్నపాటి మార్పులతో, సవరణలతో అందరూ బలపరచినందుకు ధన్యవాదాలు. పెద్దలు ప్రతిపక్ష నాయకులు చెప్పినట్లుగా వ్యవసాయానికి అనుసంధానం చేస్తూ అని చెప్పడానికి మాకేమీ అభ్యంతరం లేదు కానీ, మొదటికే మోసం వచ్చే ప్రమాదం ఉన్నప్పుడు అసలు పథకమే ఉంటుందా లేక కుదించుకుపోతుందా అనే ప్రమాదం ఉన్నప్పుడు ఆలోచించవలసి ఉంటుంది. వారు చేసిన సవరణ చేర్చడానికి మాకేమీ అభ్యంతరం లేదు. తమరు అనుమతిస్తే, మొత్తంగా కూడా వారు చెప్పిన సూచనలతో మేము చదవడానికి మేము సిద్ధంగా ఉన్నాము. దాంతో పాటు గౌరవ పెద్దలు లక్ష్మణ్ గారు కొన్ని విషయాలు చెప్పారు. మేము కేంద్రప్రభుత్వంతో స్పర్థ కోరుకోవడం లేదు. ఏ రకంగా కూడా కేంద్ర ప్రభుత్వంతో ప్రతికూలంగా ఉండే ఆలోచన గానీ, వారితో స్పర్థ కానీ, మాకు అవసరం లేదు. కాబట్టి, వారు ప్రతిపాదించిన విధంగా 'నిరసన' బదులు 'అభ్యంతరం' అనే పదాన్ని చేర్చడానికి మాకేమీ ఇబ్బంది లేదు. మొత్తంగా మళ్లీ చదువుతాను.

## ప్రభుత్వ తీర్మానము (సవరణలతో)

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని దేశంలోని 2500 వెనుకబడిన బ్లాకులకే పరిమితం చేస్తూ, ఆ పథకానికి మార్పులను కేంద్రప్రభుత్వం ప్రతిపాదించింది. వీటిలో తెలంగాణ రాష్ట్రంలోని 78 మండలాలు (బ్లాకులు) మాత్రమే చేరి ఉన్నాయి.

తెలంగాణ శాసనసభ ప్రతిపాదిత మార్పులకు తమ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఎందుకంటే, మరే ఇతర పని లభ్యం కానప్పుడు, అనేక మంది గ్రామీణ పేదలకు ప్రత్యేకించి మహిళలతోపాటు సమాజంలోని బడుగు, అణగారిన వర్గాల వారికి నైపుణ్యం లేని వేతన ఉపాధిని ఈ పథకం సమకూరుస్తోంది.

ఈ సమస్య కొత్తగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రంలో మరింత తీవ్రంగా ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బ్లాకులలోను వెనుకబడిన ప్రాంతాలు మరియు పరిమిత వనరులు ఉన్నట్లుగా గుర్తించడమైనది.

చట్టంలోని ఫలితాలను తప్పుగా అన్వయించుకోవడం ఆధారంగా కొన్ని ప్రాంతాలకే చట్టం వర్తింపును పరిమితం చేసే ఏ చర్య అయిన తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. తద్వారా ఈ పథకం వల్ల లబ్ధిపొందుతున్న దళితులు, మహిళలు మరియు అన్ని వర్గాల వారికి నష్టం కల్గుతుంది.

అందుచేత, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామీణ బ్లాకులలో అమలు పరచాలని అదే విధంగా ఈ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానిస్తున్నది.

MR. SPEAKER: The Resolution moved by the Minister for Panchayat Raj is before the House.

(Pause)

The motion was carried and the Resolution was adopted.

Working Lunch is arranged. Now, Lunch Break for half-an-hour.

(The House then adjourned at 1.56 P.M for Lunch Break.)

(భోజన విరామానంతరం సభ తిరిగి మ.2.55ని.లకు ప్రారంభమైంది.)

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానం వహించారు)

## 2014-2015 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై చర్చ

MR. SPEAKER : Now Discussion on Demands. Sri P. Kista Reddy garu would continue...

శ్రీ పి. కిష్టారెడ్డి (నారాయణఖేడ్): అధ్యక్షా, నిన్నటి రోజున ఈ చర్చ ప్రారంభించిన కొద్ది నిముషముల తరువాత సభను అడ్జర్న్ చేయడం జరిగింది. తిరిగి డిమాండ్పై నాకు మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు ముందుగా తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత మొదటిసారి పంచాయతీరాజ్ శాఖా మంత్రి యువకులు, మంచి అవగాహన ఉన్నటువంటి వ్యక్తి. ఆయన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చదివారు. పంచాయతీరాజ్, రూరల్‌డెవలప్‌మెంట్‌ల బాధ్యతలను నిర్వహించుకుంటూ ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు సంబంధించి నేను వారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. అధ్యక్షా, ఈరోజే ఒక మంచి తీర్మానాన్ని ప్రభుత్వం తరఫున వారు ప్రవేశపెట్టారు. ఎన్నో సంవత్సరాల నుంచి మహాత్మాగాంధీ ఎన్‌ఆర్‌ఇజిఎస్ క్రింద పలు కార్యక్రమాలు చేపట్టినప్పటికీ కూడా ఈ సంవత్సరం కేంద్రప్రభుత్వం రాష్ట్రానికి కొన్ని మండలాలనే తీసుకుని, చాలా మండలాలను exclude చేయడం జరిగింది. నా నియోజక వర్గంలోని నారాయణఖేడ్‌లోని 5 ప్రాపర్ మండలాలనే తీసివేయడం జరిగింది. కానీ, ఈ రోజు ప్రభుత్వం చిత్తశుద్ధితో, యువకులు మా పంచాయతీరాజ్ శాఖామాత్యులు ఒక చక్కటి తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఎన్‌ఆర్‌ఇజిఎస్ పథకాన్ని తెలంగాణా రాష్ట్రంలోని అన్ని మండలాలకు వర్తింపచేయాలనే ఉద్దేశ్యంతో, ఈరోజు సభలో ప్రవేశపెట్టి అన్ని పార్టీల మన్నన పొందిన వ్యక్తి ఆయన. వారికి నేను ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నాను. అందులో అన్ని రాజకీయ పార్టీలు దీనిగురించి చెప్పడం జరిగింది. 2009-14వ సంవత్సరంలో నేను ఈ సభలో సభ్యునిగా ఉన్నప్పటికీ ఈ పథకంలో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు ఉన్నప్పుడు 28, జూలై 2009 నాడు దీని గురించి మాట్లాడడం జరిగింది. మీరు రికార్డులు పరిశీలిస్తే ఇందులో చాలా ఇబ్బందులు జరుగుతున్నాయని, రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, కూలీలు సరిగ్గా దొరకక వ్యవసాయ పనులు చేయలేనటువంటి పరిస్థితి ఉంది కాబట్టి, దీనిని అనుసంధానం చేయాలని అనుకోవడం జరిగింది. ఈరోజు మంత్రిగారి తీర్మానంలో అందరూ కోరిన విధంగా ఈ తీర్మానంలో కొన్ని సవరణలు చేసి భారతప్రభుత్వానికి పంపడం రైతులకు ఎంతో శుభదినమని మనవిచేస్తున్నాను. ఈ తీర్మానాన్ని అందరూ ఏకగ్రీవంగా బలపరచారు, సంతోషం. అంతేగాకుండా, ఈ పథకాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించవలసినవసరం ఎంతైనా ఉందని తమ ద్వారా గౌరవ మంత్రివర్యులకు తెలియజేస్తున్నాను. గతంలో 2004-09వ సంవత్సరంలో ఉన్న ప్రభుత్వంలో కొన్ని క్షేత్రస్థాయిలో తప్పులు

జరిగితే, దానిని సవరించాలని 28,జూలై 2009లో అప్పటి ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు బ్రతికి ఉండగానే నేను ఈ విషయాన్ని చెప్పడం జరిగింది. ఇది చాలా మంచి బృహత్తర్మైన కార్యక్రమం అయినప్పటికీ కూడా మారుమూల ప్రాంతంలో దీనికి సరైన పర్యవేక్షణ లేనందువల్ల ఎక్కడివాళ్ళు అక్కడే తినిపోతున్నారు తప్ప ఈ పథకానికి ఏమీ లాభం లేకుండా పోతోంది. క్రింది స్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు కుమ్ముక్కై పోవడం వల్ల చాలా అక్రమాలు జరిగాయి. వాటన్నింటిని సరిదిద్దాలంటే, అప్పటి ప్రభుత్వం కొన్ని సూచనలు, సలహాలు తీసుకుని సోషల్ ఆడిట్‌పెట్టి, ఆ నివేదికల ఆధారంగా తగిన చర్యలు తీసుకోవడం జరిగింది. అయినా ఇంకా పకడ్బందీగా ఈ పథకాన్ని అమలుచేయాలని మా మంత్రిగారికి ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను.

3.00 మ. ప్రభుత్వం సోషల్ ఆడిట్ పెట్టి పకడ్బందీగా అమలు చేయాలని మంత్రి గారికి మనవి చేస్తున్నాను. ఇది చాలా మంచి కార్యక్రమమైనప్పటికీ ఇందులో చాలా లొసుగులున్నాయి కాబట్టి వాటిని సరిచేసి ఎప్పటికప్పుడు సమీక్షిస్తే ఈ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. గత ప్రభుత్వం కూడా ఇంటిగ్రేటెడ్ వాటర్‌షెడ్ మేనేజ్‌మెంట్ షెల్టర్ కింద ఎన్నో వాటర్ మేనేజ్‌మెంట్ కార్యక్రమాలను తీసుకొని బీడు భూములను వ్యవసాయానికి ఉపయోగపడే విధంగా చదును చేసి వ్యవసాయోగ్యంగా తయారు చేసింది. ఈ ప్రభుత్వం కూడా దీనిని కొనసాగించినందుకు నేను అభినందిస్తున్నాను.

అభయ హస్తం కింద స్త్రీలకు సోషల్ ఆడిట్ అంటే సోషల్ సెక్యూరిటీ అనే విధంగా మహిళా గ్రూపులలో ఉన్న మహిళలు 60 సంవత్సరాలు పూర్తి కాగానే వారికి రూ. 500 పెన్షన్‌ను ప్రతినెలా ఇచ్చే విధంగా గత ప్రభుత్వం పెట్టిన పథకాన్ని ఈ ప్రభుత్వం కూడా కొనసాగించడం అభినందిస్తున్నప్పటికీ రూ.500లకు బదులుగా రూ.1000కి పెంచాలని తమరి ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. 2012 సంవత్సరం నుంచి డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలను గత ప్రభుత్వం అమలు చేసింది. దీనిని కూడా కొనసాగిస్తామని ఈ బడ్జెట్‌లో చెప్పినందుకు నేను హర్షిస్తున్నాను. తెలంగాణ రాష్ట్రంలో లక్షల సంఖ్యలో సంఘాలున్నాయి. డ్వాక్రా సంఘాలలోని మహిళలకు వడ్డీ లేని రుణాలను ఇవ్వడం వలన వారు వారి సంసారాలను నడిపించుకుంటూ వారి పిల్లల బాగోగులను కూడా చూసుకొని అభివృద్ధి పథంలో ముందుకెడుతున్నారు కాబట్టి పంచాయతీరాజ్‌శాఖ మంత్రి గారు దీనిని ఇంకా పకడ్బందీగా అమలు చేయాలని మనవి చేస్తున్నాను.

గ్రామీణ ప్రాంతాలలోని యువకులకు రాజీవ్ యువశక్తి పథకం ద్వారా ఉద్యోగావకాశాలు కల్పించడం గురించి గత ప్రభుత్వం ఎన్నో సెంటర్లను ఏర్పాటు చేసి ట్రైనింగునిచ్చి వారికి ప్లేస్‌మెంట్లు కూడా ఇప్పించడం జరిగింది. దీనిని కూడా ఈ ప్రభుత్వం కొనసాగించడం చాలా అభినందనీయం. ఎందుకంటే ప్రజలు ఎంతో ఆశతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైతే చదువుకున్న ప్రతి యువకుడు ఉద్యోగం దొరుకుతుందని ఆశించారు. ఈ సభలో పంచాయతీరాజ్ గురించి తెలిసిన వారు చాలా మంది ఉన్నారు. పంచాయతీరాజ్‌శాఖ మంత్రి గారు యువకులు, తెలివైన వారు కాబట్టి సమర్థవంతంగా పరిపాలన సాగిస్తారని నేను ఆశిస్తున్నాను.

గత ప్రభుత్వం రాజీవ్ యువకిరణాలు అనే పేరు మీద ఎంతో మంది యువకులకు ట్రైనింగ్‌నిచ్చి ప్లేస్‌మెంట్లు కూడా ఇప్పించడం జరిగింది. ఇంటికొక ఉద్యోగావకాశం కల్పిస్తామని పెద్దలు కేసీఆర్ గారు చెప్పారు కాబట్టి ఎంతో మంది యువకులు ఆశతో ఉన్నందున పెద్ద సంఖ్యలో ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి ఎక్కువ మందికి ఉద్యోగావకాశాలు కల్పించి, ఎవరికి ఎక్కడ అవకాశముంటే వారికి అక్కడ వారి చదువుకు తగిన అవకాశం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అదే విధంగా స్త్రీనిధి కో ఆపరేటివ్ సొసైటీ ద్వారా మహిళలకు స్త్రీనిధి కింద గత ప్రభుత్వం డైరెక్టుగా వారి ఎడ్యుకేషన్‌కు సంబంధించి గానీ వారి ఎమర్జెన్సీ అవసరాల కోసం గానీ రుణాలు ఇవ్వడం జరిగింది. దీనిని కూడా ఈ ప్రభుత్వం కొనసాగిస్తున్నందుకు నేను నిజంగా హర్షిస్తున్నాను. దీనిని ఇంకా అభివృద్ధి పరిచి ప్రతి సమైఖ్య సంఘం చక్కగా పనిచేసే విధంగా, వారికిచ్చిన రుణాలను తిరిగి చెల్లించే విధంగా కూడా శ్రద్ధ తీసుకోవాలి. ఎందుకంటే స్త్రీనిధి కింద గానీ డ్వాక్రా సంఘాలు వడ్డీలేని రుణాల కింద గానీ గత ప్రభుత్వం ఎన్నో నిధులు కేటాయించినప్పటికీ వసూళ్లలో కొన్ని ఇబ్బందులు పడింది కాబట్టి ఇప్పుడు అటువంటి సమస్యలు రాకుండా పకడ్బందీగా ఇచ్చిన రుణాలను వసూలు చేయాలి.

అమ్ ఆద్మీ భీమా పథకం కింద భూమి లేని వ్యవసాయ కూలీలకు 18 సంవత్సరాల నుంచి 55 సంవత్సరాల వరకు యజమాని ఇంట్లో ఉండి చనిపోతే అటువంటి వారికి భీమా యోజన కింద ప్రీమియం చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం మరియు భారత ప్రభుత్వం యాభై శాతం, యాభై శాతం బేసిస్ కింద రూ. 320 గత ప్రభుత్వం భరించి వారికి పెన్షన్ ఇచ్చినటువంటి పద్ధతినే ఈ ప్రభుత్వం కూడా కొనసాగించడం చాలా అభినందనీయం. దీని ఆబ్జెక్టివ్ ఏమిటంటే

this scheme is to be organised for a rural poor into self help groupలో చేసి సోషల్‌మొబిలైజేషన్ ట్రైనింగ్ కింద చేయాలనే ఉద్దేశంతో కొనసాగించడం జరిగింది. ఇది ఇంకా ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

సోషల్ అసిస్టెంట్ ప్రోగ్రాం కింద గత ప్రభుత్వాలు పేదలకు పెన్షన్ కింద ఇచ్చిన రూ.200ను ఈ ప్రభుత్వం రూ.1000కి పెంచడం జరిగింది. వికలాంగులకిచ్చే పెన్షన్‌ను రూ.500 నుంచి ఇప్పుడున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రూ.1500 పెంచడం జంగింది.

కల్లు గీత కార్మికులకు గత ప్రభుత్వం 2009-10 నుంచి రూ.200 పెన్షన్ ఇవ్వగా ప్రస్తుత ప్రభుత్వం రూ.1000 పెంచినందుకు అభినందిస్తున్నాను. ఈ విధంగా పెన్షన్‌ను పెంచినందుకు కల్లు గీత కార్మికులకు ఎంతో మేలు జరిగింది. కాబట్టి పెన్షన్‌కు అర్హులైన వారందరినీ గుర్తించి పెన్షన్‌లు తప్పనిసరిగా ఇవ్వాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇందిరమ్మ ఓల్డేజ్ పెన్షన్‌లు కూడా 2009-10 నుంచి గత ప్రభుత్వం అమలు చేసింది. ఈ పెన్షన్‌ను కూడా రూ.1000 చేసినందుకు నేను అభినందిస్తూ అర్హులైన వారందరికీ పెన్షన్ అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. వికలాంగులకు సంబంధించి 2006 నుంచి ఇప్పటివరకు రూ. 500 పెన్షన్ ఇవ్వడం జరిగింది. దీనిని కూడా రూ.1500 చేసినందుకు నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అవకాశముంటే ఈ పెన్షన్‌ను ఇంకా పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. డ్వాక్రా సంఘాలు బలోపేతమై, వారి కార్యక్రమాలను నడిపించుకొని దాని ద్వారా వారు ఇంటర్నల్ ఎర్నింగ్ చేసుకొని ఇంకా వారు బాగు పడేందుకు కృషి చేయాలని కోరుతున్నాను. గ్రామాలలో వివిధ రకాలైన వృత్తుల వారికి ప్రభుత్వం ట్రైనింగ్‌నిచ్చి వారికి ఉపాధి కల్పించేందుకు ఈ ప్రభుత్వం ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

గత ప్రభుత్వం ఇందిర జల ప్రభను చాలా పకడ్బంధీగా తీసుకొని ఎన్నో గ్రామాలను ఐడెంటిఫై చేసి లక్షల ఎకరాలను అభివృద్ధి పరచి హరిజనులకు, గిరిజనులకు పర్మినెంట్ ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకున్నట్లుగా ఈ ప్రభుత్వం కూడా అదే పద్ధతిలో తీసుకుంటామని హామీనిచ్చినందుకు నేను అభినందిస్తున్నాను.

3.15 ము. అధ్యక్షా, మంచినీటి సమస్యను ఈ ప్రభుత్వం చాలా ప్రెస్టీజియస్‌గా తీసుకుంది. వాటర్‌గ్రిడ్ కార్యక్రమం చేపట్టి, నాలుగు సంవత్సరాలలో ఇంటింటికీ నీళ్లిస్తామని చెబుతున్నారు. నేను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారిని స్వాగతిస్తున్నాను, అభినందిస్తున్నాను. ఒక యువ మంత్రి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణాలలో, పల్లెల్లో ప్రజల దాహార్తి తీర్చడం కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆ కార్యక్రమాన్ని పూర్తి చేసే విధంగా వారు ప్రయత్నం చెయ్యాలి. గత ప్రభుత్వాలు కూడా ప్రజల దాహార్తి తీర్చడం కోసం కొన్ని గ్రామాలలో కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు. నా నియోజకవర్గంలోని 275 గ్రామాలకు మంజీరనటీని తీసుకురావడం జరుగుతుంది. గత ప్రభుత్వం నారాయణఖేడ్ నియోజకవర్గంలోని శంకరంపేట మండలంలోని మంచినీటి పనులకు సంబంధించి 18 కోట్ల రూపాయలు మంజూరు చేశారు, జీఓ కూడా జారీ చేశారు, టెండర్లు కూడా పూర్తయ్యాయి. ఇప్పుడు ముఖ్యమంత్రి కార్యాలయంలో ఎడిషనల్ సెక్రటరీగా ఉన్న స్మితా సబర్వాల్ గారు చేతనే శంఖుస్థాపన జరిగింది, పనులు జరిగాయి. మంత్రి గారు రూ. 17,50,000/- కేటాయింపులు చేశారు. ఈరోజు పని ముమ్మరంగా జరుగుతుంది. స్టేట్ ప్లాన్‌లో కేవలం రూ. 17,50,000/- కేటాయిస్తే ఏ విధంగా సరిపోతుంది. దానికి కేటాయింపులు పెంచుతామని మంత్రి గారు రిప్లైలో చెప్పవచ్చు. అంతకంటే ముందు ఎంత పని జరుగుతుందో చూసి, ఆ పనికి డబ్బు ఇచ్చే ఏర్పాట్లు చెయ్యాలి. తప్పకుండా ఆరు మాసాలలో పని కంప్లీట్ అవుతుందని అనుకుంటున్నాను. శంకరంపేట మండలం హెడ్‌క్వార్టర్‌కి మంజీరా నీళ్లు ఇవ్వడం జరుగుతుంది. బద్దారం, మల్కాపూర్, గొట్టిముక్కలకు నీళ్లు ఇవ్వడం జరుగుతుంది. మిగిలిన 41 హ్యాబిటేషన్లకు నీళ్లిచ్చే కార్యక్రమం జరుగుతుంది. ప్రత్యేకంగా స్టేట్ ప్లాన్ కింద దానికి డబ్బులు కేటాయించి పనులను పూర్తి చేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, నిన్న జీరో అవర్‌లో నాకు ఒక అవకాశం వచ్చింది. మా మంత్రి గారు లేరప్పుడు. ఇది వారికి సంబంధించిన అంశమని చెప్పాను. తాగునీటికి సంబంధించిన పనులు ఎప్పటినుండో నడుస్తున్నాయి. ఇరవై సంవత్సరాల నుండి కాంట్రాక్ట్ లేబర్ పనిచేస్తున్నారు. వాళ్లను రెగ్యులరైజ్ చేయడం లేదు. ముఖ్యమంత్రి గారు ఎన్నికల హామీ ద్వారానే కాకుండా తరువాత కూడా కాంట్రాక్ట్ లేబర్ సర్వీసులను రెగ్యులరైజ్ చేస్తామని చెప్పారు. కాంట్రాక్ట్ లేబర్‌ను రెగ్యులరైజ్ చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. పార్ట్‌టైమ్ స్వీపర్లు కూడా చాలా మంది ఉన్నారు. గత ప్రభుత్వంలో కొంత మందిని రెగ్యులరైజ్ చేశారు. వాళ్ల ఏజ్ బార్ అవుతుంది. కొంతమంది రిటైర్డ్ కూడా అయ్యారు. వాళ్లను రెగ్యులరైజ్ చేయమని కోరుతున్నాను.

అధ్యక్షా, బడ్జెట్‌లో చాలా కేటాయింపులు చేశారు. కాని ఏ విధంగా మూడున్నర నెలల్లో పనులు చేస్తారో సభకు చెప్పవలసిన

అవసరం ఉంది. ప్రజలు చాలా ఆశతో ఉన్నారు. చాలా ఆశ పెట్టుకొని మిమ్మల్ని అధికారంలోకి తీసుకొచ్చారు. ఆ ఆశలను ఏ విధంగా ఫుల్ఫిల్ చేస్తారు అనే విషయం ఈ సభకు చెబితే ప్రజలలో నమ్మకం ఏర్పడుతుందని నేను తమరికి చెబుతున్నాను. డైనమిక్ మంత్రి వారు. మా కాలంలో సర్పంచులు, జెడ్పిటిసిలు చాలా జవాబుదారీతనంగా పనిచేసేవారు. పోచారం శ్రీనివాసరెడ్డి గారు పంచాయత్‌రాజ్ శాఖా మంత్రిగా పనిచేశారు. వారికి చాలా అనుభవం ఉంది. వారే జవాబు చెబుతారని నేను అనుకున్నాను. మేమందరం కలిసి పనిచేసాము. జవాబుదారీతనం అనేది చాలా అవసరం. అది లేకపోతే ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా నిరుపయోగమవుతుందని నేను తెలియజేస్తున్నాను. రాజీవ్‌గాంధీ గారు ఉన్నప్పుడు లోకల్ బాడీస్‌కు డైరెక్ట్‌గా డబ్బు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఒక చర్య తీసుకున్నారు. ఆ ప్రకారం డైరెక్ట్‌గా గ్రామ పంచాయతీలకు డబ్బు వస్తుంది. జవాబుదారీతనం లేకపోవడం వల్ల ఆ డబ్బు దుర్వినియోగం అవుతుందని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. నారాయణ్‌ఖేడ్‌లో మేజర్ గ్రామ పంచాయతి ఒకటి ఉంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్ గెలిచి కోట్ల రూపాయలు తిన్నాడు. అధికార పార్టీ ముసుగులో బచాయించాలని చూసాడు. హరీష్‌రావు గారికి తెలుసు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఇటువంటి వారిని దూరంగా ఉంచాలి. వారి తండ్రి గతంలో సర్పంచ్‌గా ఉండేవాడు. ఇటువంటి పనులు చేసినప్పుడు, నేను 1989-94 లో ఎం.ఎల్.ఏ.గా ఉన్నప్పుడు కూడా వాడిని రిమూవ్ చేయించాను. ఆయన కుమారుడు ఇతను. మీకు చెడ్డ పేరు వస్తుంది. మంచి వాళ్లను కలుపుకోండి. దొంగలను కలుపుకుంటే అది మీకే మంచిది కాదు. అది మీ విజ్ఞతకే వదిలేస్తున్నాను. I am brining to the notice of the Hon'ble Minister about the activities done by the present Sarpanch as well as his father. ఈ విషయం తమ దృష్టికి తీసుకొస్తున్నాను.

అధ్యక్షా, ఎన్నికలు జరిగాయి. చాలా మంది మండలాధ్యక్షులు, జెడ్పిటిసిలు, ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొని ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని పనిచేస్తున్నారు. వారికి ఆనరోరియం ఇవ్వడం లేదు. వారు చిన్న స్థాయిలో ఉన్నారు. సేవ చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేసే దిశగా పనిచేస్తున్నారు. వారిని ఏ విధంగా గౌరవిస్తారో మీ విజ్ఞతకే వదిలేస్తున్నాను.

(మేడమ్ డిప్యూటి స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

అధ్యక్షా, కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పడ్డాయి. కొత్త భవనాలను మంజూరు చేయడం జరిగింది. ఇంకా కొన్ని మిగిలిపోయాయి. 30-40 సంవత్సరాల కింద కట్టిన భవనాలు కూలిపోయే దశకు వచ్చాయి. వాటికి సంబంధించి ఒక రిపోర్ట్ తెప్పించుకొని ఎక్కడెక్కడ బిల్డింగులు అవసరమున్నాయో అక్కడ కొత్త గ్రామ పంచాయతి భవనాలు వచ్చే విధంగా చేయాలని కోరుతున్నాను.

నారాయణ్‌ఖేడ్ నియోజకవర్గంలో 1964 లో పంచాయతి సమితి బిల్డింగ్ కట్టారు. అది ఇప్పుడు కూలే దశలో ఉంది. మేమున్నప్పుడు పనిని చేసుకోలేకపోయాము. పెద్దలు హరీష్‌రావు గారు 29 అక్టోబరున నారాయణ్‌ఖేడ్ వచ్చినప్పుడు అక్కడ మండల అధ్యక్షులు ఈ బిల్డింగ్‌కి కోటి రూపాయలు మంజూరు చేయమని అడిగితే తప్పకుండా నేను హైదరాబాదు వెళ్లగానే పంచాయత్‌రాజ్ మినిస్టర్ గారి దృష్టికి తీసుకెళ్లి యాభై లక్షల రూపాయలు మంజూరు చేయిస్తామని చెప్పడం జరిగింది. అది తమరి దృష్టికి తీసుకొస్తున్నాను. వారు కూడా తమరి దృష్టికి తీసుకొచ్చి ఉండొచ్చు. తెలంగాణ రాష్ట్రంలో కూలిపోయే దశలో ఉన్న పాత పంచాయతి సమితి బిల్డింగులకు సంబంధించి డబ్బు మంజూరు చేయాలని కోరుతున్నాను.

ప్రభుత్వం చాలా చురుకుగా పనిచేస్తుంది. ఎప్పటికప్పుడు అధికారులను సమీక్షలు చేయమని చెబుతున్నారు. కాని స్టాఫ్ లేరు. నారాయణ్‌ఖేడ్‌లో అయిదు మండలాలుంటే ఒక రెగ్యులర్ ఎంపిడిఓ ఉన్నాడు. నలుగురు ఇంఛార్జ్‌లు ఉన్నారు. మెదక్ జిల్లాలో 46 మండలాలుంటే 23 మంది ఎంపిడిఓలున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతం కావడానికి వీరి కృషి చాలా అవసరం. కాబట్టి వెంటనే రెగ్యులర్ ఎంపిడిఓలను నియమిస్తే ప్రభుత్వ కార్యక్రమాలు పూర్తి కావడానికి వీలవుతుందని మీ ద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకొస్తున్నాను.

అధ్యక్షా, చాలా ప్రణాళికలు చేస్తున్నారు, ఆదేశాలిస్తున్నారు. కాగితాలకే పరిమితమవుతున్నాయి. సిబ్బంది లేనందు వల్ల ఇబ్బంది వస్తుంది. ఒక ఈఓఆర్డి ఇంకొక మండలానికి ఇంఛార్జ్ ఎంపిడిఓగా పనిచేస్తున్నాడు. అతను ఇక్కడా పనిచెయ్యాలి, అక్కడ పనిచెయ్యాలి. దీని వల్ల ప్రభుత్వ కార్యక్రమాలకు భంగం కలుగుతుంది. కాబట్టి ఈ విషయమై ఆలోచించాలని కోరుతున్నాను. పెద్దలు జానారెడ్డి గారు ఇక్కడ లేరు. వారు కూడా పంచాయత్‌రాజ్ మినిస్టర్‌గా పనిచేశారు. వారు జవాబుదారీతనం గురించి సమీక్షించడం

జరిగింది. వారు కొంత ప్రయత్నం చేశారు. చేయవలసింది ఇప్పుడు చాలా ఉంది. మీరు చేస్తారని మాకు నమ్మకం ఉంది. మేము సీనియర్లు అయిపోయాము, ఎవరికైనా ఏదైనా అంటే వారు పట్టించుకోవడం లేదు. మీది ముక్కుసూటి విధానం. జవాబుదారీతనం పెంచే విధంగా చెయ్యాలి. జిల్లా, మండలం, గ్రామ పంచాయతి లెవల్‌లో జవాబుదారీతనం పెరిగినప్పుడు మంచి ఫలితాలు వస్తాయని, తమరికి మంచి పేరు వస్తుందని మనవిచేస్తున్నాను.

జిల్లా ప్రణాళికా సంఘాలు సరిగ్గా పనిచేయడం లేదు. కాగితాలకే పరిమితం అవుతున్నాయి. సమీక్షలు చేయడం లేదు. జిల్లా ప్రణాళిక సంఘాలు యాక్టివ్‌గా పనిచేసే విధంగా ఆదేశాలివ్వాలని నేను మనవిచేస్తున్నాను.

3.30 ము. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే "మా ఊరు, మా ప్రణాళిక, మా మండలం, మా ప్రణాళిక, మా జిల్లా, మా ప్రణాళిక" అనే ఒక మంచి కార్యక్రమాన్ని మొదలు పెట్టింది. గ్రామసభలు నిర్వహించి, ప్రజల అవసరాలు గుర్తించి, బడ్జెట్ కేటాయించి సత్వరమే అమలుచేయాల్సిన అవసరముంది. మన ఊరు, మన ప్రణాళిక కార్యక్రమాన్ని వెంట వెంటనే సమీక్షించి చిత్తశుద్ధితో అమలుచేయాలి. 2014-15 బడ్జెట్ కొత్త ఒరవడి కల్పించే విధంగా పాత వాటిని పక్కనపెట్టి కొనసాగించాలని కృషిచేసినందుకు సంతోషం. గతంలో తప్పులు జరిగినపుడు అప్పటి ముఖ్యమంత్రులకు కూడా భయపడకుండా చెప్పాం. ప్రస్తుత ముఖ్యమంత్రిగారు మాకు బాగా కావలిసినవారు, మా జిల్లాకు చెందినవారు, వారూ, మేము పది సంవత్సరాలు కలిసి పనిచేశాం. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరవాత కొత్త ఒరవడితో బడ్జెట్ ప్రవేశపెట్టినందున కార్యక్రమాల అమలును పరిశీలించాలని మనవి చేస్తున్నాను.

తెలంగాణ రాష్ట్రంలో ఈ కార్యక్రమానికి రూ.10 వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయించినందుకు, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేని కార్యక్రమాలు చేపట్టినందుకు ముఖ్యమంత్రి గారిని, హరీశ్‌రావుగారిని నేను అభినందిస్తున్నాను. ఆ కార్యక్రమాన్ని రెన్యువల్‌గా తీసుకొని మీరు రూ.2000కోట్లు ప్రతిపాదించినందుకు హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ఆ కార్యక్రమాలు క్షేత్ర స్థాయిలో సక్రమంగా అమలుకావాలంటే మండలానికి ఒక అసిస్టెంట్ ఇంజనీర్ ఉండాలి. గతంలో జరిగిన తప్పులను సరిదిద్ది, ప్రస్తుతం అయిదు సంవత్సరాలలో పనులలో నాణ్యత పాటించినట్లయితే ప్రభుత్వం రోడ్లకు కేటాయించిన నిధులకు సార్థకత కలుగుతుంది, ముఖ్యమంత్రిగారికి మంచి పేరు వస్తుంది. లేకుంటే ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి చెడ్డ పేరు వచ్చి మీరు కూడా ఆ జాబితాలోకి వస్తారని తెలియజేస్తున్నాను. టెక్నికల్ సలహాదారులను నియమించి పనులలో క్వాలిటీ లేకపోతే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. పిఎంజిఎస్‌వైలో పనులు చేయకుండానే నిధులు డ్రా చేశారు. ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా కేవలం కాగితాలలో చూపిస్తే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది.

I don't want to take much time. I am advising. I am not ctiticizing the government.

వాటర్‌గ్రిడ్ కార్యక్రమాన్ని ప్రభుత్వం చాలా ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నది. తెలంగాణ రాష్ట్రంలో రెండు సిపిడబ్ల్యుఎస్ పథకాలు కొనసాగుతున్నాయి కానీ సరైన సిబ్బంది లేరు కావున ఎగ్జిక్యూట్ చేయడానికి మంచి అధికారులను నియమించి పనులను సమీక్షించాలి. పెండింగ్ ప్రాజెక్టులకు పూర్తి చేసి నాలుగేళ్లలో ప్రతి ఇంటికీ నల్లా కనెక్షన్ అందించి ప్రజల దాహార్తిని తొలగించాలని మనవిచేస్తున్నాను. అందుకోసం ప్రతి మండలానికి గ్రామీణ నీటిసరఫరా విభాగంలో ఒక అసిస్టెంట్ ఇంజనీర్‌ను నియమించాలి. ఖాళీగా ఉన్న ఎంపీడీవో పోస్టులను భర్తీ చేయాలి.

నా నియోజకవర్గంలో గత సంవత్సరం స్టేట్ ప్లాన్‌లో రూ.18 కోట్ల విలువచేసే పనులను ఆమోదించారు. ప్రస్తుత సంవత్సరంలో కేవలం రూ.17.5లక్షలు మాత్రమే కేటాయించారు. ఆ విషయాన్ని తమ విజ్ఞతకే వదిలివేస్తున్నాను. ముఖ్యమంత్రిగారిని తీసుకెళ్లి ఆరు మాసాల్లో 150 గ్రామాలకు నీరందించాల్సిన కార్యక్రమం ఉంది. కాబట్టి ఆ స్కీము పూర్తయ్యేందుకు అవసరమైన నిధులను వెంటనే విడుదల చేయాలి. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాల గురించి చెప్పాను. ఆ తప్పిదాలను మీ ప్రభుత్వం కొనసాగించకుండా మంచి కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేయాలి. నాకు మాట్లాడే అవకాశం కల్పించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. గణేశ్ (నిజామాబాద్ - అర్బన్): అధ్యక్షా, నాకు ఈ సభలో మాట్లాడే అవకాశం కల్పించిన నిజామాబాద్ ప్రజలకు, అధ్యక్షస్థానంలో ఉన్న మీకు ధన్యవాదాలు. ఈ రోజు నేను మునిసిపల్ పరిపాలన గురించి మాట్లాడబోతున్నాను. తెలంగాణ రాష్ట్రంతోబాటు భారతదేశం మొత్తం పట్టణీకరణ, నగరీకరణవైపు అడుగులేయడం చూస్తున్నాం. అందుకు కారణాలు చాలా ఉన్నాయి. ఉన్నత విద్యకోసం, వ్యాపార, ఉద్యోగాలు లేదా పిల్లల చదువుల కోసం, పల్లెలలో కులవృత్తులు చేయలేక పట్టణాలకు, నగరాలకు వచ్చి ఏదైనా చిన్న ఉద్యోగం

చేసుకొనేందుకు కావచ్చు పట్టణాలకు వలసపోతున్నారు. నాకున్న సమాచారం ప్రకారం తెలంగాణలో అర్బన్ జనాభా 38 శాతం ఉంటే భారతదేశ వ్యాప్తంగా 32 శాతం ఉంది. 2030 వరకు మనం ఊహించినట్లయితే దేశవ్యాప్తంగా 50 శాతం అర్బన్ జనాభా ఉండబోతుంది. కారణమేమంటే 70శాతం ఉద్యోగావకాశాలు అర్బన్‌లో ఉంటున్నాయి. ఆరు మునిసిపల్ కార్పోరేషన్లు, మునిసిపాలటీలలో అర్బన్ జనాభా పెరుగుతోంది. అవన్నీ దృష్టిలో పెట్టుకొని మన ముఖ్యమంత్రి గారు నగరాలు, పట్టణాలపై వత్తిడి తగ్గించాలంటే ఏమి చేయాలి, గ్రామాల నుంచి పట్టణాలు, నగరాలకు వలసలు నివారించేందుకు ఏమి చేయాలి, ఒక వేళ వలస వస్తే పట్టణాలు, నగరాలలో కూడా ప్రజలు సౌకర్యవంతంగా ఉండేలా ఏమి చేయాలనే విషయంలో హైదరాబాద్ నగరాన్ని ఉదాహరణగా తీసుకున్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడడానికి బ్లూ ప్రింట్ తయారుచేసి తపనతో పనిచేస్తున్నారు. జీహెచ్ఎంసి, హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా చర్యలు తీసుకోవాలి.

ముఖ్యమంత్రి గారు హుస్సేన్‌సాగర్ ప్రక్షాళన గురించి మాట్లాడుతుంటే నాకు వారితోబాటు చేసిన సింగపూర్ పర్యటన గుర్తుకు వస్తుంది. అక్కడ హోటల్ గదిలోనుంచి సింగపూర్ నగరాన్ని చూస్తూ ముఖ్యమంత్రి గారు సింగపూర్ హైదరాబాద్‌లో సగం కూడా లేదు అయినా వారు ప్రపంచంలోనే ఒక మంచి నగరంగా పేరు సాధించారు. కనీసం అక్కడ కొత్తిమీర కూడా సాగుచేయలేరు, అలాంటి దేశం చాలా పేరు గాంచినది కానీ మనం చేయలేనిది ఏమిటని ఆలోచించారు. హుస్సేన్‌సాగర్ నీటిని 1945వరకు హైదరాబాద్ ప్రజలు తాగారు. హుస్సేన్‌సాగర్ ఎగువభాగం నుంచి డ్రైనేజీ నీరు అందులో కలవడం వలన ఎంతగా కలుషితమైనదే మనందరికీ తెలిసిందే. హైదరాబాద్ తిరిగి వచ్చిన తరవాత అలాంటి హుస్సేన్‌సాగర్‌ను పూర్తి ప్రక్షాళన చేయాలంటే ముందుగా వస్తున్న డ్రైనేజీని మూసీలోకినేరుగా తరలించడంతోబాటు ఉన్న నీటిని పూర్తిగా తొలగించిన తరవాత పూడికను పూర్తిగా తీసివేసి తరవాత వచ్చే వర్షపునీటిని నిల్వచేసి, వినాయక విగ్రహాల నిమజ్జనానికి ఇందిరాపార్కు దగ్గర ఏర్పాటుచేసి 1945నాటి స్థితికి హుస్సేన్ సాగర్‌ను తీసుకురావాలని ముఖ్యమంత్రిగారు తపనపడుతున్నారు. రిడ్జ్ హోటల్, కుందన్‌బాగ్, లోయర్ ట్యాంక్‌బండ్, న్యూ ఎమ్మెల్యే క్వార్టర్లలో హుస్సేన్ సాగర్ చుట్టూ ఆకాశహర్మ్యాలు నిర్మిస్తామంటే కొంత మంది పర్యావరణానికి హాని కలుగుతుందని చెబుతున్నారు కానీ ఎట్టి పరిస్థితుల్లో పర్యావరణానికి ఇబ్బంది జరగదు.

హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీ సమస్యను నివారించడానికి నగరంలో మూడు మార్గాలలో 72 కి.మీ. మెట్రో రైలుమార్గం నిర్మాణంలో ఉంది. రెండో దశలో 200 కి.మీ.కు దానిని పొడిగిస్తామన్నారు. హైదరాబాద్ నగరానికి చుట్టూ అంతర్జాతీయ ప్రమాణాలతో ఔటర్ రింగ్ రోడ్డు ఉంది. గచ్చిబౌలిలో ఉండే వ్యక్తి నిజామాబాద్ వెళ్లాలంటే నగరం దాటడానికి గంటన్నర సమయం పట్టేది. ప్రస్తుతం గచ్చిబౌలి నుంచి మేడ్చల్‌కు 25 నిమిషాలలో వెళ్లగలుగుతున్నారు. అదే విధంగా నిజామాబాద్, గజ్వేల్ పట్టణాలకు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తామన్నారు.

హైదరాబాద్ పలు సంస్కృతుల నగరం. నగరంలో గుజరాతీలు, మార్వాడీలు, కేరళీయులు, మహారాష్ట్రియన్లు, ఆంగ్లో ఇండియన్లు ఉన్నారు. నగరంలో ఐ.టి. రంగం పెరగడంతో ఆ సంస్కృతి ఇంకా పెరిగింది. హైదరాబాద్ పోలీసు విభాగాన్ని ప్రక్షాళన చేసేందుకు పలు సమీక్షా సమావేశాలు నిర్వహించి కొత్త వాహనాలు కొనడంతోబాటు బంజారాహిల్స్‌లో పోలీసు హెడ్‌క్వార్టర్స్‌ను నిర్మించాలని నిర్ణయించారు. మహిళా భద్రత గురించి కూడా మాట్లాడారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని ముఖ్యమంత్రిగారు చాలా గట్టిగా హెచ్చరించారు. ఇటీవల కెబిఆర్ పార్కు వద్ద జరిగిన కాల్పుల సంఘటనలో నిందితుడిని 24 గంటలలో నగర పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది. నగరంలో భద్రత దృష్ట్యా విస్తృతంగా సిసి కెమెరాలు ఏర్పాటుచేయడంతోబాటు నగరంలోని అన్ని వాణిజ్య సముదాయాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడంతో నిందితుని వెంటనే గుర్తించడానికి వీలైనది. నగరం మొత్తానికి వైఫై సౌకర్యం కల్పిస్తామని ముఖ్యమంత్రి గారు, ఐటి శాఖ మంత్రిగారు చెప్పారు. మురికివాడలు లేని నగరంగా హైదరాబాద్‌ను మారుస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. మురికివాడలలో అపార్ట్‌మెంటు నిర్మించి, మంచి డ్రైనేజీ సిస్టం, శానిటేషన్, తాగునీరు, ఫుట్‌పాత్‌లతోబాటు చిన్నా చితక పార్కునిస్తే ఒక స్లమ్‌లెస్ సిటీగా మార్చవచ్చునని ముఖ్యమంత్రి గారు కలలు కంటున్నారు.

**3.45 మ.**

తప్పకుండా ఆచరణలో జరుగుతుందని ఆశ వ్యక్తం చేస్తున్నాను. ఐటిఐఆర్ కేంద్ర ప్రభుత్వం మన హైదరాబాదులో ఎందుకు పెట్టాలి అనుకుంటున్నది. ఎవరు, ఏది పెట్టాలనుకున్నా, అక్కడ ఏమి ఫెసిలిటీస్ వున్నాయని చూసి నిర్ణయం తీసుకుంటారు. రింగు రోడు వుంది, ఏయిర్‌పోర్టు వుంది, ఐటి ప్రొఫెసర్స్‌లు పుష్కలంగా వున్నారు. ఇది రావడం వల్ల డైరెక్టు, ఇన్‌డైరెక్టుగా ఐటి ప్రొఫెషన్‌లో గాని కొన్ని లక్షల ఉద్యోగాలు దాని ద్వారా రాబోతున్నాయి. ప్రతి ఒక పట్టణంలో, ప్రతి ఒక గ్రామంలో

ఇంత కమిట్‌మెంటు వుంది. 27000 కోట్లతో ఎనౌన్సు చేయడం జరిగింది. 4 సంవత్సరాలలో మేము కంప్లీట్ చేయకపోతే ఓటు కూడా అడుగుమని మా ముఖ్యమంత్రిగారు చెప్పారు. నేను ఒక ఉదాహరణ చెపుతాను. ఎల్లారెడ్డి నియోజకవర్గం నుంచి కొంత మంది మా ముఖ్యమంత్రిగారిని కలువడానికి వచ్చినప్పుడు వ్యవసాయం గురించి చర్చిస్తుంటె, మీకు వర్షాలు బాగా పడతాయని అడుగుతే, మా దగ్గర అడవులు వున్నాయి కాబట్టి తప్పకుండా వర్షాలు పడతాయని, ఎప్పుడూ ఇబ్బంది లేదని రైతులు అన్నారు. ముఖ్యమంత్రిగారు తెలంగాణను ఒక హరిత తెలంగాణగా మార్చాలని 230 కోట్ల మొక్కలు మూడు సంవత్సరాల కాలంలో నాటడానికి ప్రణాళికను రచించారు. హెరిటేజ్ ప్రాపర్టీ గురించి కావచ్చు, హైదరాబాదు నగరం కావచ్చు. హైదరాబాదులో 400 సంవత్సరాల ముందు చార్మినార్ కట్టడం జరిగింది. మక్కామసీదు వుంది. హైకోర్టు, ఉస్మానియ యూనివర్సిటి, సుల్తాన్ బజారు, గోల్కొండ వుంది. మనం కూర్చున్న అసెంబ్లి కూడా హెరిటేజ్ ప్రాపర్టీయే. మెట్రో రైలు వస్తుంటె, ఉద్యమ సమయంలో ఎట్టి పరిస్థితిల్లో హెరిటేజ్ ప్రాపర్టీని ధ్వంసం కానీయమని చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రి అయిన తరువాత మెట్రో రైలు వారిని పిలిచి జరుగుచున్న నష్టం ఏమిటో రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది తప్ప డిస్టబ్ చేయడం చకచకా జరిగింది. అర్బనైజేషన్ పెరిగితే, తీసుకోవలసిన జాగ్రత్తలు ఆలోచించారు. కాపాడవలసిన జాగ్రత్తలు లో భాగంగా సిటిలో సాటిలైట్ టౌనుషిప్ కూడా ప్లాను చేశారు. దాంట్లో భాగంగా అది ఫిలిమ్ సిటి కావచ్చు, ఫార్మాసిటి కావచ్చు, హెల్తు సిటి, స్పోర్ట్సు సిటి, కెమికల్ సిటి కావచ్చు. మేము ఉద్యమంలో పాల్గొన్నప్పుడు ముఖ్యమంత్రిగారి దగ్గర కూర్చున్నప్పుడు చెప్పారు. మెట్రోరైలును ఒక హైదరాబాదుకే పరిమితం చేయకూడదు. పూనె నుంచి బాంబెకు లాగా చేయాలని అన్నారు. చుట్టుప్రక్కల, మెదక్, నల్లగొండ, మహబూబ్‌నగర్ కావచ్చు అవి 100 కి.మి. లో వున్నాయి. అక్కడ వారి ఆస్థులున్నవి. చుట్టుప్రక్కల బంధువులు వుండవచ్చు. తరతరాల నుంచి ఇళ్లు వున్నాయి. ఒక అరగంటలో హైదరాబాదు వచ్చి ఉద్యోగం చేసుకుని ఇరిగి వెళ్లడానికి సూపర్‌ఫాస్టు, ఎక్స్‌ప్రెసులను ఏర్పాటు చేస్తామని, ముఖ్యమంత్రిగారు చెప్పడం చాలా గర్వకారణంగా వుంది. హైదరాబాదుతోపాటు, వరంగల్, మిగతా నగరాలలో ఎలివేటెడ్ ఫ్లై ఓవర్స్, ఎక్సుప్రెస్ , హైవేస్ ఏర్పాటుచేస్తామనవి చెప్పారు. ఇప్పుడు పట్టణాలలో రెస్ట్రిక్టు చేయవచ్చు. హైదరాబాదుకు అర గంటలో చేరుకోవచ్చు. దిల్‌షుఖ్‌నగర్ నుంచి ఈరోజు BHEL , కూకట్‌పల్లి పోవాలంటె, రెండు గంటలు పడుతుంది. మెదక్, మహబూబ్‌నగర్ నుంచి వచ్చి ఉద్యోగం చేసుకుని పోవచ్చు. ఇండస్ట్రియల్ పాలసీ తెచ్చారు. ఒక ఇండస్ట్రియలిస్టు ఇండస్ట్రీ పెట్టాలంటె, ముఖ్యంగా, దానికి కావలసిన ఫెసిలిటిస్ వుండాలి . ప్రతి ఒక్కరు హైదరాబాదు చుట్టూ ఎయకు ఇండస్ట్రీస్ పెట్టాలి అనుకుంటున్నారు. డైవర్టు కూడా చేయడం లేదు. మొన్న ప్రకటించారు. ప్రతి మండలం, జిల్లా హెడ్‌క్వార్టర్సులో టు లైన్ రోడ్లు వుండాలని, ప్రతి హెడ్‌క్వార్టర్సు నుంచి హైదరాబాదుకు నాలుగు లేన్ల రోడు వుండాలని చెప్పడం జరిగింది. ఒక ఇండస్ట్రియలిస్టు తనకు కావలసిన రా మెటీరియల్, వాటర్, పవర్, లేబర్ అవేలబిలిటి గురించి చూసుకుంటారు. ఫ్రెండ్లీ గవర్నమెంటు పర్మిషన్స్ ఎలా వస్తున్నాయని అది కూడా చూస్తారు. మొన్న జీవో ఇచ్చారు. దాంట్లో30 రోజులలో అమల్లో రాబోతున్నాయి. అప్పుడు ఇండస్ట్రియలిస్టులు చాలా మంది ముందుకు వస్తారు. మండలాలు, జిల్లాకేంద్రాలలో డెవలప్‌మెంటు జరిగితే, గ్రామాలలో ఇండస్ట్రీస్ వస్తే, గ్రామస్తులు సిటికి రావడానికి సిద్ధంగా వుండరు. సిటిలో వున్న ఫెసిలిటిస్ ఇవ్వాలి. వ్యవసాయానికి కావలసిన అన్ని హంగులు ఏర్పాటు చేయడానికి మా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. దాంట్లో భాగంగానే 100 శాతం సబ్సిడి డ్రిప్ ఇరిగేషన్‌కు ఎస్‌సి, ఎస్‌టిలకు మిగతా వారికి కూడా ఎలాంటి సంబంధం లేకుండా ఎన్ని ఎకరాలు వున్నా 80 శాతం సబ్సిడి ఇస్తామని , గ్రీన్ షెడ్డు ఇస్తామని చెప్పడం జరిగింది. వ్యవసాయదారుని ఎంకరేజ్ చేసే విధంగా ఆలోచన ప్రభుత్వం చేస్తున్నది. నిజామాబాదు పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రిగారికి నేను ఒక లెటర్ ఇచ్చాను. మా నగరానికి ఇది కావాలని చెప్పి, లెటర్ చూసి ప్రక్కన పెడితే, చూడడం లేదని నేను అనుకున్నాను. నేను అడుగకుండానే చాలా వాటికి శాంక్షన్స్ ఇచ్చారు. అక్కడ ORR కావచ్చు, హైదరాబాదు నిమ్స్ హాస్పిటల్ తరువాత నిజామాబాదు లో 750 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. ఒక పార్కును, ఒక ఎలక్ట్రికల్ క్రిమిటోరియం , అండర్‌గ్రౌండు డ్రయినేజిని ఒక సంవత్సరంలో కంప్లీట్ చేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. నేను ఇంకా రెండు మూడు సూచనలు ఇస్తాను. నిజామాబాదు ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నాను.. అడగందే అమ్మ అయినా అన్నం పెట్టదు. ఆకలి అయినప్పుడు గుర్తించి అన్నం పెట్టేది అమ్మ, అడగకుండానే ఇస్తున్నాని చెప్పారు. మండలాలలో లైటు బల్బులు తక్కువ చేయాలంటె, ఆటో ఆన్ ఆఫ్ సిస్టమ్‌ను పెట్టాలి. రెగ్యులర్‌గా ఆడిట్ చేయడం వల్ల ఎలక్ట్రిసిటి బిల్లులు తగ్గించుకోవచ్చు. రాబోయె, 25 సంవత్సరాలలో 140 యూనిట్లు పర్ డే పవర్ వచ్చే విధంగా ప్లాను చేసుకోవాలి.

స్లాటర్‌హౌసు, ఫిష్‌మార్కెటు, మటన్ మార్కెట్లు ఏర్పాటుచేస్తే చాలా బాగుంటుంది. బరియల్ గ్రౌండు క్రిమిటోరియం, ఏర్పాటు చేయాలి. ప్రతి ఒక మునిసిపాలిటిలో ఒక డంపు యార్డును పెట్టి, ఎనర్జి తయారు చేయడానికి కొంక్టు చేస్తే ఎనర్జి ప్రొడ్యూసు అవుతుంది. డోర్ టు డోర్ ఒక డస్ట్‌బిన్ ఏర్పాటు చేయాలి. స్పోర్ట్సు ప్లేగ్రౌండ్సు, స్టేడియంలను నిర్మించి, వాటిని మునిసిపల్‌ద్వారా మెయిన్‌టెనెన్సు చేస్తే బాగా వుంటుంది. యూత్ సర్వీసెస్, బర్త్‌సర్టిఫికెట్స్, డెత్ సర్టిఫికెట్స్, బిల్డింగ్ పర్మిషన్‌గాని, ఎలక్ట్రిసిటిగాని కావాలంటే, ఆక్యుపెన్సి సర్టిఫికెట్ ఇవ్వాలి. దాని వల్ల టాక్సు ఆరోజు నుంచి , ఆక్యుపెన్సి సర్టిఫికెట్ ఇచ్చిన రోజు నుంచి మనం టాక్సు వేయవచ్చు. ప్రతి సిటిలో పార్క్సు పర్మనెంటుగా పెద్ద ఎత్తున పెడితె చాలా బాగా వుంటుంది. ప్రతి ఒక మునిసిపాలిటిలో చాలా వరకు వచ్చే రెవిన్యూ ఖర్చులకు సరిపోవడం లేదు. ఈ ఎలక్ట్రిసిటి, సేవింగ్సు , ఎనర్జి విషయంలో చెప్పినవి దృష్టిలో పెట్టుకుంటె, తప్పకుండా కొంతవరకు అరికట్టవచ్చును. ఆక్యుపెన్సి సర్టిఫికెట్‌ను ఇచ్చే విధానం ద్వారా మునిసిపల్ ట్యాక్సును వసూలు చేయడం ద్వారా రెవన్యూను పెంచుకోవచ్చు. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు.

శ్రీ కె.పి వివేకానంద్ (కుత్బుల్లాపూర్) :- అధ్యక్షా, 29 వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొట్టమొదటి బడ్జెట్ ఇది. కాబట్టి, ఈ బడ్జెట్ ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. మునిసిపల్, అర్బన్ డెవలప్‌మెంట్, పంచాయతిరాజ్, రూరల్ డెవలప్‌మెంటు పై మాట్లాడడానికి నాకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు చాలా మంచి ఆలోచనతో మన వూరు, మన ప్రణాళిక, మన మండలం, మన ప్రణాళిక , మన పట్టణం మన ప్రణాళిక అనే ఒక ఆలోచనతో కాంప్రిహెన్సివ్ ప్లానుతో ప్రజలందరిని భాగస్వాములుగా చేసే అభిప్రాయంతో ఏవైతే అయితే ప్రధాన్యాన్ని సంతరించుకున్నాయో వాటి విషయంలో కూడా ప్లాను ప్రకారం ముందుకు పోతూ, బడ్జెట్ కేటాయింపు చేయడానికి మంచి అవకాశం కల్పించారు. అన్ని గ్రామాలలో, అన్ని పట్టణాలలో కార్యక్రమాలు చేపట్టారు. ప్రజలకు ఎంతో నమ్మకం, విశ్వాసం ఏర్పడింది. ఇప్పటివరకు ప్రభుత్వం ఏర్పడి, 5 నెలలు అవుతున్నది. ఆరవ నెలలో అడుగు పెట్టబోతోంది. ముఖ్యమంత్రిగారు సెషన్ ముగిసిన తరువాత ఫీల్డుకు వెళ్లి, ఏఏ కార్యక్రమాలు అమలు అవుతున్నాయో చూడమన్నారు. ఇది అంతా కూడా యాక్షన్ ఒరియెంటెడ్‌గా ఏర్పడింది. అన్ని పనులు స్టార్టు అవుతున్నాయి. ఏ ప్లాను అయినాసరె ఇంప్లిమెంటు చేసేటప్పుడు తప్పకుండా సక్సెస్ అవుతాయని నమ్మకం, ఉద్దేశ్యం నాకు వుంది. అర్బన్ డెవలప్‌మెంటు, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ గురించి మాట్లాడారు. ఒకసారి జిహెచ్‌ఎంసి గురించి మాట్లాడతాను. దీంట్లో కట్టిన ఇల్లు వివిధ పథకాలలో కట్టినవి , కేంద్రప్రభుత్వ కట్టినవి వాటికి నీరు, డ్రయినేజి, ఔట్‌లెట్స్, అప్రోచ్ రోడ్సు ఇవన్ని కూడా సరైన ప్లాను లేకుండా కట్టడం జరిగింది. అందువల్ల ప్రజలకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. రంగారెడ్డి జిల్లాలో 106 కోట్ల రూపాయలు అవసరం వుంది. బడ్జెట్‌లో కేటాయించిన డబ్బులు అన్ని కూడా గతంలో నిర్మించిన వాటికి పాత బిల్లులకే పోతాయి అని స్పష్టంగా అర్థమవుతున్నది. ఆ ఇళ్లల్లో నివసించే వారు చాలా ఇబ్బంది పడుతున్నారు. దీనిపై ప్రభుత్వం మరొకసారి ఆలోచన చేయాలి. రాజీవ్ గాంధి గృహపథం క్రింద చాలా పెద్ద మొత్తం ఖర్చు చేశారు. అవన్ని పెద్ద పెద్ద బిల్డింగులు. అక్కడ ఫెసిలిటిస్, సామగ్రిని దొంగలు ఎత్తుకుపోవడం జరుగుతున్నది.

**4.00 ని.** అధ్యక్షా, JNNURM పథకం కింద ఉన్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు డబ్బులు కట్టికూడ్ తీసుకుని కలెక్టర్ కార్యాలయాల చుట్టు ఇంకా తిరుగుతున్న విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. కేవలం రంగారెడ్డి జిల్లాలోనే సుమారు 13-14 వేల మంది లబ్ధిదారులు ఈ యొక్క JNNURM, రాజీవ్‌గృహ కల్ప పథకం ద్వారా గృహాలు ఎప్పుడొస్తాయని ఎదురుచూస్తున్నారు. గతంలో జిల్లాకు సంబంధించిన మంత్రిగారు వాళ్లకు పొసెషన్స్ ఇవ్వాలని సమీక్ష నిర్వహించారు. తెలంగాణా వ్యాప్తంగా కూడా ఇటువంటి సమస్యలు చాలా ఉన్నాయి కావున వీటిపైన ప్రత్యేక దృష్టి సారించాలని మీ ద్వారా తెలియజేస్తున్నాను. హైదరాబాద్ విషయానికి వస్తే నిన్న జీరో అవర్‌లో ఒక అంశాలను లేవనెత్తడం జరిగింది. హైదరాబాద్‌లో ప్రధానమైనది నీటి సమస్య. నీటి విషయంలో మన విజన్ చాలా బ్రహ్మాండంగా ఉన్నది. వాటర్‌గ్రిడ్ గురించి కానివ్వండి, రాబోయే రోజుల్లో హైదరాబాద్‌కు కృష్ణా జలాలు కానివ్వండి, గోదావరి జలాలు కానివ్వండి, మహబూబ్‌నగర్ నుంచి, కృష్ణా బేసిన్‌నుంచి నీళ్లు ఏవిధంగా వస్తాయో మొట్టమొదటి, శాసన సభలో మన ముఖ్యమంత్రిగారు సుదీర్ఘంగా వివరించారు. కానీ, ఈ రోజు పరిసర శివారు ప్రాంత ప్రజలు నీళ్లు లేక చాలా ఇబ్బంధులు పడుతున్నారు.

హైదరాబాద్ నగరానికి హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై & సీవరేజ్ బోర్డు (హెచ్‌ఎమ్‌డబ్ల్యుఎస్‌సి) ద్వారా సరఫరా అవుతున్న నీరు చాలా తక్కువ. కొన్ని ప్రాంతాలలో 15రోజులకి,

20రోజులకి, కొన్ని ప్రాంతాల్లో నెలరోజులకి ఒకసారి సరఫరా చేస్తున్నారు, కానీ బిల్స్ మాత్రం ఖచ్చితంగా కట్టవలసిన పరిస్థితి ఉంది. జిహెచ్ఎంసి పరిధిలో ఉన్నటువంటి ప్రాంతాలన్నింటికి ఒక రోజుకు 490 మిలియన్ గ్యాలన్ల నీరు అవసరం కాగా మనకు 340 మిలియన్ల గ్యాలన్లు మాత్రమే వస్తున్నాయి. మనకు 150 మిలియన్ గ్యాలన్ల నీరు కొరత ఉన్నది. కృష్ణ వాటర్ ఫేజ్-3 మార్చిలో కంప్లీషన్ అవుతుందని అధికారులు చెబుతున్నారు. గోదావరి ద్వారా 172మిలియన్ గ్యాలన్ల నీరు రోజు వస్తుందని స్పష్టంగా చెబుతున్నారు, ఆ వచ్చిన నీటికి ఏవిధంగా అలకేషన్స్ జరుగుతాయో, దానికి సంబంధించిన రిజర్వాయర్‌లు కూడా ఎక్కడెక్కడ కట్టుకుంటామనే విషయాలపైన ప్రభుత్వం స్పష్టంగా ముందుకు రావాలని మీ ద్వారా కోరుతున్నాను. జిహెచ్ఎంసిలో వివిధ శాఖల మధ్యన సమన్వయం లేకపోవడం వలన చాలా పనులు ఎక్కడికక్కడ ఆగిపోవడం జరుగుతుంది.

హెచ్ఎండబ్ల్యుఎస్‌సి కూడా రూ.2కోట్ల నష్టంతో నడుస్తున్నదని చెబుతున్నారు. ఎప్పుడైనా తీవ్రమైన సమస్యపైన వర్క్ టేకప్ చేయాలంటే ముఖ్యంగా మంచినీరు పొల్యూటెడ్‌వాటర్‌తో కలిసివచ్చినప్పుడు ఇమ్మిడియేట్‌గా వర్క్ టేకప్ చేయాలంటే సర్కిల్ జిఎమ్‌కు కేవలం రూ.10వేల వరకు మాత్రమే వర్క్ టేకప్ చేసే అధికారం ఉన్నది. లక్ష రూపాయల వర్క్ చేయాలంటే డైరక్ట్‌గా హెడ్‌ఆఫీస్‌కు రావాల్సి వస్తున్నది. అదీ కూడా టెండర్ ప్రాసెస్ అంటే నెలనుంచి నెలన్నర పడుతున్నది. అలాంటి చిన్నచిన్న సమస్యలకు కూడా చాలా ఇబ్బందులు పడాల్సివస్తుంది. నేను ప్రత్యక్షంగా 5నెలల నుంచి చూస్తున్నాను, ఈ బస్తీలలో పరిస్థితి చాలా తీవ్రంగా ఉన్నది. సుమారు రూ. 3-4కోట్ల బిల్లులు కడుతున్నారు. ఆ డబ్బులు మొత్తం ఎక్కడిపోయాయని అడగ్గా ఆ డబ్బులు మొత్తం కూడా కరెంట్ బిల్లులకే సరిపోతుందని అధికారులు స్పష్టంగా చెబుతున్నారు. హెచ్ఎండబ్ల్యుఎస్‌సి వారు గోదావరి జలాలకు రూ.20వేలకోట్ల అప్పు, కృష్ణా జలాలకు 15వేల కోట్లు అప్పు, మిసెలేనియస్ కింద రూ.5వేల కోట్లు అప్పులు ఉన్నాయి. టోటల్ గా 40వేల కోట్లు అప్పులకింద, వడ్డీలకు, కరెంటు బిల్లులకు పోతున్నాయని చెబుతున్నారు.

మనదేశంలో, ప్రపంచంలో ప్రసిద్ధి చెందిన నగరాలలో వరల్డ్‌క్లాస్ సిటీలుగా పేరొందిన నగరాల్లోని వాటర్‌వర్క్స్, ఎలక్ట్రిసిటి, ట్రాఫిక్ విభాగాలన్ని కూడా ఒకే గొడుగు కింద, ఒకే మేయర్ కింద, అక్కడ ఉన్నటువంటి సంబంధిత అధికారికింద పనిచేయడం మనం చూస్తున్నాము. రాబోయే రోజులలో హెచ్ఎండబ్ల్యుఎస్‌సిని జిహెచ్ఎంసి పరిధిలోకి తెస్తే మెయింటనెన్స్, డిస్ట్రిబ్యూషన్ బాగుంటుందని కోరుకుంటున్నాను. మున్సిపాలిటీలలో మెయింటనెన్స్ బాగుంటుంది, సమస్యలు కూడా వెంటనే పరిష్కారం కావడం జరుగుతుంది. అదే పద్ధతిని జిహెచ్ఎంసిలో ప్రవేశ పెట్టినట్లయితే బాగుంటుదని నా ఉద్దేశ్యంను తెలియజేస్తున్నాను.

జిహెచ్ఎంసి పరిధిలోని సమస్యలు గురించి వివరిస్తాను. 625 స్క్వేర్ కిలోమీటర్ పరిధిలో ఉన్నటువంటి జిహెచ్ఎంసిలో సిబ్బంది కొరతతో కానీ, వివిధ శాఖల మధ్యన సరైన సహకారం లేకపోవడం వలన, నిధులున్నప్పటికి కూడా పనులు చేసుకోలేకపోతున్న పరిస్థితి, ఏటా కోట్ల రూపాయల నిధిలిస్తున్నప్పటికి నిరూపయోగం అవుతున్నాయి. జిహెచ్ఎంసి ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు కూడా జిహెచ్ఎంసి పరిధిలో సుమారు 10,694 పనుల కొరకు రూ.789కోట్ల నిధులున్నప్పటికి సరైన ప్లానింగ్, సమన్వయం లేకపోవడం వలన పనులు ఆగిపోవడం జరుగుతున్నది.

మేజర్‌గా రోడ్స్ వైడనింగ్ కానివ్వండి, స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణ ప్రారంభించడానికి చూపిన చిత్తశుద్ధి వాటి అందుబాటులోకి తెచ్చే విషయంలో ఉండటం లేదు. అదేవిధంగా నోబుల్ టాకీస్ నుండి మెహదీపట్నం కూడలి వరకు రోడ్ వైడెనింగ్ విషయంలో గత సంవత్సరమే కార్పోరేషన్ అనుమతి ఇచ్చినప్పటికి ఇప్పటివరకు కూడా పనులు పూర్తి కాలేదు. ఈ విషయమై సంబంధిత కార్పోరేటర్‌లు పలు సందర్భాల్లో అడిగినప్పటికి నిధులున్నప్పటికి కూడా పనులు పూర్తి కాలేదు.

రాజేంద్రనగర్‌లోని కాటేదాన్‌లోని మల్టీ పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ కు కార్పోరేషన్ ఆమోదముద్ర వేసినా ఇప్పటికి పనులు కావడం లేదు. అదేవిధంగా బండ్లగూడలోని మల్టీ పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.5కోట్ల రూపాయాలు కేటాయింపుకు ఆమోదముద్ర వేసిన ఇప్పటికి కార్యరూపం దాల్చలేదు. కార్పోరేషన్ పరిధిలో 4 ఫిష్‌మార్కెట్ల నిర్మాణానికి రూ.15.2కోట్ల నిధులతో చేపట్టాలని నిర్ణయిచారు. కానీ, ఇప్పటివరకు కేవలం 1 మాత్రమే ప్రారంభించారు. ఈ విధంగా పనులు కాకుండా పోవడానికి సరైన సిబ్బంది, శాఖల మధ్యన సరైన సహకారం లేకపోవడమేనని స్పష్టంగా అర్థం అవుతున్నది. అదేవిధంగా డ్రైనేజీ వ్యవస్థ విషయంలో వర్షం వస్తే వీధుల్లో , రహదారులపై నీళ్లు నిలిచిపోవడాన్ని మనము చూస్తూనే ఉన్నాము. గతంలో ఉన్న జనాభా ప్రాతిపదికను డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది. రాబోయే రోజుల్లో ఇటువంటి పరిస్థితి లేకుండా చూడాల్సిన అవసరం మనపై

ఉన్నది. రూ.75.31 కోట్లతో సిటీలోని ఆరు ప్రాంతాలలో 6 జంతు వధశాలలు నిర్మించాలని అప్పటి పాలకవర్గం శ్రీకారం చుట్టారు. కానీ, అందులో మూడు మాత్రమే పూర్తయ్యాయి.

సిటీలో రహదారుల కొరకు రూ.405కోట్లతో చేపట్టిన 54 పనులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఇందులో రూ. 51.13 కోట్లతో చేపట్టిన 15 పనులు మాత్రమే పూర్తి కావడం జరిగింది. రహదారుల నిర్మాణంలో ఉన్నటువంటి ఆక్రమణలు తొలగించడం కూడా ఒకసమస్యగా చెప్పడం జరుగుతుంది. దీనికి గల కారణమేమని అడిగితే జలమండలి, సిపిడిసిఎల్ విభాగాలు కూడా సహకరించడం లేదని చెప్పడం జరుగుతుంది. నిధులున్నప్పటికి ఈ పనులు ఎందుకు చేసుకులేకపోతున్నామంటే ఒక సరైన రూట్ మ్యాప్, మెకానిజమ్ లేక ఇందులో ఉన్నటువంటి లోటుపాట్లను సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉన్నది. ఈ విషయాలన్నింటిని కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత ముఖ్యమంత్రి గారిని రంజాన్, బోనాల పండుగ సందర్భంలో ఎమ్మెల్యేలందరం అడిగినప్పుడు నగరంలో ఉన్నటువంటి ఎమ్మెల్యేలను అందరిని కూడా పిలిచి తీవ్రంగా ఉన్నటువంటి కొన్ని సమస్యలపై ఇమ్మిడియేట్‌గా పిలిపించి మట్లాడుకుందామని చెప్పడం జరిగింది. మీ ద్వారా ఈ విషయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకవెళ్తున్నాను. జిహెచ్ఎమ్‌సి , సంబంధిత అధికారులు పరస్పరం సహకరించుకుంటే పనులు పూర్తవుతాయి, కావున ఈ విషయమై చొరవ తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను. నగరంలో ఉన్న ఎమ్మెల్యేలతో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లయితే క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి అనేక సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లడానికి అవకాశం ఉంటుంది. రాజధానికి నిత్యం వలసలు పెరుగుతున్న కారణంగా స్లమ్స్ పెరగడం జరుగుతుంది. ప్రస్తుతం మహానగర పాలకపరిధిలో 1475 స్లమ్స్ ఉండటం జరిగింది. చాలా కాలనీల్లో, బస్తీల్లో వర్షం వచ్చినట్లయితే నీట మునిగే పరిస్థితి ఉన్నది, వీటన్నింటిని గుర్తించాల్సిన, చర్యలు తీసుకోవాల్సిన అవసరం జిహెచ్ఎమ్‌సిపై, మన మీద, ప్రభుత్వం మీద కూడా ఉన్నదని మీ ద్వారా గుర్తుచేస్తున్నాను.

నగరాలు, పట్టణాలు పెరుగుతున్నప్పటికి జీవన ప్రమాణాలు మాత్రం పెరగడం లేదు, బేసిక్ ఎమినిటీస్ ప్రొవైడ్ చేయడానికి , జీవన ప్రమాణాలు పెంచడానికి ఏ విధంగా ఆలోచన చేయాలనే బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. నగర, పట్టణ పాలకసంస్థలకు కీలకమైన ఆదాయ వనరులు ఆస్తి పన్నులు. కొన్ని కీలకమైన పన్నులన్ని కూడా డైరెక్ట్‌గా కేంద్రం ఖాతాకు వెళ్లడం జరుగుతున్నది. అప్పుడు కేంద్రం మీద ఆధారపడవలసిన అవసరం ఉన్నది. అలా కాకుండా కొన్ని పన్నులు కేంద్రానికి డైరెక్ట్‌గా వెళ్లకుండా రాష్ట్రానికే వస్తే ఇంకా డెవలప్ చేసుకునే పరిస్థితి ఉంటుంది. అదేవిధంగా మున్సిపల్ విషయానికి వచ్చినట్లయితే మన రాష్ట్రంలో ఒక మున్సిపాల్టిని ఖచ్చితంగా 100 శాతం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉన్నది. ఒకమోడల్‌ను తయారు చేసుకుంటే దాని ద్వారా మిగతా అన్నింటిని కూడా అదేవిధంగా తయారుచేసుకునే వీలుంటుందని, ఆ పైలెట్ ప్రాజెక్ట్‌ను ఆధారంగా ముందుకు వెళ్లితే మార్గం ఈజీ అవుతుంది, సగం లక్ష్యాన్ని చేధించినట్లువుతుందని నేను భావిస్తున్నాను.

నీటి శుద్ధి విషయంలో మనము మొదటినుండి కూడా చాలా వెనుకంజలో ఉన్నాము. మనము మురుగు నీటిని కనీసం 10శాతం కూడా శుద్ధి చేయడం లేదు. ఈ విషయమై కూడా ప్రభుత్వం ఆలోచించాలని మీ ద్వారా కోరుతున్నాను. పట్టణ రవాణాకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి, గ్రేటర్ హైదరాబాద్‌లో ఒక సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకున్నాము, ఆ విధంగా మనం ముందుకు పోతున్నాము. ఇలాంటి సిస్టమ్స్‌ను మనం వరంగల్ లాంటి నగరాలలో ఏర్పాటుచేస్తే బాగుంటుందని నాదొక విన్నపం. పన్ను విధానంలో సంస్కరణలు తెచ్చి నగరపాలక సంస్థలకు సరైన, న్యాయబద్ధమైన వాటా ఉండాలని నా ఉద్దేశ్యం. దేశంలోని వివిధ పట్టణాల సగటు జనాభా కంటే తెలంగాణాలో సుమారు 8 శాతం అధికంగా ఉన్నది. దేశంలోని మిగతా నగరాలలో 31.2 సుమారుగా 32శాతం ఉంటే మన తెలంగాణాలో పట్టణాల్లో 38శాతం జనాభా ఉండటం జరిగింది. WHO సంస్థ ప్రకారం ప్రతి పదివేల మంది జనాభాకు ఒకవైద్యుడు ఉండాలి. మన రాష్ట్రంలో అనేక అర్బన్ హెల్త్ సెంటర్‌లున్నాయి. కానీ, వాటిలో చాలా చోట్ల వైద్యుల కొరత, కరెంట్ బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉన్నాయి. కావున, వాటన్నంటి పటిష్టపరిచినట్లయితే పట్టణ ప్రజలకు మంచి సేవ చేసినట్లు ఉంటుందని నా విన్నపం.

మరొక ముఖ్యమైన విషయం స్కూల్స్ గురించి గౌరవ లక్ష్మణ్ గారు చాలా సందర్భాల్లో సభలో చాలావివరంగా మాట్లాడం జరిగింది. కానీ, దురదృష్టవశాత్తు ఆ సమయంలో లేకపోవడం జరిగింది. వేరే రాష్ట్రాల్లో ఉన్నటువంటి విధంగా మన రాష్ట్రంలో ఉన్నటువంటి మున్సిపల్, కార్పోరేషన్‌ల్లో ఉన్నటువంటి స్కూల్స్‌ను మున్సిపాలిటీలకు, కార్పోరేషన్‌లకు అనుసంధానం చేసినట్లయితే బ్రహ్మాండమైన అభివృద్ధి జరుగుతుంది.

మన దగ్గర మున్సిపల్ స్కూల్స్ లేవు. మన దగ్గర బిల్డింగ్‌లు, టీచర్‌లు, infrastructure ఉన్నాయి. కానీ, సరైన మెయింటనెన్స్ మాత్రం లేదు, చాలా స్కూల్స్‌కు కేవలం రూ.5000 మాత్రమే ప్రభుత్వం నుంచి వస్తున్నాయి. పారిశుద్ధ్యం, మంచినీటికి సరైన వసతులు, మెయింటనెన్స్ ఉండవు. కార్పోరేషన్, మున్సిపాల్స్‌లోని ప్రభుత్వ స్కూల్స్‌ను మున్సిపల్స్‌కు, కార్పోరేషన్‌లకు అనుసంధానించినట్లయితే మెయింటనెన్స్ బాధ ఉండదు. పాఠశాలల్లో చదువుకున్న పూర్వ విద్యార్థులు దేశవిదేశాలలో ఉన్నవారు తాము చదువుకున్న పాఠశాలల అభివృద్ధికోసం నిధులను కాంట్రిబ్యూట్ చేయడానికి సిద్ధంగా ఉన్నప్పటికి సరైన వ్యవస్థలేక, మెయింటనెన్స్ లేక వెనకకు వెళ్లిన పరిస్థితిని నేను చాలాసార్లు చూడటం జరిగింది. దీనిపైన కూడా చర్చ బ్రహ్మాండంగా జరిగింది. దీనిపైన కూడా ప్రభుత్వం సీరియస్ గా ఆలోచించాల్సిన అవసరం ఉన్నది. గ్రామాల్లో పనులు, వ్యవసాయం చేసే కుటుంబాలు కూడా పిల్లల చదువు కొరకు పట్టణాలకు వస్తుండడం జరుగుతుంది. ప్రభుత్వ పాఠశాలలను పటిష్ట పరిచినట్లయితే ప్రైవేట్ పాఠశాలల ఫీజుల భారి నుండి కాపాడి సరైన విద్యను అందించే అవకాశం ఉంటుందని మీ ద్వారా కోరుతున్నాను.

**4.15 సా.** త్రాగునీరు నగరాలలో పట్టణాలలో నివసించే ప్రజలకు సరఫరా అవుతున్నది కేవలం 66 లీటర్లు మాత్రమే. రాష్ట్రంలో కచ్చితంగా వాటర్ గ్రిడ్ రావాలనే కోరుకుంటున్నాము. ముఖ్యంగా ఫ్లోరైడ్, పొల్యూషన్ బాధిత జిల్లాలను గుర్తించి ముందుగా వారికి త్రాగునీరు అందించే ప్రయత్నం చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తెలంగాణ రాష్ట్రంలో ఒక్క హైదరాబాదు నగరాన్ని మినహాయిస్తే మిగతా జిల్లాలలో అభివృద్ధి ఎక్కడా జరగలేదు. మన రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలను ప్రగతి పథంలో నడిపించడానికి ప్రభుత్వం ఒక ప్రణాళికతో ముందడుగు వేయాల్సిన అవసరమున్నది. కొత్త రాష్ట్రం ఏర్పడినందుకు తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది, స్వయంపరిపాలన మొదలైంది. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారనే నమ్మకం ప్రజలలో ఉన్నది.

హైదరాబాదులో ఉన్న అంతర్జాతీయ విమానాశ్రయానికి అన్ని జిల్లాల రోడ్లను కనెక్ట్ చేసే విధంగా నాలుగు లేన్ల రోడ్లను వేయాలని కోరుతున్నాను. పట్టణాభివృద్ధి అంటే కేవలం మౌలికమైన వసతులే కాకుండా హ్యూమన్ రీసోర్సెస్ డెవలప్‌మెంట్ కిందవారికి పారిశ్రామిక శిక్షణా కేంద్రాలను ఏర్పాటుచేసి వృత్తి నైపుణ్యాం పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలి. మన రాష్ట్రంలో 38శాతం పైబడి అర్బన్ ఏరియాలలో నివశిస్తున్నారు కాబట్టి అన్ని విధాలుగా అవగాహన కల్పించి చైతన్యవంతులను చేయాల్సిన అవసరమున్నది. మన రాష్ట్రంలో ఎన్నికలు పూర్తయ్యాయి, ఎటువంటి ఇబ్బంది లేదు. ఇంకా కొన్ని ఎన్నికలు కాని కార్పోరేషన్‌లతోబాటు ఒకటి, రెండు మునిసిపాలిటీలు కూడా ఉన్నాయని అనుకుంటున్నాను. గతంలో ఉద్యమ నేపథ్యంలో టైముకు ఎన్నికలు పెట్టనందున సుమారు రూ.250 కోట్లు కేంద్రం నుంచి వచ్చే నిధులు రాలేదు కాబట్టి వీటిని తీసుకొచ్చే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

జి.హెచ్.ఎం.సి ఎన్నికల టర్మ్ కూడా డిసెంబర్ 3వ తేదీకి పూర్తవుతున్నది. డీ లిమిటేషన్ పని ఉన్నది. మూడు కార్పోరేషన్‌లు అని బయట ప్రజలు అంటున్నారు. దీనికి సంబంధించిన పనులు నత్తనడకన నడుస్తున్నాయంటే భవిష్యత్తులో స్పెషల్ ఆఫీసర్‌లు ఏ రకంగా ఉంటారనే భయాందోళన ప్రజలలో ఉన్నది. కాబట్టిసంబంధిత ప్రాసెస్‌ను త్వరగా పూర్తిచేసి ఎప్పటిలోగా ఎన్నికలు పెడతారనేది ప్రజలకు స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరమున్నది. పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా డ్రైనేజీ, వాటర్‌సిస్టం, అండర్‌గ్రౌండ్‌వాటర్ సిస్టంలను ఏర్పాటు చేయాల్సిన అవసరమున్నది. అంతే కాకుండా వ్యర్థాల ద్వారా ఎరువులను, విద్యుత్తును ఉత్పత్తి చేసేందుకు ప్రాధాన్యతనివ్వాలి. పార్కుల అభివృద్ధి, ఎంటర్‌టైన్‌మెంట్ పార్కు, చెరువులను పరిరక్షించడం, చెరువుకట్టలను అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతాలుగా మార్చడం ఒక గోల్‌గా పెట్టుకొని ముందుకెళ్లాలి. కొన్ని నగరాలకు ఇన్నర్ రింగ్ రోడ్లు , అవుటర్ రింగురోడ్లు, బైపాస్ రోడ్లు, ఫ్లైఓవర్లు నిర్మిస్తామని ప్రభుత్వం చెబుతున్నది. కొన్ని స్మార్ట్ సిటీలను గుర్తించి వాటికి కూడా ఇన్నర్ రింగ్ రోడ్లు, అవుటర్ రింగ్ రోడ్లు వేసేందుకు ఒక ప్లానింగ్‌తో ముందుకెడితే బాగుంటుంది. నగరంలోని రద్దీ ప్రాంతాలలో ఫ్లైఓవర్లు, సబ్‌వేలు, ఎస్కలేటర్ల నిర్మాణం ఇప్పటికే ఉన్నాయి. ఇదే మాదిరిగా వరంగల్, కరీంనగర్ వంటి నగరాలను కూడా మనం ఎంకరేజ్ చేయాల్సిన అవసరమున్నది. ఆటో స్టాండ్, లారీ స్టాండ్, మినీ లారీ పార్కింగ్, రవాణా లారీ పార్కింగు వంటివి హైదరాబాదు నగరంలో ఉన్న విధంగా మిగతా జిల్లాలలో కూడా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

జి.హెచ్.ఎం.సి పరిధిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా అయిదు రూపాయలకే భోజనం కార్యక్రమం చాలా బ్రహ్మాండంగా నడుస్తున్నది. ఇది ఇతర జిల్లాలకు కూడా వ్యాపింపజేస్తే బాగుంటుంది. వృద్ధులకు, రోగులకు, సహాయకులకు సరైన షెల్టర్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. దీనికి చాలా తక్కువ నిధులు కేటాయించారు. ఇప్పుడున్న కంప్యూటర్ యుగంలో ఇవి పెరుగుతున్నాయి, ఇది చాలా

దురదృష్టకరం. మునిసిపల్ ప్రభుత్వ, ప్రైవేట్ సేవలన్నీ ఇ-సేవలలో పని చేస్తున్నాయి కాబట్టి వాటిని కూడా ఇంకా మెరుగుపర్చాలని కోరుతున్నాను. స్మశానవాటికలకు సంబంధించి మునిసిపాలిటీలు, కార్పోరేషన్‌లలో ప్రధానమైన సమస్య ఉన్నది. హిందువులు, ముస్లింలు, క్రిష్టియన్‌లు మొదలైన మతాలవారికెవ్వరికీ ఇప్పటివరకు కూడా స్మశానవాటికలలో సరైన వసతులు కల్పించలేకపోయారు. కాబట్టి ఇప్పుడైనా సరైన వసతులు కల్పించాలని కోరుతున్నాను.

అదే విధంగా ప్రజా భద్రత కోసం హైదరాబాదు నగరంలోని జనసంద్రత కలిగిన మార్కెట్లు, షాపింగ్ కాంప్లెక్సులు, బస్టాండు, రైల్వే స్టేషన్‌లలో సి.సి కెమెరాలను ఏ విధంగా ఏర్పాటు చేశారో అదే విధంగా మిగతా జిల్లాలలో కూడా ఏర్పాటు చేయాలి. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పట్టణాలను ఆధునికీకరించాలని కోరుతున్నాను. మునిసిపల్ భూములను, ఆస్తులను రక్షించడం ద్వారా మనకు మునిసిపల్ ఆదాయం పెంచుకునే అవకాశముంటుంది. ముఖ్యమైన మార్కెట్లలో మల్టీ లెవల్ పార్కింగ్ కాంప్లెక్సులను నిర్మించడానికి ప్లానింగ్ చేయాలి. గడచిన పదిహేను సంవత్సరాల నుంచి అనుమతులు లేని నిర్మాణాలు ఎన్నో చేశారు కాబట్టి వాటిపై ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందనేది తెలియాలి. అక్రమ కట్టడాలను ఏ రకంగా క్రమబద్ధీకరిస్తారనేది కూడా ఆలోచించి రాబోయే రోజులలోనైనా అక్రమ కట్టడాలను అరికట్టాలని మీద్వారా కోరుతున్నాను.

భవన నిర్మాణాలకు అనుమతులు ముప్పై రోజులలో ఇవ్వాల్సిన అవసరమున్నది. గ్రేటర్ హైదరాబాదు మునిసిపాలిటీలో సుమారు 1500 అప్లికేషన్‌లు పెండింగులో ఉన్నాయి. దీనిపైన కూడా ట్రాన్స్‌పరెన్సీ అవసరమున్నది. పంచాయతీరాజ్ శాఖ మంత్రి గారు చాలా యాక్టివ్‌గా ఉన్నారు. రాష్ట్రంలోని అన్ని రోడ్లకు సంబంధించి ఈ మధ్యనే ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి అన్ని రోడ్లను విస్తరింపజేయాలని ఆదేశాలిచ్చారు. నా నియోజకవర్గానికి కూడా రూ.10 కోట్లు మంజూరు చేశారు, వారికి మీద్వారా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గత ప్రభుత్వం రాజీవ్ స్వగృహాల నిర్మాణాలు చేపట్టింది. కానీ వాటికి అప్రోచ్ రోడ్లు వేయడం మాత్రం మరిచారు. వాటికి కూడా మేం ప్రపోజల్స్ పంపించాము. మొత్తం తెలంగాణ రాష్ట్రంలో ఇదే సమస్య ఉన్నది. రాజీవ్ స్వగృహాలలో ప్రజలు నివసిస్తున్నప్పటికీ అప్రోచ్ రోడ్లు లేక ఆర్.టి.సి బస్సులు రావడం లేదు కాబట్టి వెంటనే అప్రోచ్ రోడ్లు వేసేందుకు చర్యలు తీసుకోవాలి. .

ముఖ్యంగా టి.ఆర్.ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో కాన్‌స్టిట్యూషనల్ అమెండ్‌మెంట్ 72, 74 ప్రకారం అధికారాలన్నీ MPTC, ZPTC, MPP, ZP CHAIRMAN, సర్పంచులకు బదలాయిస్తామని చాలా స్పష్టంగా చెప్పారు కానీ ఇప్పుడు ఆ ప్రస్తావన ఎక్కడా రాలేదు. 1992 లో అప్పటి కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని 253-A, 253-B ప్రకారం 73, 74 అమెండ్‌మెంట్లు చేసింది. 73 సవరణ ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థకు 29 అంశాలు, 74 సవరణ ద్వారా మునిసిపాలిటీలకు 18 అంశాలను పొందుపర్చి బాధిత రాష్ట్రాలకు అప్పగించింది. మొత్తం 29 అంశాలలో కేవలం 15 అధికారాలు మాత్రమే గత ప్రభుత్వాలు బదలాయించడం జరిగింది కాబట్టి జి.ఓ.నెం.105 ద్వారా అనేక ప్రయత్నాలు జరిగాయి. మిగతా అన్ని రకాల అధికారాలను డెలిగేట్ చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గతంలో జి.ఓ.నెం.105 ద్వారా గ్రామ పంచాయతీలకు, జిల్లా పరిషత్తులకు, మండల పరిషత్తులకు అధికారాలు బదలాయిస్తూ సుమారు రూ.1200 కోట్ల విలువైన పర్మినెంట్ ఇన్‌కమ్‌ను అప్పట్లో వారికి కేటాయించడం జరిగింది. అయితే ఈ జి.ఓ.నెం.105 లో భాగంగానే ఇసుకు రేవులు, వృత్తి పన్నులు, నీటి తరహా పన్ను, గౌరవ వేతనాలు, రాష్ట్ర, కేంద్ర ఆర్థిక కమిషన్ నిధులు మొదలైనవి నేరుగా సర్పంచులకు, MPTC, ZPTC, MPPలకు అప్పటి ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. ఇసుక రేవులను పంచాయతీరాజ్ శాఖకే అప్పగించి ఇసుక కమిటీలలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు అవకాశం కల్పించి వచ్చే ఆదాయాన్ని దా.ము.ష పద్ధతిలో గ్రామ పంచాయతీలకు, జిల్లా పరిషత్తులకు, మండల పరిషత్తులకు కేటాయించాల్సిన అవసరమున్నది.

కంకర, మొరం మొదలగు మైనర్ మినరల్ క్వారీలు ఆపైన వచ్చే ఆదాయాన్ని కూడా స్థానిక సంస్థలకు దా.ము.ష పద్ధతిలో కేటాయించాల్సిన అవసరమున్నది. వివిధ రకాల గ్రామస్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయి కమిటీలలో సర్పంచులు, MPTC, ZPTC, MPPలకు కూడా ప్రాతినిధ్యం కల్పించాలి. పంచాయతీరాజ్ శాఖను ముందుగా పునరుద్ధరించి పూర్వవైభవం కల్పించాలని కోరుతున్నాను. పంచాయతీరాజ్ మరియు మునిసిపల్ ఉద్యోగుల సర్వీస్ కండీషన్లను మెరుగుపరచి వారి న్యాయమైన డిమాండ్ల గురించి సానుకూలంగా స్పందించి వారికి కూడా అవకాశం కల్పించాలని కోరుతున్నాను. వాటర్ గ్రిడ్ గురించి రూ.2000 కోట్లు కేటాయించారు. సుమారు రూ.25,000 కోట్లు అవసరముంటుందని గతంలోనే ముఖ్యమంత్రి గారు చాలా స్పష్టంగా

చెప్పారు కాబట్టి దీని గురించి ఒక ఫ్యూచర్ ప్లాన్‌ను తయారు చేసుకొని ముందుకెళ్లాలి. ఇంకొక విషయమేమిటంటే ప్రతి గ్రామానికి ఇంటర్నెట్ సదుపాయం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు, ఇది చాలా అభినందనీయం.

అదే విధంగా జాతీయ స్థాయిలో అమలవుతున్న ఉపాధి హామీ పథకాన్ని ఇక్కడ వ్యవసాయానికి అనుసంధానం చేసినట్లైతే బాగుంటుంది. పంచాయతీలను పటిష్టమైన ప్రజాస్వామ్య వ్యవస్థలో తీర్చిదిద్దడానికి ఉద్దేశించిన రాజీవ్‌గాంధీ పంచాయతీరాజ్ స్వశక్తి కిరణ్ అభియాన్ పథకాన్ని కరెక్టుగా యూజ్ చేసుకోవాల్సిన అవసరమున్నది.

4.30 సా. రూ. 35 కోట్లు ఉపయోగించుకోలేదని సమాచారం ఉంది. ఆ డబ్బుని ఉపయోగించుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను. కొత్త రాష్ట్రంలో, కొత్త చట్టాలతో పంచాయతీలను బలోపేతం చేస్తామని ప్రభుత్వం చెబుతుంది. విద్యుత్ బకాయిల పేరుతో ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్, గ్రామ పంచాయతీలను చాలా ఇబ్బంది పెడుతుంది. సంక్షేమ పథకాలు గ్రౌండ్ అవ్వడానికి, ప్రాక్టికల్‌గా, ప్రాపర్ ఫామ్‌లో ముందుకు వెళ్తే బాగుంటుందని, ఆ విధంగా వర్క్ చేయాలని కోరుకుంటున్నాను. ప్రభుత్వ పథకాలకు, కార్యక్రమాలకు సంబంధించి ట్రాన్స్‌పరెన్సీ అవసరం. సామాజిక తనిఖీలు అవసరం. పంచాయతీలకు స్వయంసమృద్ధి ప్రోత్సాహకాలు ఇవ్వవలసిన అవసరం ఉంది. గ్రామ ప్రజలను చైతన్యవంతులను చేయవలసిన అవసరం ఉందని మీ ద్వారా మంత్రి గారిని కోరుకుంటూ నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చింతల రామచంద్రారెడ్డి : (ఖైరతాబాద్)

మాన్యశ్రీ అధ్యక్ష మహోదయులకు ఈ ప్రజాస్వామ్య మందిరంలో ఆసీనులైన మహాశయులకు మనస్ఫూర్తిగా నమస్కరిస్తున్నాను.

అధ్యక్ష మహోదయా!

భావావేశాల జీవగడ్డ, పోరాటాల పురిటిగడ్డ తన ఆత్మాభిమానాన్ని - ఆత్మగౌరవాన్ని ఈ తెలంగాణ కాపాడుకోవడానికి ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి ప్రయాణాన్ని సాగిస్తున్న ఈ శుభతరుణంలో ఒక ప్రజాప్రతినిధిగా ఈ ప్రాంగణంలో ప్రసంగించడం నా పూర్వజన్మ పుణ్యఫలంగా భావిస్తున్నాను.

అధ్యక్షా

అనాదిగా మన భారతీయ సంస్కృతిలో కన్నతల్లికి ఎటువంటి స్థానముందో ఆ కన్న తల్లినే కన్న నేల తల్లికి అటువంటి స్థానం అంతే గౌరవంకూడా ఉంది. అధ్యక్షా...అందుకే ఒక శాసన సభ్యుడి కంటే ముందుగా ఒక తెలంగాణ తల్లి ముద్దుబిడ్డగా మీతో సాటి సభ్యులతో తోటి తెలంగాణ తమ్ముళ్ళతో చెల్లెళ్ళతో నాలో ఉన్న ఈ భావావేశాన్ని పంచుకుంటున్నాను.

అధ్యక్షా

- మన భారతదేశ చిత్రపటం చూసినట్లయితే భారతమాత నిలబడి తనబిడ్డలకి అభయమిస్తున్నట్లు అగుపిస్తుండే అదే మన తెలంగాణ చిత్రపటం చూసినట్లయితే కూర్చుని బిడ్డకి పాలిచ్చే పచ్చి బాలింతరాలుగా అగుపిస్తుంది.

- ఆదిలాబాద్ ఆ తల్లికి శిరస్సు.... అందుకే శిరస్సులో ఉన్న జ్ఞానానికి చిహ్నంగా భాసర సరస్వతి ఆ జిల్లాలో కొలువై ఉంది.

- నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలు తన రెండు భుజాలు. కాబట్టే తెలంగాణ ప్రత్యేక ఉద్యమ భారాన్ని ఇక్కడి ప్రజలు తమ భుజస్కందాలపై మోశారధ్యక్షా.

- మెదక్ తన మెడ, ఆ గొంతులో మంజీరానాదం మర్మోగుతూ అనుక్షణం తెలంగాణ దాహార్తిని తీరుస్తుంది.

- వరంగల్లు ఆ తల్లికి గుండెకాయ...నాటి కాకతీయులకైనా నేటి కాకతీయ విద్యార్థులకైనా ఆ గుండె ధైర్యం ఆ గుండెకాయ ఇచ్చిందే అధ్యక్షా. ఈ గుండెలో పుట్టిన ధైర్యమే యావత్ తెలంగాణని పోరాటాలకు ఉసిగొలిపి ఈ ఘనవిజయాన్ని సాధించిపెట్టింది.

- ఇక రంగారెడ్డి నడుం లాంటిది అధ్యక్షా. ఇక్కడి ప్రజలు నడుంబిగించబట్టే ఇంతటి ఉద్యమం సాధ్యపడింది.

భౌతిక శాస్త్రం

- తననాభి మన హైదరాబాద్. భౌతిక శాస్త్రం ప్రకారం శరీర భారమంతా నాభిదగ్గర కేంద్రీకృతమౌతుంది అధ్యక్షా. అదేవిధంగా తెలంగాణకి నడిబొడ్డులో ఉన్న హైదరాబాద్ మన ఆర్థిక భారాన్ని మోస్తూనే ఉంటుంది.

- నల్గొండ ఆ తల్లి ఒడి. ఈ ఒడిలోనే తెలంగాణ బిడ్డను కూర్చోబెట్టుకొని మహబూబ్‌నగర్ - ఖమ్మం జిల్లాలని పాలిండ్లుగా చేసి ఆ జిల్లాల్లో ప్రవహించే క్రిష్ణా - గోదావరి జీవజలాలని పాలుగా చేసి కడుపు నింపుతుందధ్యక్షా.

- అటువంటి తల్లి బిడ్డలంగాబట్టే ఎన్ని కష్టాలొచ్చినా సహించి - ఎన్ని నష్టాలొచ్చినా భరించి ఈ దేశంలో మనకంటూ ఒక స్థాయిని సంపాదించి ఈ రోజు గర్వంగా తలెత్తుకు నిలబడ్డాం అధ్యక్షా.

- ఇంతటి భావావేశాల మధ్య ఇన్ని భావోద్వేగాల మధ్య ప్రవేశ పెట్టిన మొట్టమొదటి తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ అంకెలు చెప్పే ఆర్థిక బడ్జెట్‌గానే కాకుండా ఆత్మతృప్తి కలిగించే హార్థిక బడ్జెట్‌గా కూడా ఉండాలని నా అభిప్రాయం అధ్యక్షా.

ఈ బడ్జెట్ కేవలం సంఖ్యల గారడీగా మిగిలపోయేదా లేక మనవాళ్ళ పేదరికపు సంకెళ్లను తొలగించేదా అని మనం ఆలోచించుకోవాలి. ఈ బడ్జెట్ ఆర్భాటాలకు పోయేదా...లేక ఆరిపోతున్న దీపాలు వెలిగించేదా అన్న విషయాన్ని మనమొకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి ఇక వివరాల్లోకి వెళదాం అధ్యక్షా.

ఇక విషయాలకొస్తే, స్వయంగా మన ముఖ్యమంత్రి గారు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖను చూస్తున్నారు. మన మున్సిపాలిటీలు, కార్పోరేషన్లు 17 రకాల పనులు చేస్తున్నాయి. మన రాష్ట్రంలో 62 మున్సిపాలిటీలు, 6 మున్సిపల్ కార్పొరేషన్‌లు ఉన్నాయి. దీనికి పెట్టిన బడ్జెట్ అయిదు వేల నాలుగు వందల ముప్పై కోట్ల డెబ్బై అయిదు లక్షల పదిహేడు వేల రూపాయలు అధ్యక్షా. ఆ డబ్బుతో, 17 రకాల పనులు ఈ మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లు ప్రతినిత్యం చేయ వలసి ఉంది. They are: Urban Planning including Town Planning. Regulation of land use and construction of buildings, roads and bridges, water supply for domestic, industrial and commercial purpose, public health, sanitation, conservancy and soil waste management, slum improvement and upgradation, provision of urban amenities and facilities such as parks, gardens, playgrounds, burial grounds, cremation grounds and electric cremation, cattle ponds and prevention of cruelty towards animals, vital statistics including registration of births and deaths, public amenities including street lights,

parking lots, bus stops and public conveniences, regulation of slaughter houses, urban poverty elimination, planning for economic and social development, urban forestry, protection of environment and ecological aspect, safeguarding the interest of the weaker sections of the society including the handicApped and mentally retarded, promotion of cultural education. ఇకపోతే, మన ముఖ్యమంత్రి గారు మన రాష్ట్రాన్ని, కేంద్రప్రభుత్వం కూడా దేశంలోని అన్ని పట్టణాలను స్లమ్‌లెస్ సిటీలుగా చేయాలని అనుకున్నారు. మన ముఖ్యమంత్రి గారు తెలంగాణ రాష్ట్రంలో అన్ని చోట్ల, అందరికీ ఇళ్లు నిర్మించాలని, స్లమ్‌లెస్ సిటీలుగా చేయాలని చెప్పిన విషయాన్ని గుర్తుచేస్తున్నాను. హైదరాబాద్‌ని వరల్డ్‌క్లాస్ సిటీ చేయాలని అన్నారు. ఇంతకు ముందు మిత్రులు కూడా మాట్లాడుతూ చెప్పారు, చాలా సంతోషం. గ్రేటర్ హైదరాబాద్‌లో 1100 నోటిఫైడ్ స్లమ్ ఏరియాస్ ఉన్నాయి. మొత్తం 1400 పైచిలుకు మురికివాడలు ఉన్నాయి. మనం రోడ్లను చూసి, లైట్లను చూసి, మెయిన్ రోడ్లలో ఉన్నటువంటి పార్కులను చూసి మురిసిపోతున్నాము. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌లో ఉన్నటువంటి మురికివాడల్లో డ్రైనేజీలు నిత్యం పొంగి ప్రవహిస్తుంటాయి, మంచి నీళ్లు ఉండవు, వీధి దీపాలు సరిగ్గా ఉండవు, వర్షాలు వస్తే నడవడానికి దారి కూడా సరిగ్గా ఉండదు, ఇళ్లు కూలిపోతుంటాయి. ఇవన్నీ మనం పట్టించుకోవడం లేదు. విశ్వనగరాన్ని చేద్దామన్న ముఖ్యమంత్రి గారి ఆలోచనికి మేము చేయూతనివ్వడానికి సిద్ధంగా ఉన్నాము కాని ఆ విశ్వనగరాన్ని విషపూరిత నగరంగా చేయవద్దని మా కోరిక.

అధ్యక్షా, వర్షాలు వస్తే రోడ్లు ఏ రకంగా ఉంటాయో మనం చూస్తున్నాము. జనాభా రోజు రోజుకీ పెరిగిపోతుంది. గత సంవత్సరం గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ రెవెన్యూని చూసినట్లయితే రూ. 2616 కోట్లు ఉంది. అంత డబ్బుని కలెక్ట్ చేశారు. ఈ సంవత్సరం TRSKCR అని పెట్టారు చాలా సంతోషం. రూ.15000 పైన జీతం ఉన్నట్లయితే, ప్రొఫెషనల్ ట్యాక్స్ పేరుతో రూ.150 మున్సిపల్ కార్పొరేషన్‌కి రావాలి. ఇది కమర్షియల్ ట్యాక్స్ శాఖ వారు వసూలు చేస్తారు. కనీసం ఈ పేరుతో ప్రతి సంవత్సరానికి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కి రూ. 500 కోట్లు ఆదాయం వస్తుంది. 2011-12 లో రూ. 50 కోట్లు, 2012-13 లో రూ. 50 కోట్లు, 2013-14లో రూ. 100 కోట్లు, కమర్షియల్ ట్యాక్స్ వారు వసూలు చేశారు. ఈ విషయమై సమగ్రమైన ఆలోచన చెయ్యాలని మేము వారికి సూచనలిస్తున్నాము. ప్రొఫెషనల్ ట్యాక్స్ పేరుతో సంవత్సరానికి అయిదు వందల కోట్ల రూపాయల ఆదాయం రావలసి ఉంది. ఇది కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. నూటికి తొంభై శాతం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కి రావాలి. మిగత కార్పొరేషన్‌లకు, మిగతా మున్సిపాలిటీలకు ఈ రకంగానే రావాలి. కమర్షియల్ ట్యాక్స్ వాళ్లు రూ. 30,000 కోట్లు వసూలు చేసినప్పటికీ ఆ డబ్బుని మున్సిపాలిటీలకు, కార్పొరేషన్‌లకు ఇవ్వకుండా నిమ్మకు నీరెత్తినట్లున్నారు. ఎన్నిసార్లు అడిగినా డబ్బు ఇవ్వడం లేదు.

అధ్యక్షా, ఇక ఎంటర్‌టెయిన్‌మెంట్ ట్యాక్స్. చాలా మంది సినిమాలకు వెళ్తుంటారు. దాంట్లో 25 శాతం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కి, మిగతా మున్సిపల్ కార్పొరేషన్లకు రావాలి. అది కూడా సరైన పద్ధతిలో రావడం లేదు. దీని పేరుతో ప్రతి సంవత్సరం రూ. 100 కోట్లు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కి ఆదాయం వస్తుంది. వెబ్‌సైట్‌ని మున్సిపల్ కార్పొరేషన్‌కి ఇచ్చినట్లయితే, నీళ్లకు ఎంత డబ్బు వచ్చింది, ఎన్ని టికెట్లు అమ్ముడుపోయాయి, హౌస్ ఎంత వరకూ ఫుల్ అయ్యింది అనే విషయాలు స్పష్టంగా మున్సిపల్ కార్పొరేషన్‌కి తెలియడానికి అవకాశం ఉంటుంది. కాని సినిమా థియేటర్ల యాజమాన్యం కుమ్మక్కై, టికెట్లు మాకు తక్కువగా అమ్ముడుపోయాయని చెబుతున్నారు. ఇది కూడా కమర్షియల్ ట్యాక్సెస్ వాళ్లు వసూలు చేస్తున్నారు. వంద కోట్ల రూపాయల ఇనకమ్ రావాలి. 2013-14లో ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. 2012-13 లో ఆరు లక్షల రూపాయలు ఇచ్చారు. 2011-12 లో రూ. 30.46 కోట్లు ఇచ్చారు. 2014-15 సంగతి దేవుడికి తెలుసు.

ట్యాంక్ బండ్‌ను క్లీన్ చేయాలన్నారు. పై నుండి వచ్చే వ్యర్థ పదార్థాలను డైవర్ట్ చేసి, దానిని క్లీన్ చేస్తే తద్వారా తాగడానికి 1 టిఎంసి వాటర్‌కు అవకాశం ఉంటుందని అన్నారు. ఇది సాధ్యమా? గత కొన్ని సంవత్సరాల నుండి బాలానగర్, జీడిమెట్ల, సనత్‌నగర్, ఎర్రగడ్డ ఫ్యాక్టరీల నుండి వ్యర్థ పదార్థాలు వస్తున్నాయి. ఇక్కడ ఖైరతాబాద్ ఫ్లైఓవర్ పక్కనే వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ పెట్టారు. దాంట్లోకి నీళ్లు వదులుతున్నారు. పివి నరసింహారావు ఘాట్ దగ్గర నుండి వస్తున్న కెమికల్ వాటర్‌కి సంబంధించి సరైన చర్య తీసుకోమని ఎప్పటి నుండో చెబుతున్నారు. ప్రభుత్వాలు, కార్పొరేషన్లు పట్టించుకోవడం లేదు. ఈనాడు సడన్‌గా ఒకేసారి వంద కోట్ల రూపాయలతో డైవర్ట్ చేస్తామంటున్నారు. ఒకవేళ డైవర్ట్ చేస్తే ఆ కెమికల్ వాటర్ ఎక్కడికి వెళ్లాలి? ఆ కెమికల్ వాటర్‌ను మూసిలో కలిపే ప్రయత్నం చేస్తే

రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు కలుషిత జలాలు వస్తాయి. నల్గొండ జిల్లా ప్రజలు ఇప్పటికే ఫ్లోరైడ్ వాటర్ తాగుతున్నారు. మళ్లీ ఈ కెమికల్ వాటర్‌ని వాళ్లకి అందిస్తే, వాళ్ల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ఒకసారి ఆలోచించాలి. హుస్సేన్‌సాగర్ వాటర్‌ని క్రిందికి వదలాలి. నిదానంగా ఏప్రిల్, మే మాసం నాటికి వదిలినట్లయితే, దానికింద పేరుకుపోయిన మట్టిని ఏ రకంగా తీస్తారు, ఎక్కడ వేస్తారో అనేది క్వశ్చన్‌మార్క్. హుస్సేన్‌సాగర్ చుట్టూ పెద్ద బంగళాలు కట్టాలని ప్లాన్ చేస్తున్నారు. ఇప్పుడున్నటువంటి మున్సిపల్ కార్పోరేషన్ బంగ్లాను కూలగొట్టి కాంప్లెక్స్ కట్టాలని ప్రయత్నం చేస్తున్నారు. ఖైరతాబాద్, ముషీరాబాద్, అంబర్ పేటలలో ప్రవహించే మూసి నది చుట్టుపక్కల ప్రాంతాన్ని ఆక్రమించి ఇళ్లు కట్టుకున్నారు.

4.45 సా. దానికి రిటైనింగ్ వాల్ కట్టమని మేం ముగ్గురం ఎమ్మెల్యేలం వెళ్లి చెప్పాం. వారు చెబుతున్నదేమిటంటే గత యాభై సంవత్సరాల నుంచి వచ్చిన వాటర్ ఫ్లోను లెక్కగా తీసుకొని ఎక్కడివరకు వరద వస్తుందో అక్కడ రిటైనింగ్ వాల్ కడతామని చెబుతున్నారు. హుస్సేన్‌సాగర్ ఎఫ్‌టిఎల్ పరిధిలో మట్టితోలి సంజీవయ్య పార్కు ఏర్పాటుచేశారు. అది ఎఫ్‌టిఎల్ పరిధిలో లేదా? అక్కడ మరలా 121 అంతస్తులతో కాంప్లెక్స్ కడతామంటున్నారు. అదెలా సాధ్యమవుతుందో నాకు అర్థం కావడం లేదు. ముఖ్యమంత్రి గారి ఆలోచనలకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నానని ఏమీ అనుకోవద్దు. ఎన్నికలకు ముందు నక్కలగండి ప్రాజెక్టు ప్రస్తావనకు వచ్చినపుడు నేను ముఖ్యమంత్రి అయిన తరవాత ప్రాజెక్టు దగ్గర కుర్చీ వేసుకొని ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తిచేపిస్తానని ముఖ్యమంత్రి చెప్పారు. అందుకు ఆ ప్రాంత ప్రజలు చాలా సంతోషించారు. కానీ ఇటీవల ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ నేను చెప్పినది నిజమే, కానీ సాధ్యం కావడంలేదన్నారు. మొన్న నేను ఒక విషయం ప్రస్తావించినపుడు హరీశ్ రావు గారు మాట్లాడుతూ అధికారులను మీరు అలా అనవద్దు అన్నారు. అధికారులిచ్చే సమాచారం మీద పూర్తిగా ఆధారపడకుండా మనకు కూడా కొంత అవగాహన ఉండాలి. సంజీవయ్య పార్కులో 121 అంతస్తులతో కాంప్లెక్స్ కడతామంటున్నందున ఆలోచించాలని మరొకసారి కోరుతున్నాను.

మనకు హైదరాబాద్ నగరంలో పార్కులు చాలా తక్కువగా ఉన్నాయి. కానీ ఇందిరా పార్కులో వినాయకసాగర్ కడతామంటున్నారు. హుస్సేన్‌సాగర్‌లో వినాయక విగ్రహాలు నిమజ్జనం చేయడానికి ఉదయం 8.00 గంటల నుంచి ప్రారంభిస్తే రెండోరోజు అర్ధ రాత్రి దాటితే తప్ప వినాయక విగ్రహాల నిమజ్జనం పూర్తి కాదు. ఇందిరాపార్క్‌లో వినాయకసాగర్ నిర్మిస్తే లంగ్ స్పేస్ ఎక్కడికి పోతుంది? ఆ కార్యక్రమంకోసం ఇంకో విధంగా ఆలోచించాలని కోరుతున్నాను. మెట్రో రైల్ నిర్మాణంలో హెరిటేజ్ భవనాలను కాపాడాలని ముఖ్యమంత్రిగారు అంటున్నారు. రాజ్‌భవన్ పక్కనున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవనం, ఆ పక్కనే ఉన్న దిల్‌కుశ అతిథిగృహం హెరిటేజ్ భవనాలు కాదా? ఆ భవనాల ప్రాంతంలో 80 అంతస్తులతో భవనాలు నిర్మిస్తామంటే పక్కనున్న రాజ్‌భవన్‌లో గవర్నర్, భారత ప్రధాని, రాష్ట్రపతితోబాటు విదేశాల నుంచి వచ్చే అతిథులు, అత్యంత ప్రముఖులు బసచేసే రాజ్‌భవన్‌కు భద్రత ఉంటుందా?

హైదరాబాద్ నగరంలో వీధి దీపాల విషయానికొస్తే, భారత ప్రభుత్వంలోని ఎన్టీపీసీ, పవర్‌గ్రిడ్, ఆర్ఈసీ తదితర నాలుగైదు సంస్థలు యావత్‌దేశంలో వీధి దీపాలకు ఎల్ఈడీ దీపాలు ఉపయోగించినట్లయితే ఆరు వోల్టుల దీపం కూడా బాగా పొద్దుపోయిన తరువాత 24 వోల్టుల దీపంలాగా వెలుగు ఇస్తుంది కాబట్టి హైదరాబాద్ నగరంలో 3,29,000 స్తంభాలు వేసి ఎల్ఈడీ బల్బులు పెట్టినట్లయితే సంవత్సరానికి రూ.30 కోట్ల ఆదా అవుతుంది. ప్రస్తుతం సంవత్సరానికి జీహెచ్ఎంసీ పరిధిలో వీధి దీపాలకు రూ.120 కోట్లు ఖర్చు అవుతుంది. హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలిలో కొన్ని ఎల్ఈడీ లైట్లు అమర్చి ప్రయోగాత్మకంగా పరీక్షించారు. భారత ప్రభుత్వం కూడా ఎల్ఈడీ లైట్ల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నది. 3,29,000 స్తంభాలు వేసి ఎల్ఈడీ బల్బులు పెట్టినట్లయితే సంవత్సరానికి రూ.30 కోట్ల ఆదా కావడంతోబాటు స్తంభాలకు రంగుపోయినా, బల్బు పాడైనా ఎనిమిది సంవత్సరాలపాటు వారే బాధ్యత తీసుకుంటారు కాబట్టి ముఖ్యమంత్రి గారు ఈ విషయంలో నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. హైదరాబాద్ నగరంలో 8800 కి.మీ. పైచిలుకు రోడ్లు ఉన్నా బీటీ రోడ్లు వేసినది 4,052 కి.మీ. కాగా సి.సి. రోడ్లు 3305 కి.మీ. కాగా మెటల్ రోడ్డు 461 కి.మీ. మట్టి రోడ్లు ఇంకా 981 కి.మీ. ఉన్నాయి. ఇద్దరు ముఖ్యమంత్రులు, గవర్నర్ ఉన్న నగరంలోనే ఈ పరిస్థితి ఉంటే ఆరు కార్పోరేషన్లు, 62 మునిసిపాలిటీలలో పరిస్థితి ఎలా ఉందో ఒకసారి ఆలోచించాలి. మునిసిపల్ పరిపాలన శాఖకు కేటాయించిన రూ.5436.75 కోట్లలో హెచ్ఎండీఏకు రూ.1120కోట్లు అనగా మొత్తం ఆ శాఖ బడ్జెట్‌లో 25 శాతం హెచ్ఎండీఏకు ఇచ్చారు. మునిసిపాలిటీలలో చాలా తక్కువ సంఖ్యలో సిబ్బంది ఉన్నారు. అందుకు అవసరమైన నిధులు సమకూర్చాలి.

హైదరాబాదు నగరంలోని 1120 మురికివాడలలో డ్రైనేజీ, శానిటేషన్, రోడ్లు, ఫుట్‌పాత్‌లు, కమ్యూనిటీ హాళ్లు నిర్మించడానికి

కేటాయించినది రూ.250 కోట్లు. హరిత పథకం కింద రూ.25 కోట్లు కేటాయించారు. లక్షా ఆరు వేల కోట్లలో రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాద్ నగరానికి మీరు కేటాయించినది రూ.250కోట్లు, మెట్రో వాటర్ బోర్డుకు కేటాయించినది రూ.601కోట్లు. హైదరాబాద్ నగరానికి, మెట్రోవాటర్ వర్క్సుకు, హెచ్ఎండీఏకు కేటాయించిన మొత్తం మినహాయిస్తే రూ.3362 కోట్లు మాత్రమే మిగిలిన రాష్ట్రంలోని 5 కార్పోరేషన్లు, 62 మునిసిపాలిటీలకు ప్రస్తుత బడ్జెట్‌లో కేటాయించారు. ఆ మొత్తం ఏమాత్రం సరిపోదు. బంగారు తెలంగాణ చేద్దామంటున్నారు, మునిసిపాలిటీ ఉద్యోగుల జీతాలకు పోను మిగిలిన మొత్తం ఏ కోశానా సరిపోదు.

(బెల్)

పంజాబ్ రాష్ట్రంలో గ్రామాలలో అన్ని రకాల మౌలికసౌకర్యాలు కల్పించి పట్టణాలకు, నగరాలకు వలసలను ఏ విధంగా నివారిస్తున్నారో ఆ విధానాన్ని మన రాష్ట్రంలో కూడా పాటించాలి. గ్రేటర్ హైదరాబాద్‌లో 33 పార్కులు 187 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించియున్నాయి. థీమ్ పార్కు 83 ఎకరాలు, 13 బయోడైవర్సిటీ పార్కులు 67 ఎకరాలు, 12 లేక్ పార్కులు 519 ఎకరాలలో ఉన్నాయి. కాలనీలలో 583 ఎకరాలలో పార్కులున్నాయి. ట్రీ పార్కులు 324 ఎకరాలు, 940 ఎకరాలలో ఓపెన్ స్పేస్ ఉంది. ట్రాఫిక్ ఐల్యాండ్స్ 145 ఎకరాలలో ఉన్నాయి. అటువంటి హైదరాబాదుకు రూ.250 కోట్లు కేటాయిస్తే ఏ విధంగా సరిపోతుందో ఒకసారి ముఖ్యమంత్రిగారు ఆలోచించాలి.

(బెల్)

అధ్యక్షా, 20 నిమిషాలే అయినది. 51,460 ఇళ్లు జి+3 విధానంలో హైదరాబాద్ నగరంలో మంజూరయ్యాయి. అందులో మొదటి దశలో 49,000 మంజూరయ్యాయి. ఇంటి విస్తీర్ణం 25.25 చ.మీ. ప్లింత్ ఏరియా 272 చ.అడుగులు, విలువ లక్షరూపాయలు. రెండో దశలో 4,750 ఇళ్లు మంజూరు కాగా ఇంటి విలువ రూ.2,24,000/-లు, 367 చ.అ. మూడో దశలో 25,196 ఇళ్లు మంజూరు కాగా ఇంటి విలువ రూ.2,67,650/-లు, 367 చ.అ. వాటిలో ఇప్పటివరకు పూర్తి అయినవి 30,447 ఇళ్లు మాత్రమే. నగరంలోని 67 మురికివాడలలో నిర్మాణం పూర్తై కేటాయించడానికి 12,950 ఇళ్లు సిద్ధంగా ఉన్నాయి. హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్ జిల్లా కలెక్టర్లు ఇళ్లు లబ్ధిదారులకు కేటాయించడానికి సమయం కేటాయించడం లేదు. వీటి నిర్మాణంలో 50శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం, 20శాతం రాష్ట్రప్రభుత్వం కేటాయిస్తుండగా జీహెచ్ఎంసీ 30శాతం భరిస్తుంది. గ్రేటర్ హైదరాబాద్‌లోని 1476 మురికివాడలలో 19,51,200 జనాభా ఉన్నారు. నగర జనాభాలో 28.65 జనాభా మురికివాడలలో ఉన్నారు. మురికివాడల విస్తీర్ణం నగర విస్తీర్ణంలో 80 చ.కి.మీ.లు 12 శాతంగా ఉంది. నగరంలో హౌసింగ్ ప్రాజెక్ట్ పూర్తి వ్యయం రూ.9292కోట్లు. మురికివాడలలో నాలుగు లక్షల కుటుంబాలు నివసిస్తున్నాయి. వారిలో 1,87,329 మందికి పక్కా ఇళ్లు ఉన్నాయి. సెమీ పక్కా ఇళ్లు1,77,842 ఉన్నాయి. కచ్చా ఇళ్లు 40,876 ఉన్నాయి.

MADAM DEPUTY SPEAKER: Please conclude.

శ్రీ చింతల రాంచంద్రారెడ్డి: అధ్యక్షా, గౌరవ మంత్రులు చాలా మంది ముఖ్యమంత్రిగారిని పొగిడారు. కెటిఆర్ గారు యువకులు, వారు మూడవసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారని అనుకుంటాను. గ్రామీణాభివృద్ధికి రూ.5443కోట్లు కేటాయించారు. ఇంతకు ముందు చెప్పినట్లుగా జాతీయ ఉపాధి హామీ పథకం కింద కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు తగ్గాయి. తెలంగాణ రాష్ట్రం మొత్తానికి ఆ పథకం కింద నిధులు పెంచమని మేం కూడా కేంద్ర ప్రభుత్వాన్ని కోరాం, కేంద్రం వద్దకు అఖిలపక్షం తీసుకెళితే మేం కూడా వస్తాం. రాష్ట్రంలో పది జిల్లాలో 64,044 కి.మీ.ల గ్రామీణ రహదారులున్నాయి. పిఎంజిఎస్‌పై కింద 9,463 కి.మి. రోడ్లు ఇప్పటివరకు అభివృద్ధి చేశాం. 2014-15లో 1,398 కి.మీ.ల రోడ్లు వేయాలని ప్రణాళిక వేసుకొన్నా రూ.923కోట్లు మంజూరైనా ఇప్పటివరకు వేసినది రూ.43.63 కోట్లు వెచ్చించి రోడ్లు వేసినది 96.73 కి.మీ. మాత్రమే. పంచాయతీరాజ్ సంస్థలకు 72, 73 రాజ్యాంగ సవరణల ద్వారా కల్పించబడ్డ అధికారాలను ఇంతవరకు పంచాయతీలకు బదలాయించలేదు. మన రాష్ట్రంలో తొమ్మిది జిల్లాపరిషత్తులు, 438 మండలాలున్నాయి, 8685 గ్రామ పంచాయతీలున్నాయి. పిఎంజిఎస్‌పై కింద ఇంతకు ముందు మనం అనుకున్నట్లుగా మనం 10,000 కి.మీ. రోడ్లు కూడా మనం పూర్తి చేసుకోలేదు. మిగిలిన రోడ్లను మనం ఎప్పటివరకు పూర్తిచేయగలుగుతాం? 67 సంవత్సరాల స్వాతంత్ర్యానంతరం కూడా తారు రోడ్డును చూడని ప్రజలు, లైట్లు చూడని ప్రజలు కూడా తెలంగాణలో ఉన్నారు.

**5.00 సా.**

ఏ.బి. వాజ్‌పేయి గారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ప్రధానమంత్రి సడక్ యోజన పథకం పనికి అయ్యే ఖర్చు ఎంత? ఎన్ని రోజులలో ఆ పని పూర్తవుతుంది, దాని విడ్త్ ఎంత, కాంట్రాక్టర్ పేరు, ఫోన్ నంబర్ మొదలైన విషయాలను డిస్ప్లే

చేయాలని చెప్పడం జరిగింది. కొన్ని గ్రామాల్లో మంచినీటి కోసం మహిళలు సంకలో పిల్లను, నెత్తి మీద బిందతో కొన్ని కిలోమీటర్ల దూరం నడుచుకుంటు వెళ్లి తెచ్చుకోవాల్సిన దుస్థితిని ఇప్పటికి మనం చూస్తూనే ఉన్నాం. మనందరం కూడా ఈ విషయంపై బాధ పడాలి, మనందరం కూడా సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి.

శ్రీ ఈటల రాజేందర్ (ఆర్థిక శాఖ మంత్రి)ః అధ్యక్షా, లక్ష్మణ్ అన్నారు సబ్జెక్ట్‌పై మాట్లాడుతున్నారు. కేంద్రంలో మీ పార్టీ గొప్ప మెజారిటీతో ప్రభుత్వంలోకి వచ్చింది. మోడిగారు ఆకలిబాధలు తెలిసినవారు. తెలంగాణా కొత్త రాష్ట్రం ఏర్పడింది. తెలంగాణాలో చేపట్టిన వాటర్‌గ్రిడ్ ప్రాజెక్ట్‌కు సుమారు రూ.30-35వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. మీరు కేంద్రం ద్వారా రూ10వేలకోట్లు ఈ ప్రాజెక్ట్‌కు ఇప్పిస్తే మాకు చాలా సంతోషంగా ఉంటది.

శ్రీ సిహెచ్. రామచంద్రారెడ్డిః రాజేందరన్నకు అన్నీ తెలుసు. ఆర్థిక మంత్రి అయ్యిండు. కడుపులో మంటతో ఈ స్థాయికి వచ్చిండు. అన్ని సౌకర్యాలుంటే ఎవరు కూడా పైకిరాలేరు, కడుపులో మంటఉంటనే పైస్థాయికి వస్తారు. మేము రూ.10వేలకోట్లు తెస్తామా? 20వేలకోట్లు తెస్తామానే విషయం రాజేందరన్నకు తెలుసు. అన్ని తెచ్చే వాళ్లమయితే అక్కడే కూర్చోనేవాళ్లము. మీరిచ్చిన ఆశీర్వాదం ద్వారా మన ఆశయాల కొరకు మన ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో మన అందరం వెళ్లి కేంద్రంతో కొట్లాడి మనకు ఏంకావాలో, మనకు రావాల్సిన నిధులను తీసుకొచ్చుకుందాం .

శ్రీ ఈటెల రాజేందర్ః రాజ్‌నాథ్‌సింగ్ గారు తెలంగాణా కష్టకాలంలో ఉన్నప్పుడు భుజం ఆనించిన పార్టీ, తెలంగాణా జెసీలో ప్రధానపాత్ర పోషించిన పార్టీ అని ఈ ఉదయం మా ముఖ్యమంత్రిగారి మీ గురించి చాలా గొప్పగా చెప్పారు. ముఖ్యమంత్రిగారు మనకు గొప్ప ఖితాబిచ్చిండని మీరెళ్లి మొదలు చెప్పిరండి. మీరు వెళ్లి తెలంగాణా నిర్మాణంలో, బంగారు తెలంగాణా ఏర్పాటు కోసం, ప్రజల కష్టాలు తీర్చడంకోసం మా ముఖ్యమంత్రిగారు రోడ్ల, నీళ్ల విషయంలో అనేక ప్లాన్స్ చేస్తున్నారని చెప్పిరండి. తప్పకుండా పోదాంపదండి.

డా.కె.లక్ష్మణ్ః అధ్యక్షా, చాలా సంతోషం. గౌరవ ఆర్థికమంత్రి, ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా మంచి మనస్సుతో ఫెడరల్ సిస్టమ్‌లో కేంద్రప్రభుత్వం ద్వారా రాష్ట్రఅభివృద్ధికి చేయవలసిన పనుల గురించి మంత్రిగారు, ముఖ్యమంత్రి, మనందరం మంచి మనస్సుతో నరేంద్రమోడి గారిని కలిస్తే వారు తప్పకుండా సహాయం చేస్తారు. వారు కష్టాలనుంచి వచ్చినవారు, కష్టం అంటే తెలిసిన వారు. ప్రజాస్వామ్యం ఎంతగొప్పదంటే ఒక చాయ్ అమ్ముకునే వ్యక్తి ఈ దేశానికి ప్రధాన మంత్రిగా ఉన్నటువంటి చరిత్ర మన భారతదేశ చరిత్ర. ఈరోజు ప్రపంచదేశాలన్ని కూడా మనదేశ నాయకత్వాన్ని కొనియాడుతున్నాయి. మనం కూడా ఒక మంచిమనసుతోపోదాం. దయచేసి వైషమ్యాలకు పోకుండా రాష్ట్రవిభజన చట్టం ప్రకారం మన తెలంగాణాకు రావాల్సినవన్ని రాబట్టుకుందాం. అదేవిధంగా మనం కూడా కేంద్రం సఖ్యతతో ముందుకు పోయే ప్రయత్నం చేయాలని మీ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

మేడమ్ డిప్యూటి స్పీకర్ః రామచంద్రారెడ్డి గారు మీరు 2 నిమిషాలలో పూర్తి చేయండి. మీరు ఇప్పటికే 35 నిమిషాలు మాట్లాడారు, మిగతా గౌరవసభ్యులు కూడా మట్లాడాలి.

శ్రీ సిహెచ్. రామచంద్రారెడ్డి ః కేంద్రప్రభుత్వం నుంచి మనకు ఎన్ని బస్సులు వచ్చాయో చెప్పాలని ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్ గారిని చెప్పమనండి. వెంకయ్యనాయుడు గారితో మాట్లాడి వచ్చినాం . మీరు ఎక్కడైతే బస్సులు కొంటారో అక్కడినుండి మీరు ఆర్డర్ ఫామ్ ఇవ్వండి. వెంటనే మీకు ఒక్క నిమిషంలో చెక్ వ్రాసి పంపిస్తానని చెప్పడం జరిగింది. ఆ సమయంలో హరీశ్‌రావు గారు, ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్ గారు కూడా ఉన్నారు.

శ్రీ పి. మహేందర్ రెడ్డి (రవాణా శాఖ మంత్రి)ః మంత్రిగారిని కలిసిన సమయంలో నేను, హరీశ్ రావుగారు, రామచంద్రారెడ్డిగారు ఉన్నారు. మంత్రిగారు వారం రోజుల్లో అన్ని పూర్తి చేసి పంపండని చెప్పినారు, వారం రోజులకన్నా ముందుగానే నేను వెళ్లి పర్సనల్‌గా వెళ్లి ఇచ్చిరావడం జరిగింది. సభ్యులు వారు చెప్పినట్లుగా తొందరగా ఇప్పించినట్లయితే బాగుంటుంది.

శ్రీ సిహెచ్. రామచంద్రారెడ్డి ః తప్పనిసరిగా ఇప్పిద్దాం . పెన్షన్స్ విషయంలో రూ.800కోట్లు కేంద్రం నుంచి వస్తున్నదిగా రాజేందరన్న. ఇందులో రూ. 600కోట్ల వచ్చాయి, రావాల్సిన రూ.200కోట్లను కూడా తెద్దాం. వాటర్ గ్రిడ్‌గానీ, గ్రామీణాభివృద్ధిగానీ, సర్వశిక్ష అభియాన్ స్కూల్స్‌కు కూడా కేంద్రం నుంచే నిధులు వస్తున్నాయి కదా. అటల్ బిహారివాజ్‌పేయి గారు ప్రదానమంత్రిగా ఉన్నప్పుడు చేపట్టిన పథకం.

మేడమ్ డిప్యూటి స్పీకర్ః రామ్ చంద్రారెడ్డి గారు మీరు 2 నిమిషాలలో కంప్లీట్ చేయండి. మీరు ఇప్పటికే 40 నిమిషాలు మాట్లాడారు. ఇంకా మీ దగ్గర ఇంకేమైనా విషయాలుంటే మంత్రిగారికి పంపించండి. 2నిమిషాల్లో పంచాయతి రాజ్ గురించి మట్లాడండి.

శ్రీ సిహెచ్. రామచంద్రారెడ్డి : పంచాయతీ రాజ్‌కు మంత్రిగారు రూ.8623కోట్ల 10వేల రూపాయలు కేటాయించారు. దీంట్లో పల్లెల్లో ఉన్న ప్రజల మంచినీటి విషయంలో కానీ, హరిజన, గిరిజనులు ఉండే ప్రాంతాలలో రోడ్ల, హాస్పిటల్ విషయంలో వైద్యులు లేక , ఆదిలాబాద్ జిల్లాలో దోమలు కుట్టి డెంగ్యూతో ఎంతమంది చనిపోతున్నారో మీకు కూడా తెలుసు.

శ్రీ జోగు రామన్న (అటవీ శాఖ మంత్రి): ఆదిలాబాద్‌లో డెంగు మరణాలున్నాయని గౌరవసభ్యులు చెబుతున్నారు. కానీ, ఇప్పటివరకు ఆదిలాబాద్ జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పటల్స్‌లో ఎటువంటి డెంగ్యు మరణాలు జరగలేదు. ఒకవేళ అలాజరిగితే ప్రభుత్వదృష్టికి తీసుకువచ్చినట్లయితే ప్రభుత్వం వారిని తప్పకుండా ఆదుకుంటుందని వైద్యఆరోగ్యశాఖమంత్రిగారు, నేను అనేక సార్లు చెప్పడం జరిగింది. డెంగ్యూ మరణాలు లేవు కానీ డెంగ్యు జ్వరాలు రావడం జరిగింది. సత్యదూరమైన విషయాలు మాట్లాడం మంచిది కాదని సభ్యులను కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. రామచంద్రారెడ్డి: నేను మంత్రిగారినో, ప్రభుత్వంనో తప్పుపట్టాలనే ఉద్దేశ్యం నాకు లేదు. ప్రభుత్వం వచ్చి 5-6 మాసాలయ్యింది మేము ప్రభుత్వాన్ని ఏమాత్రం నిందించలేదు. దీంట్లో వచ్చే విషజ్వరాలు, కలరా, అతిసార, మలేరియా మొదలైనవి వస్తున్నాయి, వాటిని మనం కాదాంటామా. ఆదిలాబాద్ లాంటి ప్రదేశాలలో సూపర్ స్పెషాలిటి హాస్పటల్ కట్టిస్తాం అని చెప్పడం జరిగింది, మన ఆలోచనతో మనం కట్టిద్దాం. గౌరవమంత్రి హరీష్ రావుగారు లేచి మా సభ్యులు మాట్లాడొద్దా? అంటున్నారు. బడ్జెట్‌ను పెట్టేదేమీరు, చేసేది మీరు, మేము సూచనలను మాత్రమే చేస్తున్నాము.

శ్రీ టి.హరీష్‌రావు: రామచంద్రారెడ్డి గారు బడ్జెట్‌ను ప్రభుత్వం పెట్టింది. మీరెలా సభ్యులో వారు కూడా అలాగే సభ్యులు, మీకు ఎంత హక్కు ఉంటుందో వారికి కూడా అంతే హక్కు ఉంటుంది. మీరు చాలా మంచిగా మాట్లాడుతున్నారు చాలా సంతోషం, మేము అప్రిషియేట్ చేసున్నాము. ఇంతసేపటి వరకూ మంత్రులందరం కూర్చోని సభ జరుపుకుంటున్నామంటే మీరు మా కమిట్‌మెంట్‌ను అర్థం చేసుకోవాలి. అదేవిధంగా ఇతర సభ్యులని కూడా గుర్తించవల్సిన అవసరం ఉన్నది. మా సభ్యులు రోజు కూడా మాకు మైక్ ఇవ్వడం లేదని నన్ను అడుగుతున్నారు. మేము స్పీకర్ గారిని కోరేదేమనగా ప్రతి పార్టీకీ కూడా సభ్యుల సంఖ్య ఆధారంగా టైమ్ డిసైడ్ చేయండి, ఆ సమయంలో ఎవరు ఎంతసేపు మట్లాడిన మాకు అభ్యంతరం లేదు. 64మంది సభ్యులున్న వారికీ, నలుగురు సభ్యులున్న వీరికి సేమ్ సమయం ఇవ్వడం వలన మాసభ్యులకు ఇబ్బంది అవుతున్నది. అధ్యక్షా మీరు దయచేసి సహకరించండి.

శ్రీ సిహెచ్. రామచంద్రారెడ్డి: హరీష్‌రావు గారు నలుగురు సభ్యులున్నామని మంచిగానే మాట్లాడారు. మీ ఆశీర్వాదం ద్వారా 4నుంచి 48 దాకా, ఇంకా ఎక్కడిదాకా పోతామోచూస్తాము. హైదరాబాద్‌లో ఉన్నటువంటి 15 హాస్పటల్స్‌లో ప్రతిజిల్లాలో ఒకటున్నా ఉండాలి. మంత్రిగారు ఆ దిశగా ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఇప్పుడే చేయమని అడగడం లేదు, ఈ ఉన్నటువంటి నాలుగున్నర సంవత్సరాలలో ప్లాన్ చేయండి. ముందుగా కనీసం హెల్త్‌సెంటర్‌లను, డాక్టర్‌లను పెట్టి చిన్నచిన్న జ్వరాలవిషయంలో వాళ్లను ఆదుకోవాలి. ఆ ప్రభుత్వం అలా చేసిందని కాదు ఈ ప్రభుత్వం చేసి చూపించాలి. ఇది బంగారు తెలంగాణా తల్లి. ఇది ఎంతోమంది తమప్రాణాలు ఒడ్డితెచ్చిన ఈ తెలంగాణాకు మీ నేతృత్వంలో, మన ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో మంచిగా చేద్దాం. మీకు మంచి పేరు రావాలి, కొత్తగా వచ్చిన సభ్యులుగా మాకు మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు, వాళ్లకు కూడా ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎమ్. సుధీర్ రెడ్డి (మేడ్చల్): అధ్యక్షా, ఉదయం నుంచి డిబేట్‌పై మాట్లాడాలనే ఆలోచన ఉన్నప్పటకి, ఆలస్యమయిన ఇప్పుడు సమయం ఇచ్చినందుకు ఉపసభాపతిగారికి ధన్యవాదములు. నేను గ్రామీణ ప్రజలతో ఎన్నుకోబడి పంచాయతీ సర్పంచ్‌గా 15 సంవత్సరములు, MPP గా 5 సంవత్సరములు, మార్కెట్ కమిటీ ఛైర్మెన్‌గా 3 సంవత్సరములు, కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్‌గా 6 సంవత్సరములు పనిచేసి శాసనసభలోకి వచ్చాను. శాసనసభలో గ్రామీణ ప్రజల గురించి మాట్లాడే అవకాశం కలుగజేసినందుకు మంత్రిగారికి, ఇక్కడ ఉన్న అందరి గౌరవ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకంను దేశంలోని 2500 వెనుకబడిన బ్లాక్‌లకు పరిమితం చేస్తూ ఈ పథకాన్ని కుదించడం, అదేవిధంగా తెలంగాణాలో కేవలం 78 మండలాకే రావడం, బాగా వెనుకబడిన మన తెలంగాణా ప్రాంతానికి 438 మండలాలో ఈ పథకం కావాలని తీర్మానాన్ని ప్రతిపాదించినందుకు గౌరవ మంత్రిగారిని అభినందిస్తున్నాను. అదేవిధంగా కేంద్రప్రభుత్వం కూడా చొరవతీసుకొని గ్రామీణ ప్రాంతాలలోఉన్న అన్ని మండలాలకు

ఈ మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకంను కొనసాగించే ప్రయత్నం జరగాలని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

5.15 సా. అంతే కాకుండా, ఈనాడు NRG పథకం కింద ఎంప్లాయిమెంటు జనరేషన్ చేస్తున్నారో, వ్యవసాయానికి అనుగుణంగా చేస్తే బాగుంటుంది. దాంట్లో పొందుపరచే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుచున్నాను. సమగ్ర వాటర్ షెడ్స్ ద్వారా మన కార్యక్రమాలు తీసుకున్నవి ఏవైతే వున్నాయో, అవి లక్ష 85 వేల ఎకరాలకు చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఎస్‌సి, ఎస్‌టిలకు వర్తించే విధంగా మరియు బిసి వర్గాలకు ఇతర వర్గాలకు వర్తించే విధంగా ఈ కార్యక్రమం తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుచున్నాను. "డ్వాక్రా" మహిళలకు బీమా అభయహస్తం, ప్రధానంగా 18 సంవత్సరాలు నుండి 59 సంవత్సరాల వరకు వుండె వారికి 360 రూపాయలు కట్టించుకున్నారు. 59 సంవత్సరాలు నిండేవరకు కట్టించుకుని కార్యక్రమాన్ని చేస్తున్నాము. దానిని కూడా కొనసాగించాలి. 60 సంవత్సరాల తరువాత 500 పెన్షన్ ఇచ్చే కార్యక్రమం చేస్తున్నారు. వారికి కూడా వెయ్యి రూపాయల పెన్షన్ ఇవ్వాలి. ఈ విధంగా చేసినట్లయితే పేద వర్గాలందరికి కూడా సౌకర్యం కలుగుతుంది. "డ్వాక్రా" సంఘాలకు రు 5 లక్షల వరకు ఇచ్చే కార్యక్రమం వుండె. దానిని ప్రభుత్వం రు.10 లక్షలకు పెంచడానికి నిర్ణయించింది. అందుకు పూర్తిగా అభినంధిస్తున్నాను. బడ్జెట్‌లో పొందుపరచేవిధంగా చేస్తే చాలా మంది మహిళలు వారి కాళ్ల మీద వారు నిలబడి, కుటుంబాలను బాగు చేసుకుని, ఇతర కుటుంబాలకు సహాయం చేసేటటువంటి అవకాశం కలుగుతుంది. ఆవిధంగా పొందుపరచినందుకు అభినందిస్తున్నాను. రాజీవ్ యువశక్తి ఉపాధి హామి పథకం కింద ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయి. బడ్జెట్‌లో పొందుపరచడం వల్ల చాలా మంది యువకులకు ప్రయోజనం కలుగుతుంది. గతంలో బడ్జెట్‌లో కేటాయించకపోవడం వల్ల సరైన శిక్షణ కార్యక్రమం జరుగలేదు. ప్రత్యేకంగా ఈనాడు వున్న ప్రభుత్వం రాజీవ్ యువశక్తి పథకం కింద ఎంత మందికి ట్రయినింగు ఇస్తున్నారో వారందరికి ఉపాధి అవకాశాలు కల్పించినందుకు మంత్రిగారిని అభినంధిస్తున్నాను. శ్రీనిధి పథకం కింద కోపరేటివ్ సొసైటి వివిధ కార్యక్రమాలను పెట్టారు. డ్వాక్రా సంఘాలు, బ్యాంకు రుణాలు రావడానికి రెండింటిని ఒక చోట చేసే కార్యక్రమం వుంది. మెర్జు చేసే ఆలోచన వుందా? పకడ్బంధిగా చేసే ఆలోచన వుందా? డ్వాక్రా సంఘాలకు సంబంధించి మండలాలో అవకతవకలు జరిగాయి. షామీర్ పేటలో కోటిరూపాయలు అవినీతి జరిగింది. ఎంక్వయిరి చేసి, మహిళా సంఘంలో వుండె సూపర్‌వైజర్‌ను సస్పెండు చేయడం జరిగింది. దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ప్రభుత్వానికి వుంది. ఆమ్ ఆద్మీ భూమి యోజనలో చక్కటి కార్యక్రమం వల్ల అనేక మంది పేదవారికి భీవమా సౌకర్యం కలుగుతుంది. ఆ పథకాన్ని కొనసాగించడానికి బడ్జెట్‌లో పొందుపరచినందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలియచేస్తున్నాను. శిక్షణ పొందినవారికి ఉపాధి కల్పించినట్లయితే, న్యాయం జరుగుతుంది. ట్రయినింగు ఇచ్చి వారిని వదిలితే వారికి ఇబ్బంధి కలుగుతుంది. వారికి కావలసిన ల్యాండు ఇచ్చి , ఫెసిలిటీస్ ఇచ్చి, న్యాయం చేసే విధంగా ప్రత్యేకంగా నిధులు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఇందిర జల ప్రభ, నాబార్డు కింద సాగునీటి సౌకర్యం కోసం ఎస్‌సి,ఎస్‌టిలకు ప్రత్యేకించి కేటాయించబడింది. దానిని పకడ్బందిగా ఏర్పాటు చేసి, కొనసాగించాలి. ఈ మధ్య కాలంలో ఎగ్రికల్చర్ మినిస్టరుగారు 250 కోట్లతో గ్రీన్ హౌసు ద్వారా వారికి 100 శాతం సబ్సిడి ఇచ్చి స్ప్రింక్లర్స్ ద్వారా వారిని అభివృద్ధి చేయడానికి పంచాయతిరాజ్‌లో, ఎగ్రికల్చరు వ్యవస్థలో క్రోడీకరించుకుని చేసినట్లయితే నూటికి నూరు శాతం హరిజనులు, ఎస్‌టిలు బాగు పడే అవకాశం వుంది. దానికి నిధులు పెంచాలని మీద్వారా కోరుచున్నాను. అనేక అభివృద్ధి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతంలో కొనసాగించి, పకడ్బందిగా చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం వుంది. దానికి ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. గ్రామాలలో ఇప్పటికీ రోడ్లపై వెళ్లే ఆడపిల్లలు నీటికొరకు తహతహలాడున్నారు. కొన్ని కిల్లోమీటర్ల దూరానికి వెళ్లుచున్నారు. దానికి ప్రత్యేకంగా రాష్ట్రప్రభుత్వం ఒక వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేయాలి. ఈ సంవత్సరం 150 కోట్లు కేటాయించి 4 సంవత్సరాలలో 2000 కోట్లు పొందుపర్చి ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. సమగ్ర సర్వే ద్వారా రింగ్ రోడ్డు లోపల గ్రామాలు కొన్ని వున్నాయి. అవతల కొన్ని గ్రామాలున్నాయి. మెటల్ రోడ్లను ఏర్పాటు చేసి, అనుసంధానం చేయాలి. రూరల్ వాటర్ సప్లయి ఆలోచనతో ప్రభుత్వం వున్నట్లు సమాచారం వుంది. మునిసిపాలిటీలను ఆనుకుని వున్నాయి. సెమి అర్బన్‌గా వుంది. 15-20 గ్రామాలకు నీరు లేని పరిస్థితి వుంది. జవహర్‌నగర్ డంపింగు యార్డు వల్ల అనేక గ్రామాలలో కలుషితమైన నీరు త్రాగుతున్నారు. కీసర మండలంలో అనేక గ్రామాలలో స్లాటర్ హౌసు వల్ల చెంగిచెర్ల , పది గ్రామాల నీరు కలుషితమైంది. తొందరగా మెట్రో బోర్డు లో విలీనం చేస్తే త్రాగు నీరు వస్తుంది. 20-25 రోజులకు ఒకసారి నీరు తాగుతున్నారు. హైదరాబాదు పరిసర ప్రాంతాలను అన్ని గ్రామాలను

మెట్రో బోర్డులో కలిపినందుకు ప్రత్యేక అభినందనలు తెలియచేస్తున్నాను. అందుకు సెపరేట్ ఫండ్సు ఇవ్వాలి. వారికి న్యాయం జరుగుతుంది, ప్రభుత్వానికి పేరు వస్తుంది. రోడ్ల గురించి మాట్లాడారు. 18 పై చిలుకు రోడ్లు తార్‌రోడ్లు చేసేవి వున్నాయి. 12 సంవత్సరాల నుంచి కూడా రోడ్లు వేసిన రిపేర్ చేసిన పాపాన పోలేదు. రెన్యువల్ చేసిన పాపాన పోలేదు. 5 సంవత్సరాల నుంచి రోడ్లు చెడిపోయి, పొక్కలు పడి, ఆర్‌టిసి బస్సులు నానా ఇబ్బంధి పడి నడుపుతున్న పరిస్థితులలో వున్నాయి. పంచాయిరాజ్ శాఖ మంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని బాగు చేయాలని కోరుచున్నాను. గతంలో వున్న మెటల్ రోడ్లను తార్ రోడ్లుగా మార్చాలి. రూ. 7 లక్షలు బడ్జెట్‌లో కేటాయించి, 2014-2015 లోపల 16 రోడ్లను పూర్తి చేసేందుకు ఆలోచిస్తున్నందుకు అభినందనలు తెలియచేస్తున్నాను. సుమారు 14800 కి.మి. వుంది. నా కాన్స్టిట్యుయెన్సిలో సుమారు 5 వేలు తీసుకోవాలి. హైదరాబాదు పరిసర మండాలాలు, జిల్లాల నుంచి రావడానికి, కూరగాయ వ్యాపారానికి రావడానికి రోడ్లు రద్దీగా వుంటాయి. అందువల్ల నష్టం జరుగుతున్నది. అన్ని రోడ్లను కూడా బిటి రోడ్లగా చేయాలని కోరుచున్నాను. 9 వేల కి.మి. మెటల్ రోడ్లు వున్నాయి. వాటిని స్ట్రెంథ్న్ చేసుకోవాలి. రోడ్లు, బ్రిడ్జెస్, కాజ్‌వేలు, కొన్ని సంవత్సరాల క్రితం ఏర్పాటు చేశాము. ప్రత్యేకమైన నిధులు ఇచ్చి వాటిని చేయాలి. గ్రామీణ ప్రాంతంలో పనిచేసే MDO వారు పర్యవేక్షించడానికి ప్రభుత్వ వాహనం లేదు. వారికి ప్రత్యేకమైన వాహనాలు ఇచ్చి సౌకర్యం కలుగచేస్తే, వారు అభివృద్ధి చేయడానికి అవకాశం వుంటుంది. ఇప్పటికిప్పుడు కొనకపోయినా, అనేక సంవత్సరాల నుంచి గ్రామీణ ప్రాంతంలో వుండె వ్యవస్థ లోకల్ బాడీ వ్యవస్థ కాబటి, వారికి వాహనాలు ఇచ్చి సౌకర్యం కలుగచేస్తే అభివృద్ధి చేయడానికి అవకాశం వుంటుంది. చెరువుల పూడిక తీయడానికి గొలుసు చెరువులను ప్రత్యేక కార్యక్రమాలను తీసుకున్నారు. గ్రామాలలో కులవృత్తులు చేసే వారు లేరు. అందుకోసం వారిని ప్రోత్సహిస్తే తప్ప గ్రామీణ ప్రజలు సంతోషంగా వుండరు. కేసిఆర్ నాయకత్వంలో నమ్మకం, విశ్వాసం కలిగి వున్నారు. కులవృత్తుల మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఆ కార్యక్రమాలు చేయాలి . మన వూరు, మన ప్రణాళిక ను మన గౌరవ ముఖ్యమంత్రిగారు పెట్టారు . సెక్రటరిగారి దగ్గర కూర్చొని మన మండలంలో మన ప్రణాళిక, మన జిల్లాలో మన ప్రణాళిక, మన పట్టణంలో మన ప్రణాళికలను పెట్టారు . అక్కడ వుండె ప్రజాప్రతినిధులు మీ నాయకులు గాని, అన్ని పార్టీల వ్యక్తులు , వారి వారి గ్రామాలకు కావలసిన కార్యక్రమం చేయడానికి వారు తీర్మానం పంపించాలి. దానికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం అయ్యాయి. తప్పకుండా డబ్బు కేటాయించి గ్రామంలో వారి కోరిక మేరకు అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం కలుగచేశారు. హరిత విప్లవం ద్వారా ముఖ్యమంత్రిగారు రాబోయె నాలుగు సంవత్సరాలలో 230 కోట్లు కేటాయించి ప్రతి గ్రామంలో చెట్లు పెట్టించారు. ఆ కార్యక్రమం తీసుకుని అందుకోసం చెట్లు పెట్టడం , కాన్స్టిట్యుయెన్సికి 4200 మొక్కలు ఇచ్చి కార్యక్రమం తీసుకోవడం జరిగింది. చెట్లు నాటడమె కాదు, ఆ చెట్టును ఒక సంవత్సరం వరకు ప్రొటెక్టు చేయాలి. పంచాయతిరాజ్ బోర్డులకు నిధులు ఇస్తే తప్పకుండా అనుకున్న కార్యక్రమం సాధించడానికి అవకాశం వుంటుంది. కొన్ని సంవత్సరాల నుంచి గొలుసు చెరువులకు ప్రాధాన్యత వుంది. వాటికికూడా బడ్జెట్‌లో పొందుపరచి ఈనాడు ప్రతి కాన్స్టిట్యుయెన్సిలో చెరువులను 20 శాతం పూర్తి చేసుకోవాలి. 20 శాతం కాకుండా అక్కడ వుండె పరిస్థితులను, వాతావరణాన్ని అనుసరించి చెరువులకు కేటాయించినట్లయితే మనం అనుకున్న దానిని సాధించడం జరుగుతుంది. వ్యవసాయానికి, మంచినీటిని అనుసంధానం చేసుకోవడానికి అవకాశం వుంటుంది. కాబట్టే ఆ విధంగా చెరువులకు ప్రత్యేకమైన పరిస్థితులను ఏర్పాటు చేయాలి. నా కాన్స్టిట్యుయెన్సిలో ఇంకా పంచాయతీరాజ్ ఎన్నికలు జరగలేదు. హైదరాబాదుకు అనుకుని బోడుప్పల్, చెంగిచెర్ల లలో జనసాంద్రత ఎక్కువగా వుంది. అక్కడమెట్రో బోర్డువారు తాగడానికి నీరు ఇవ్వడం లేదు. పంచాయతీరాజ్ బోర్డు ఎన్నికలు జరిపితే వారి పరిపాలన వారు చేసుకోవడానికి అవకాశం వుంటుంది. తక్షణం తెలంగాణ ఎన్నికల కమిషన్ వేసినట్లు పత్రికల్లో వచ్చింది. ఎన్నికలు పెట్టడానికి గౌరవ మంత్రిగారు చొరవ తీసుకోవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుచున్నాను-- జై హింద్.

**5.30 సా.** శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ (ఖమ్మం): అధ్యక్షా, నేను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్స్‌కు సంబంధించిన, కార్పోరేషన్స్‌కు సంబంధించిన డిమాండ్స్ మీద మాట్లాడాలనుకున్నాను. సిటి ఎమ్ఎల్ఎలు హైదరాబాదు కార్పోరేషన్స్ గురించి మాట్లాడారు. కాబట్టి మిగతా కార్పోరేషన్స్‌కు సంబంధించి కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. ఖమ్మం పట్టణాన్ని కార్పోరేషన్‌గా మార్చి ఇప్పటికి రెండు సంవత్సరాలైంది. కాని ఇప్పటివరకూ ఖమ్మం పట్టణానికి క్లాస్-4 మున్సిపాలిటీకి ఉండాల్సిన వసతులు లేవు.

(అంతరాయం)

దయచేసి నన్ను మాట్లాడనివ్వండి. ఈ సభను ఒక దేవాలయంగా భావించి జీవన్‌రెడ్డిగారు కూర్చున్న సీట్లో పది

సంవత్సరాల పాటు మా నాన్న గారు కూర్చున్నారు. సభకున్న డిగ్నిటీకి భంగం కలుగకుండా రాబోయే రోజులలో మంచి ప్రసంగాలు చేసి, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేయమని మా నాన్నగారు చెప్పారు. అందుకోసం కొన్ని విషయాలు మీ దృష్టికి తీసుకురాదలచుకున్నాను.

ముందుగా నేను ఖమ్మం కార్పోరేషన్ విషయానికి సంభందించి ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే, క్యాపిటల్ సిటీ నుండి డిస్ట్రిక్ హెడ్ క్వార్టర్స్‌కు ఫోర్‌లేన్ రోడ్ ఫెసిలిటీ లేని సిటీ ఏదైనా ఉంటే అది ఖమ్మం సిటీ మాత్రమే. ఫోర్ లేన్ రోడ్డు శాంక్షన్ చేస్తూ రూ.335 కోట్లు ఆర్అండ్‌బి నుండి ఖమ్మం బయటి వరకూ రోడ్డు వేస్తున్నందుకు ముఖ్యమంత్రిగారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఖమ్మం ఎమ్ఎల్ఏలు అడగడం వల్ల బైపాస్ రోడ్డు నుండి కాకుండా ఖమ్మం పట్టణం నుండి సిక్స్ లేన్ చేస్తూ, పాత మునేరు బ్రిడ్జి ఉంది దాని స్థానంలో కొత్త ఫోర్‌లేన్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టడానికి కూడా ఈ ప్రాజెక్టులో తీసుకున్నారని తెలిసి సంతోషించాను. దానికి కూడా ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

కేంద్రప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా వంద స్మార్ట్‌సిటీలను ప్రతిపాదించింది. తెలంగాణాలోని కొన్ని నగరాలను స్మార్ట్ సిటీలుగా చేయవలసిన అవసరం ఉంది. ఖమ్మం పట్టణాన్ని స్మార్ట్ సిటీగా చేయాలని వెంకయ్యనాయుడు గారిని ఢిల్లీ వెళ్లి అడగడం జరిగింది. రాష్ట్రప్రభుత్వం నుండి వచ్చే లిస్టులో ఖమ్మం పట్టణం లేకపోతే తాను ఏమీ చేయలేనని అన్నారు. తరువాత సాహసం చేసి ముఖ్యమంత్రి గారి వద్దకు వెళ్లి విన్నవించుకుంటే తాను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖను తన వద్దనే ఉంచుకున్నాని, ఖమ్మం, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్‌లను అద్దంలాగా తయారు చేస్తానని అన్నారు. తరువాత ఖమ్మం నగరాన్ని కూడా స్మార్ట్ సిటీల లిస్టులో చూసిన తరువాత వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇక్కడితో మన పని అయిపోలేదు. స్మార్ట్ సిటీస్‌కు సంబంధించి ఈ వింటర్ సెషన్ అయ్యే లోపల రాష్ట్రప్రభుత్వం నుండి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు, డిపిఆర్‌లు పంపవలసిన అవసరం ఉందని కేంద్రప్రభుత్వ అధికార వర్గాలు తెలియజేస్తున్నాయి. వంద స్మార్ట్ సిటీస్ కు సంబంధించిన లిస్టులో ఉంటే కనీసం రూ. 500 కోట్లు నుండి రూ. 1,000 కోట్లు ఆ సిటీకి వస్తాయని ఆశాభావంతో ఉన్నాము. హైదరాబాదుని విశ్వ నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. దానికి సంబంధించి కేటిఆర్ గారు సిఎంవోగా ఉన్నారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఆల్‌రెడీ జరిగాయి. వరంగల్, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్‌లకు సంబంధించి పాపులేషన్ ఎక్కువ ఉండి వసతులు లేని కార్పోరేషన్స్. ఈ నాల్గింటిలో ఖమ్మం కార్పోరేషన్ అత్యంత దుర్భరమైన పరిస్థితులలో ఉంది. కార్పోరేషన్ అయినప్పటికీ ఇప్పటికీ 36 శాతం కచ్చారోడ్లు, 46 శాతం మంది త్రాగునీటికి ప్రతీరోజూ ఇబ్బంది పడుతున్నారు. ఖమ్మంలో ఇంటర్నల్ రోడ్లు 260 కిలోమీటర్ల పొడవు వరకూ సిసి రోడ్సు లేవు. వాటికి సమానంగా సిసి డ్రెయిన్స్ కూడా లేవు. ఖమ్మంలో కుగ్రామంలో ఉన్న పరిస్థితి నెలకొంది.

(అధికార పక్షం నుండి అంతరాయం. )

ధన్యవాదాలు చెప్పినప్పుడు కామ్‌గా ఉన్నారు. కానీ ఇప్పుడు మీ బాధ్యతను గుర్తు చేస్తున్నాను. నాలుగు కార్పోరేషన్స్‌కు సంబంధించి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు, అర్బన్ డెవలప్‌మెంట్‌కు రూ. 5,436 కోట్లు బడ్జెట్ ప్రతిపాదించారు. వీటిలో ప్లాన్ బడ్జెట్ రూ. 1903 కోట్లు, నాన్‌ప్లాన్ బడ్జెట్ రూ. 144 కోట్లు కేటాయించడం జరిగింది. ఈ నాలుగు కార్పోరేషన్స్‌కు సంబంధించి ముఖ్యమంత్రి గారి మీద మేము ఎన్నో ఆశలు పెట్టుకున్నాము. కరీంనగర్ వెళ్లినప్పుడు కరీంనగర్‌ను లండన్ నగరంలాగా తయారు చేస్తామన్నారు. ఖమ్మం నగరాన్ని కూడా అద్దంలాగా తయారు చేస్తామన్నారు. బడ్జెట్‌లో ప్రతిపాదించిన ప్లాన్ బడ్జెట్ రూ. 1903 కోట్లు ఏ మూలకు వస్తాయో అర్థం కావడం లేదు.

అంతేకాక ముఖ్యమంత్రిగారు నాలుగు ఔటర్ రింగ్‌రోడ్లను ప్రతిపాదించారు. దానికి కూడా ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఖమ్మం, కరీంనగర్, నిజామాబాదు, గజ్వేల్, వరంగల్‌కు ఔటర్ రింగ్ రోడ్సు ప్రతిపాదించారు. అది చాలా అభినందనీయం. దానికి సంబంధించి ప్రత్యేకమైన బడ్జెట్ అలకేషన్స్ ఇందులో లేవు. ల్యాండ్ అక్విజిషన్ ఇష్యూస్ ఉంటాయి కాబట్టి వచ్చే బడ్జెట్‌లో అయినా రింగ్‌రోడ్సుకు సంబంధించి బడ్జెట్‌లో డబ్బులు కేటాయించాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఆ శాఖను పరిశీలిస్తున్న మంత్రివర్యులు పోచారం శ్రీనివాసరెడ్డిగారు కూడా ముఖ్యమంత్రిగారికి తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి (వ్యవసాయ శాఖ మంత్రి ): అజయ్ కుమార్ గారు చాలా విషయాలు బాగా చెబుతున్నారు. ఔటర్ రింగ్‌రోడ్లు అన్నీ ఆర్అండ్‌బికి ఇచ్చిన నిధుల ద్వారా చేపట్టడం జరుగుతుంది తప్ప మున్సిపల్ నిధులకు సంబంధం లేదు.

డా. కె. లక్ష్మణ్ : గౌరవసభ్యులు అజయ్ కుమార్ గారు స్మార్ట్ సిటీలకు సంబంధించి మాట్లాడుతూ ఖమ్మం పట్టణం గురించి

రాష్ట్రప్రభుత్వం ప్రతిపాదనలు పంపించారని అన్నారు. అది వాస్తవమా కాదా? క్లారిఫై చేయాలని కోరుతున్నాను. నాకున్న సమాచారం మేరకు స్మార్ట్ సిటీగా ప్రతిపాదనలు పంపాలంటే సుమారు 10 లక్షల జనాభా ఉండాలని అన్నారు. వరంగల్, కరీంనగర్, నిజామాబాదు గురించి మేము ప్రపోజ్ చేసినప్పుడు మినిమమ్ క్రైటేరియా అవసరమని కేంద్రప్రభుత్వం చెప్పడం జరిగింది. గవర్నమెంట్ ఏ ఏ నగరాలను స్మార్ట్ సిటీలుగా చేయమని ప్రతిపాదనలు పంపించారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె. తారకరామారావు (పంచాయితీరాజ్‌శాఖ మంత్రి): స్మార్ట్ సిటీలకు సంబంధించి దేశ వ్యాప్తంగా విస్తృతమైన ప్రచారం జరుగుతున్న మాట వాస్తవం. ఢిల్లీలో వెంకయ్యనాయుడు గారిని కలిసినప్పుడు ఈ అంశం గురించి చర్చించడం జరిగింది. కేంద్రప్రభుత్వం నుండి దీనికి సంబంధించి పూర్తిస్థాయిలో గైడ్‌లైన్స్ రాలేదు. స్మార్ట్ సిటీలుగా తీర్చిదిద్దే క్రమంలో తప్పకుండా పరిశీలిస్తామని చెప్పారు. నాలుగు కార్పోరేషన్సే కాకుండా ఇంకా ఏమైనా పట్టణాలు ఉంటే వాటిని కూడా రాష్ట్రప్రభుత్వం తీసుకోవాలని ఉంది. దీనికి సంబంధించి మార్గదర్శకాలు వచ్చినట్లు సమాచారం లేదు. మన రాష్ట్రప్రభుత్వానికి ఒక స్పష్టత ఉంది. దాని గురించి అజయ్‌కుమార్‌గారు ప్రస్తావించారు. కేంద్రప్రభుత్వం నుండి గైడ్‌లైన్స్ రావలసి ఉంది.

శ్రీ పువ్వాడ అజయ్‌కుమార్ : స్మార్ట్ సిటీస్‌కు సంబంధించి www.smartcities.gov.in వెబ్‌సైట్‌లో కేంద్రప్రభుత్వం 45 పేజీల కాన్సెప్ట్ పేపర్ పెట్టి రెండు నెలలు అయింది. సభ్యులెవరైనా దానిని పరిశీలించవచ్చు. దానిలో పాపులేషన్‌కు సంబంధించి పది నగరాలలో ఐదు లక్షలలోపు జనాభా ఉండాలని, 20 నగరాలలో పది లక్షల జనాభా ఉండాలని, మిగతా నగరాలలో పది లక్షల నుండి 25లక్షల జనాభా ఉన్న నగరాలను తీసుకోవాలని ఉంది.

5.45 సా.

అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు చెప్పినట్లుగా కేంద్రప్రభుత్వం వద్ద నిర్దిష్టమైన ప్రణాళిక లేదు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నాలుగు కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు పేపర్‌లో వచ్చింది. నమస్తే తెలంగాణ పత్రికలోని మెయిన్ పేజీలో వచ్చింది. ఆ విషయం ప్రభుత్వానికి వదిలేద్దాము. ఈ నాలుగు కార్పొరేషన్‌లలో మౌలిక వసతులు కల్పించాలి. ఈ నాలుగు కార్పొరేషన్‌ల పరిధుల్లో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజ్ లేదు. కరీంనగర్‌లో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజ్ పనులు జరుగుతున్నాయి. అక్కడ పనులు అధ్వానంగా జరుగుతున్నాయని ముఖ్యమంత్రి గారు అసంతృప్తిని వ్యక్తం చేశారు. నిజామాబాద్ కార్పొరేషన్ పరిధిలో కూడా పనులు పూర్తి కాలేదు. వరంగల్, ఖమ్మం కార్పొరేషన్ పరిధుల్లో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజ్ వ్యవస్థ లేదు. ఓపెన్ డ్రెయినేజ్ వ్యవస్థ ఉండడం వల్ల ప్రజలు జబ్బుల బారిన పడుతున్నారు. డెంగ్యూ, మలేరియా వంటి మస్కిటో ఓరియెంటెడ్ డిసీజెస్ ఎక్కువగా వస్తున్నాయి. నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో ఎల్ అండ్ టి కంపెనీ వారు వర్క్ కంప్లీట్ చేశారు. నల్గొండ హెడ్‌క్వార్టర్స్‌లో అండర్ గ్రౌండ్ డ్రెయినేజ్ వర్క్ బాగా జరిగింది. దురదృష్టవశాత్తు, సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ పనులు కాకపోవడం వల్ల భయంకరమైన వాసన వస్తోందని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారు నాకు చెప్పడం జరిగింది. ఈ నాలుగు కార్పొరేషన్లలో కంపల్‌సరీగా డ్రింకింగ్‌వాటర్, అండర్‌గ్రౌండ్ డ్రెయినేజ్‌కు సంబంధించిన పనులు చేయవలసిన అవసరం ఉంది. అప్పుడే ఈ నగరాలను అద్దంగా చూడగలము. దానితోబాటు ప్రధానమైన సమస్య త్రాగునీటి సమస్య. ఖమ్మం కార్పొరేషన్‌లో 60 ఎం.ఎల్.డి త్రాగునీటి నీళ్లు అవసరం ఉంటే, కేవలం 20 ఎం.ఎల్.డి నీళ్లు మాత్రమే సరఫరా అవుతున్నాయి. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో 16 ఎం.ఎల్.డిల త్రాగునీటికి సంబంధించి రూ.73 కోట్లు శాంక్షన్ అయ్యాయి. ఆ పని నత్తనడకన జరుగుతుంది. కాంట్రాక్టర్‌కి కేవలం రూ. 42 కోట్లు మాత్రమే ఇచ్చారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, ఆ డబ్బు మురిగిపోయింది, ఫండ్స్ లేవని పనులను నిలిపివేశారు. వాటర్ గ్రిడ్‌కి సంబంధించి ఇరవై వేల కోట్ల రూపాయలు తీసుకొచ్చి మంచినీళ్లు సరఫరా చేస్తామంటున్నారు. ఇంటర్నల్ డిస్ట్రిబ్యూషన్‌కి సంబంధించి డబ్బు ఎక్కడ నుండి అలకేట్ చేస్తారు? దాని గురించి ఆలోచన చెయ్యాలి. కార్పొరేషన్‌లలో, మున్సిపాలిటీలలో ప్రధానమైన సమస్యగా ఉన్న విషయం పేదలకు ఇళ్లు. పట్టణాలలోని పేదల ఇళ్లకు సంబంధించి చాలా భాగం కేంద్రప్రభుత్వ పథకాల ద్వారానే అంటే రాజీవ్ ఆవాస్ యోజన, ఇతరత్రా పథకాల క్రింద ఇళ్ల నిర్మాణం జరుగుతుంది. రూరల్ డెవలప్‌మెంట్‌కి సంబంధించి, కొంత డబ్బు రోడ్లకి వచ్చింది. రూరల్ ఏరియాస్‌లో హౌసింగ్ ప్రాజెక్ట్ బాగా జరుగుతుంది. పట్టణ ప్రాంతాలలో హౌసింగ్ ప్రాజెక్ట్ నత్తనడకన నడుస్తుంది. మా ఖమ్మం జిల్లాలో 2009లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ పథకం ఫేజ్ 1, ఫేజ్ 2, ఫేజ్ 3 లో తప్పితే ఇంతవరకూ ఒక్క గజం కూడా ఇళ్ల స్థలాలకి కేటాయించలేదు. ఈ ప్రభుత్వాన్ని నేను విమర్శించడం లేదు. గత అయిదు సంవత్సరాల నుండి ఒక్క గజం స్థలం కూడా పేదలకు కేటాయించలేదు. మూడు వేల ఇళ్ల స్థలాలకు సంబంధించి పట్టాలిచ్చారు కాని వారికి పొసెషన్ ఇవ్వలేదు. నేను మొన్న జీరో అవర్‌లో కూడా ప్రస్తావించాను. రెవెన్యూ మినిస్టర్ గారికి కూడా నేను చెప్పాను.

మంత్రి గారు రిజల్యూషన్ పెట్టారు. NREGSకు సంబంధించి కోత ఏ విధంగా పెట్టారో ఆ విధంగా రాజీవ్ ఆవాస్ యోజన పథకానికి సంబంధించి కూడా కోత పడగలదు. అందులో రాజీవ్ పేరు ఉంది. రాజీవ్ ఆవాస్ యోజనకి సంబంధించి నాకు తెలిసి last project ఖమ్మం కార్పొరేషన్‌కి సంబంధించి అప్రూవ్ అయ్యింది. రూ. 160 కోట్లు విలువైన గృహ నిర్మాణానికి సంబంధించి పదిహేను రోజుల క్రితం మేము కేంద్రప్రభుత్వం నుండి అనుమతులు తెచ్చుకున్నాము. గత ప్రభుత్వంలో దానికి సంబంధించి ప్రపోజల్స్ పంపించారు. పంపించిన తరువాత కేంద్రమంత్రివర్యులు వెంకయ్య నాయుడు గారు మా మీద దయ ఉంచి రాజీవ్ ఆవాజ్ యోజనకు సంబంధించి లాస్ట్ ప్రాజెక్ట్ క్రింద ఖమ్మం నగరంలో 3300 ఇళ్లకు సంబంధించి శాంక్షన్ ఇచ్చారు. రాజీవ్ ఆవాజ్ యోజన అనేది తీసి వేస్తున్నారు. మున్సిపాలిటీలలో జరుగుతున్న ఎక్కువ శాతం ప్రాజెక్టులన్నీ రాజీవ్ ఆవాస్ యోజన JNNURM, తదితర స్కీమ్స్ కేంద్రప్రభుత్వానికి సంబంధించినవి. మున్సిపాలిటీలలో మంచినీటి పథకానికి సంబంధించి మనం కేంద్రప్రభుత్వం దగ్గరకు వెళ్లి పైరవీ చేసుకుంటే కాని మనకు డబ్బులు రావు. కాబట్టి ఈ ప్రభుత్వాన్ని నేను కోరేది ఏమిటంటే, రాబోయే బడ్జెట్‌లోనైనా సరే ఒక సమగ్రమైన బడ్జెట్ అలకేషన్‌ని డ్రింకింగ్ వాటర్, డ్రైనేజ్ సిస్టమ్‌కి, ఇంటర్నల్ రోడ్స్‌కి, పార్కులకి, రిక్రియేషన్ ఫెసిలిటీస్‌కి ఈ మున్సిపాలిటీలలో ప్రత్యేకించి నాలుగు కార్పొరేషన్‌లలో పెట్టవలసిన అవసరం ఉంది. మా ఖమ్మం కార్పొరేషన్, it is a Gateway to Telangana. ఒక పక్క ఆంధ్రా నుండి, ఇంకొక పక్క ఛత్తీస్‌ఘడ్ నుండి, మధ్యప్రదేశ్ నుండి గేట్‌వే లాగ ఖమ్మం ఉంది కాబట్టి ఆ జిల్లాను అద్భుతంగా డెవలప్ చేస్తానని ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చారు. ఈ బడ్జెట్‌లో వాటికి సంబంధించి అలకేషన్ ఉంటే నేను చాలా సంతోషించేవాడిని. వచ్చే బడ్జెట్‌లో అయినా వాటి గురించి ఆలోచిస్తారని తెలియజేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి : అధ్యక్షా, నేను గత ఇరవై సంవత్సరాలుగా ఈ హౌస్‌లో ఉన్నాను. పద్దుల మీద ఇంత ప్రశాంతంగా చర్చ జరుగుతున్న సందర్భాన్ని నేను మొదటిసారిగా చూస్తున్నాను. అన్ని విషయాలను సంబంధిత మంత్రులు నోట్ చేసుకుంటున్నారు. చేతల ప్రభుత్వం ఇది. గౌరవ సభ్యులు అజయ్ గారు డ్రైనేజ్ సిస్టమ్, లైట్లు, డ్రింకింగ్ వాటర్ గురించి చెప్పారు. ఈ ప్రభుత్వం వచ్చి ఎన్ని రోజులయ్యిందో వారికి తెలుసు. ఈ కార్పొరేషన్‌లు నిన్న మొన్న అయినవి కాదు. ఆరేడు సంవత్సరాల క్రిందే నిజామాబాద్, ఖమ్మం, కరీంనగర్, వరంగల్ కార్పొరేషన్‌లు అయ్యాయి. పేరుకు కార్పొరేషన్లు చేశారు కాని ఏ మాత్రం డెవలప్‌మెంట్ కార్యక్రమాలు అనుకున్నంతగా జరగలేదు. అయినప్పటికీ గౌరవసభ్యులు చెప్పినట్లుగా నల్గొండ జిల్లాలో సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ కోసం రివైజ్డ్ శాంక్షన్ ఇచ్చారు. త్వరలోనే పనులు మొదలుపెడతారు. కరీంనగర్‌లో డ్రైనేజ్ వ్యవస్థ ప్రోగ్రెస్‌లో ఉంది. మార్చి 15 నాటికి పనులు పూర్తవుతాయి. నిజామాబాద్ శాసనసభ్యులు ఇక్కడే కూర్చున్నారు. నిజామాబాద్ కార్పొరేషన్ పనులకు సంబంధించి రివైజ్డ్ శాంక్షన్ ఇచ్చారు. జనవరి 15 నుండి ఈ పనులు మొదలవుతాయి. ఈ బడ్జెట్ ప్రజా ఆమోదయోగ్యమైన బడ్జెట్. ఇందులో అంకెల గారడీ ఏమి లేదు. సీనియర్ సభ్యులందరూ ఉన్నారు. మేము కూడా చాలా రోజుల నుండి సభలో ఉన్నాము. మా అగ్రికల్చర్ శాఖను తీసుకుంటే, ఆ శాఖకు కంబైన్డ్ స్టేట్‌లో లక్షా అరవై మూడు కోట్లలో, ఆరు వేల కోట్ల బడ్జెట్‌ను పెట్టారు. ఈ సంవత్సరం లక్షకోట్లు బడ్జెట్ పెడితే, మా పర్సెంటేజ్ 8.3 అన్నమాట. అప్పుడు మూడు శాతం ఉంది. ఈ సంవత్సరం ఓన్లీ ఈ నాలుగు నెలలకు మాత్రమే అంత బడ్జెట్‌ను పెట్టారు. ఇంత వరకూ ఏ ప్రభుత్వం కూడా చేయలేదు. గౌరవసభ్యులు చేసిన సూచనను పరిగణనలోకి తీసుకుంటాము. వారు చెప్పింది రాసుకున్నాము. ఈ ప్రభుత్వం గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు మౌలిక సదుపాయాలను సమకూర్చుకోవడం అన్ని విధాలా కృషిచేస్తుంది. గౌరవ ముఖ్యమంత్రి గారి సూచన ప్రకారం, ఆదేశాల ప్రకారం, మేము పనిచేసి ఏ కొరత లేకుండా, భారతదేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతామని మనవిచేస్తున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ (మహబూబ్‌నగర్): అధ్యక్షా, 26 సంవత్సరాలుగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలో పనిచేసాను. మున్సిపల్ కమీషనర్‌గా, డిప్యూటి కమీషనర్‌గా, జీహెచ్ఎంసీలో జాయింట్ కమీషనర్‌గా వివిధ హోదాలలో పనిచేసిన నాకు మాట్లాడడానికి అర్హత ఇచ్చినందుకు ముఖ్యమంత్రి గారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

పట్టణాలలో జనాభా విపరీతంగా పెరిగిపోతుంది. గ్రామాలలో జనాభా అంతరించిపోతుంది. పట్టణాలలో జనాభా పెరుగుతుందని, అభివృద్ధి పెరుగుతుందని సంతోషపడాలా లేక గ్రామాలలో ఒకప్పుడు బాగా బతికిన కుటుంబాలు ఊళ్లు వదిలిపెట్టి హైదరాబాద్ స్లమ్స్‌లో జీవనం గడుపుతున్న విధానాన్ని చూసి బాధపడాలో అర్థం కావడం లేదు. పట్టణాలలో సినిమా థియేటర్లు, పెద్ద రోడ్లు, కనబడుతాయి.

కాని పట్టణాల లోపలకు వెళ్లి చూస్తే చాలా బాధ కలుగుతుంది. తెలంగాణాలో ఉన్నటువంటి మున్సిపాలిటీలు వివక్ష గురయ్యాయి. ఆంధ్ర, రాయలసీమల మున్సిపాలిటీలు వేరు, ఇక్కడి మున్సిపాలిటీలు వేరు. అక్కడ మున్సిపల్ స్కూల్స్ ఉన్నాయి. మున్సిపాలిటీల నిధులతో అక్కడ స్కూళ్లు కట్టిస్తున్నారు. వచ్చిన నిధులతో ఆ ప్రాంతాలు అభివృద్ధి అవుతున్నాయి. ఇక్కడ వచ్చిన నిధులు, కేవలం సంపన్న వర్గాలున్న చోటనే ఖర్చు చేస్తున్నారు. పేద వర్గాల వారున్నటువంటి స్లమ్స్‌లో ఎక్కడా అభివృద్ధి జరగలేదు. ఇవన్నీ గ్రహించి ముఖ్యమంత్రి గారు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సమగ్రంగా, సమాంతరంగా పట్టణాలు, గ్రామాలను అభివృద్ధి చేయాలని మన ఊరు, మన ప్రణాళిక అనే కార్యక్రమంతో గ్రామాలలో, పట్టణాలలో మన వార్డు, మన పట్టణం, మన ప్రణాళిక అనే కార్యక్రమాన్ని తయారుచేసి ఏ స్లమ్‌లో ఏమి కావాలి, ఎలాంటి వాతావరణం ఉండాలి, డ్రైనేజ్ సిస్టమ్, రోడ్లు ఉండాలని, పట్టణాలలో, గ్రామాలలో రక్షిత మంచినీరు లేక అనారోగ్యానికి పాలవుతున్నారని రూ. 28 కోట్లు కేటాయించి, రూ. 2000 కోట్లు ఈ బడ్జెట్‌లో కేటాయించారు. అందరికీ మంచినీరు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ముందుకు వెళ్తున్న విషయం ప్రజలు గమనిస్తున్నారు. ఒకప్పుడు గ్రామాలలో మంచిగా బతికిన కుటుంబాలు, ఆర్థికంగా బాగా ఉన్నటువంటి వాళ్లు, పెద్ద ఇళ్లు ఉన్నటువంటి వాళ్లు, పట్టణాలలో కేవలం చిన్న రూములలో, చిన్న గుడిసెలలో ఎలాంటి సౌకర్యాలు లేకుండా దుర్భరమైన జీవనం కొనసాగిస్తున్నారు. అన్ని రకాల కులాలు, జాతుల వారు ముఖ్యంగా పది జిల్లాలలో ఉన్నటువంటి కుటుంబాల ప్రజలే పట్టణాలలో ఉన్నటువంటి స్లమ్స్‌లో జీవనం సాగిస్తున్నారు. రోడ్లు, డ్రైనేజ్, స్ట్రీట్ లైట్స్, పార్కులు, గ్రీన్ హౌసులు, మార్కెట్లకు సంబంధించి ప్రణాళికలు తయారుచేయడం జరిగింది. ఇవన్నీ అమలు చేయడానికి సిద్ధమవుతున్నందుకు ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈరోజు బడ్జెట్‌లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, జిహెచ్ఎంసీకి పెట్టిన నిధులు చూస్తున్నారు. వాటర్‌గ్రిడ్, అగ్రికల్చర్ డెవలప్‌మెంట్‌కి, అనేక రకాల సంస్థలను ఇక్కడికి తీసుకురావడానికి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కి పెట్టిన డబ్బును చూడడం లేదు. కేవలం ఈ నిధులను చూసి, దీనిపై చర్చ జరగడం బాధాకరం.

**6.00 సా.** ఈ రోజు నగరాలు, పట్టణాలలోని ప్రజలు ఎక్కడ చూసినా కూడా అనేక రకాల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఒకప్పుడు ఏ పట్టణంలో చూసినా చెరువులుండేవి. కానీ చెరువులన్నీ కలుషితమై, పట్టణంలోని మురుగు ఆ చెరువులలోకి మళ్లించడంతో పశువులు కూడా ఆ చెరువులలో నీరు తాగడంలేదు. ప్రతి పట్టణంలోని చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా మార్చి సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు పెట్టేందుకు ముఖ్యమంత్రి గారు నిర్ణయించారు. జీహెచ్ఎంసీకి కేటాయించిన నిధులను కూడా ప్రభుత్వం ఇతర పథకాలకు మళ్లించిన చరిత్ర ఉంది. కానీ ఇపుడు రూ.270 కోట్లు జీహెచ్ఎంసీకి కేటాయించారు. మెట్రో రైలు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి గారు కృతనిశ్చయంతో ఉన్నారు. హైదరాబాద్ పాత నగర అభివృద్ధికి కులీ కుతుబ్‌షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ 1981లో ఏర్పాటైనది. కానీ ప్రస్తుతం కూడా పాత నగరం పరిస్థితి అలాగే ఉంది. అడ్డగుట్ట, జగద్గిరిగుట్ట, ముషీరాబాద్ తదితర ప్రదేశాలలో అనేక మురికివాడల పరిస్థితి అలాగే ఉంది. నగరాభివృద్ధి నిధులు ఆయా మురికివాడలలో వెచ్చించి వాటిని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి గారు నిధులు కేటాయించారు. హైదరాబాద్ నగరంలో రోడ్లు విస్తరించాలని, ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ టౌన్‌షిప్‌లు ఏర్పాటుచేసి, పైప్‌లైన్లు వేసి నీటిసరఫరాకు ముందుచూపుతో చర్యలు తీసుకుంటున్నారు. మేజర్ పంచాయతీలను మునిసిపాలిటీలుగా అప్‌గ్రేడ్ చేస్తున్నారు. గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడే బాగుంది, మునిసిపాలిటీ అయిన తర్వాత అన్నీ సమస్యలే అని అక్కడి ప్రజలు బాధపడుతున్నారు. ఇపుడున్న మునిసిపాలిటీలలో సరైన సిబ్బంది లేక నిధుల కొరతతో ఇబ్బందులు పడుతుంటే మరలా కొత్తగా మేజర్ పంచాయతీలను మునిసిపాలిటీలుగా చేయడంపై ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తూ బాధలుపడుతున్న సంగతి మనకందరికీ తెలిసినదే. దాదాపు 60, 70 లక్షలమంది పట్టణాలు, నగరాలలోని మురికివాడలలో నివసిస్తున్నారు. తద్వారా పట్టణాలు, నగరాలలో మురికివాడలు ఎక్కువైపోతున్నాయి. మురికివాడలలోని స్వయం సహాయక సంఘాలను మరింత పటిష్టం చేసి కొత్త సంఘాలను ఏర్పరచి, బలోపేతం చేసి ఆయా సంఘాలలోని సభ్యులకు ముఖ్యంగా మహిళలకు అవసరమైన శిక్షణ కల్పించి వారికి రుణాలిచ్చి వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలని ముఖ్యమంత్రిగారు నిర్ణయించారు.

మెప్మా ద్వారా మౌలికవసతులు కల్పించడమే గాకుండా అక్కడి ప్రజలను ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వీధి వ్యాపారులకందరికీ గుర్తింపు కార్డులిచ్చి వారికి అమ్ముకొనే స్థలాలు చూపించి వారు తమ వ్యాపారం కొనసాగించేలా చేయాలి. ఇప్పటిదాకా ఆ ఆదేశాలు నామమాత్రంగా అమలవుతున్నాయి కానీ ముఖ్యమంత్రిగారు ఆ ఆదేశాలను అమలుచేస్తూ ప్రతి పట్టణం, నగరంలో మార్కెట్ యార్డులను ఏర్పాటుచేసి చిన్న చిన్న కుటుంబాలను ఆదుకోవాలని నిర్ణయించారు. గ్రామీణ ప్రాంతంలో

కొత్త రోడ్లు నిర్మించడంతోబాటు బి.టి. రోడ్ల రెన్యువల్స్ చేస్తున్నారు. కాజ్‌వేలు నిర్మిస్తూ, గిరిజన తాండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తిస్తూ తాండాలలో పాఠశాల భవనాలు, ఆసుపత్రులు నిర్మించాలని ముఖ్యమంత్రిగారు ఇన్ని మంచి పనులు చేస్తున్నారు. మంచి పనులు చేస్తే ఎవరూ హర్షించరు. కొంత మంది సభ్యులు మాట్లాడుతూ మంచి పనులను వదలివేసి చిన్న చిన్న తప్పులను పెద్దగా చూపిస్తూ మాట్లాడడం మంచిది కాదు. నగరాలు, పట్టణాలను అభివృద్ధి చేయాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉంది. 13వ ఫైనాన్స్ కమీషన్ నుంచి మనకు దాదాపు రూ.600కోట్ల నిధులు వచ్చే అవకాశముంది. గత నాలుగు నెలలలో ప్రభుత్వం కృషి వల్ల దాదాపు రూ.180కోట్లు వచ్చాయి. పట్టణ ప్రాంతాలు అభివృద్ధి కావాలంటే స్వయం సహాయక సంఘాలు అభివృద్ధి చెందాలి. మునిసిపాలిటీలలో అధికారులు, సిబ్బంది కొరత చాలా తీవ్రంగా ఉంది. ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాల అమలుకు సిబ్బంది కొరత సమస్యగా తయారైనది. స్థానిక సంస్థలలో స్థానికులకే ఉద్యోగాలు కల్పించాలి కానీ గతంలో జరిగిన తప్పిదాలవలన స్థానికేతరులు చాలా మంది తెలంగాణ ప్రాంతంలోని మునిసిపాలిటీలలో పనిచేస్తున్నారు. ఇటీవల ఆర్థిక శాఖ మంత్రిగారు కూడా మునిసిపాలిటీలలో చాలా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, త్వరలోనే నియామకాలు చేపడతామని చెప్పారు. ముఖ్యమంత్రి గారు స్థానికసంస్థలను అభివృద్ధి చేయడానికి, మునిసిపాలిటీలలోని మురికివాడలను నిర్మూలించడానికి అత్యధిక నిధులు కేటాయిస్తామని చెప్పారు. అందుకు వారికి మరొకసారి కృతజ్ఞతలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

## ప్రకటన

## 27.11.2014నాడు తీసుకోబోయే ప్రభుత్వ బిల్లుల గురించి

Re: Taking up of Government Bills on 27.11.2014

MADAM DEPUTY SPEAKER: I am to announce to the House that the following Bills will be taken up by the Assembly on Thursday, the 27th November, 2014 and the Amendments to the Bills will be received upto 10.00 A.M tomorrow, the 27th.

1. The Telangana State Industrial Project Approval and Self-Certification System (TS-i PASS) Bill, 2014 (L.A. Bill No. 2 of 2014)

2. The Telangana Contingency Fund Bill, 2014 (L.A. Bill No. 1 of 2014)

The House is adjourned to meet again at 10.00 A.M tomorrow.

(The House then adjourned at 6.09 P.M to meet again at 10.00 A.M on Thursday, the 27th November, 2014.)

**“Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad.”**